నేడు కమలాపూర్‌లో మంత్రి కేటీఆర్ పర్యటన

- సంబంధిత ఏర్పాట్లు పూర్తి
- రూ.49 కోట్ల పనులకు శ్రీకారం..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి/కమలాపూర్







హుజురాబాద్ నియోజకవర్గంలోని హన్మకొండ జిల్లా మాజీ మంత్రి, హుజురాబాద్ ఎమ్మెల్యే, సీనియర్ బీజేపీ నేత ఈటెల రాజేందర్ సొంత మండలం కమలాపూర్‌లో నేడు రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పర్యటించనున్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో అధికారికంగా నేటి వరకు మంత్రి కేటీఆర్ పర్యటించకపోవడం గమనార్హం. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో 'ఈటెల' విజయం సాధించాక మంత్రి కేటీఆర్ ఈ నియోజక వర్గంలో పర్యటించలేదు. దీంతో ఈ పర్యటనకు రాజకీయంగా ప్రాధాన్యత పెరిగింది. మండలంలో మంత్రి కేటీఆర్ రూ.49 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఇప్పటికే రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, హన్మకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు మండలంలో పర్యటించి పనులను, ఏర్పాట్లను పర్యవేక్షించారు. తొలుత ఉదయం 11గంటలకు కమలాపూర్‌కు మంత్రి కేటీఆర్ చేరుకొని మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. ఇక్కడ కార్యక్రమాలను ముగించిన అనంతరం మంత్రి కేటీఆర్ జమ్మికుంట మండలంలో పర్యటించనున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు జమ్మికుంటలో శ్రీకారం చుట్టిన అనంతరం మంత్రి కేటీఆర్ హుజురాబాద్‌కు చేరుకుంటారు. హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలో అధికారిక కార్యక్రమాలు లేకున్నా, పార్టీ నేతలతో సమావేశం కానున్నారు.

రాజకీయ ప్రాధాన్యత

మంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పది రోజులుగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. కేటీఆర్ పర్యటనకు భారీ ఎత్తున జన సమీకరణ చేసేందుకు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రాబోయే రోజులలో హుజురాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం మంత్రి కేటీఆర్ పర్యటన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డికి అనుకూలంగా మారే అవకాశాలున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మంత్రులను ఆహ్వానించిన పాపాన పోలేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ కంచుకోటగా కమలాపూర్‌ను మార్చడానికి మంత్రి కేటీఆర్ పర్యటన ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఎవి రంగనాథ్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకొని పోలిస్‌స్టేషన్‌లకు తరలించే అవకాశముంది. కాగా ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా ఈటల బీఆర్ఎస్‌పై విజయం సాధించిన అనంతరం చేరికల కమిటీ ఛైర్మన్‌గా 'ఈటెల'ను నియమించి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లోని అసంతృప్తి నేతలను బీజేపీలో చేర్పించే పనిని అప్పగించగా వ్యవహారాలను ఈటల చక్కపెడుతున్నారు. ఈ క్రమంలో 'ఈటెల'ను టార్గెట్ చేసి మంత్రి కేటీఆర్ ఈ పర్యటనను ఉపయోగించుకునే అవకాశముందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.





పోడు భూముల పట్టాల పంపిణీకి సన్నద్ధం చేయాలి

- రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం, గిరిజనాభివృద్ధిశాఖ మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-భూపాలపల్లి/ములుగు

పోడు భూముల పట్టాలను అర్హులకు పంపిణీ ఫిబ్రవరిలో జరిగేలా అధికారులు సన్నద్ధం చేయాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, గిరిజనాభివృద్ధిశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి రాష్ట్రస్థాయి ఉన్నతస్థాయి అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్‌లతో కంటి వెలుగు, మన ఊరు మన బడి, పోడు భూములు, పామ్ ఆయిల్, టీచర్‌ల బదిలీలు, జీఓ-58, 59 అంశాలపై నిర్వహించిన వీడియో సమావేశంలో మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడారు. పోడు భూముల సమస్యకు సంబంధించి సీఎం కేసీఆర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని అన్నారు. ఇప్పటికే క్షేత్ర స్థాయిలో వంద శాతం సర్వే గ్రామ సభలు పూర్తి చేసామని అన్నారు. ఫిబ్రవరిలో పోడు భూములకు పట్టాల పంపిణీకి అవసరమైన చర్యలు పూర్తి చేయాలని సూచించారు. చట్టంకు లోబడి సాగు చేస్తున్న గిరిజన, గిరిజనేతర రైతులకు పోడు భూముల పట్టాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లాల వారీగా మరోమారు సమీక్షించుకుని అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని తెలిపారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ... పోడు భూముల పట్టాల పంపిణీ అనంతరం మరో ఇంచ్ భూమి కూడా ఆక్రమణకు గురి కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో ప్రజాప్రతినిధులు, అన్ని పక్షాల ప్రతినిధులతో అటవీ ఆక్రమణ కాకుండా తీర్మానం చేయాలని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. అర్హులందరికీ పోడు పట్టాల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ లకు సంబంధించిన డీఎల్‌సి మాడ్యుల్స్ అందుబాటులోకి వస్తాయని, రెండు రోజుల్లో ఎస్‌డిఎల్‌సి దరఖాస్తులపై తుది నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ సభల తీర్మానాలు, ఎస్.డి.ఎల్.సి మధ్య ఉన్న గ్యాప్ పై జిల్లాలో కలెక్టర్‌లు సమీక్షించాలని, గిరిజనులకు సంబంధించి చట్టం ప్రకారం రెండు ఆధారాలు ఉంటే తప్పనిసరిగా ఆమోదించాలన్నారు. పోడు పట్టాల దరఖాస్తు తిరస్కరించే పక్షంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలన్నారు. జిల్లాలో కలెక్టర్ లు ముందస్తుగా ఎస్‌డిఎల్‌సి పూర్తి చేసిన దరఖాస్తులను ఆమోదించి ఫిబ్రవరి 6 నాటికి పోడు భూముల పట్టాలు ప్రింటింగ్ పూర్తి చేసి ముఖ్యమంత్రి నిర్ణయించే తేది నుండి పంపిణీ కోసం సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. కంటి వెలుగు శిబిరాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 12,81,774 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 2.94 లక్షల మంది రీడింగ్ కళ్ళద్దాలు పంపిణీ చేశామని, 2.05 లక్షల మంది ప్రజలకు ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాల ఆర్డర్ చేశామని అన్నారు. రాష్ట్రంలో చేపట్టిన టీచర్ల బదిలీలు పదోన్నతుల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఉపాధ్యాయుల నుంచి అభ్యంతరాలు, ఫిర్యాదు స్వీకరణకు గ్రీవెన్స్ విభాగం ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో ఉపాధ్యాయులు కోసం ప్రత్యేకంగా మెడికల్ బోర్డు, సదరం క్యాంపు ఏర్పాటు చేయాలని అన్నారు. మన ఊరు మన బడి కింద పూర్తి చేసిన పాఠశాలలను ఫిబ్రవరి 1న పండుగ వాతావరణంలో ప్రారంభించాలని, విద్యార్థులు, తల్లితండ్రులను భాగస్వామ్యం చేయాలని, ప్రజాప్రతినిధులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 57 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టారని, మార్చి చివరి నాటికి మరో 60 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ కు సంబంధించి 5 వేల ఎకరాల, డ్రిప్ ఇరిగేషన్ సంబంధించి 18 వేల ఎకరాల బిల్లులు వెంటనే సమర్పించాలని , 24 గంటలో చెల్లింపులు పూర్తి చేస్తామని అన్నారు. జిల్లాలలోని 20 వేల ఎకరాల భూమి లో డ్రిప్ ఇరిగేషన్ పరిపాలన అనుమతులు జారీ చేసామని, సదరు భూములలో త్వరగా డ్రిప్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 సమీకృత కలెక్టరేట్ భవనాలను ప్రారంభించడం జరిగిందని, జిల్లాలో ప్రతి ప్రభుత్వ కార్యాలయం తప్పనిసరిగా ఐడిఓసి నుంచి విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ... జిల్లాలో టీచర్ల బదిలీలు పదోన్నతులు సీనియార్టి జాబితా, ఖాళీల జాబితా ఆన్‌లైన్ లో నమోదు చేసామని, మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి 17 కేసులు పరిశీలించామని తెలిపారు.

భూపాలపల్లి జిల్లా నుంచి అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) టీఎస్ దివాకర, జిల్లా అటవీశాఖ అధికారి లావణ్య, డీఎంహెచ్ఓ శ్రీరామ్, డీఈఓ రాము, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సంజీవరావు, ములుగు జిల్లా నుంచి అడిషనల్ కలెక్టర్ వైవి గణేష్, డీఆర్ఓ కే రమాదేవి, ఎఫ్డిఓ ఎన్ జోగేందర్, డీఈవో జి పానిని, డీఎంహెచ్ఓ అప్పయ్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రమణ, డీటీఆర్ఓ ఎఫ్ఆర్‌డి వెంకన్న, కంటి వెలుగు పీఓ పవన్‌కుమార్, కంటి వెలుగు క్వాలిటీ కంట్రోల్ టీం డాక్టర్ బి ప్రవీణ్ రెడ్డి, డీడీఎం ప్రేమ్ కుమార్, ఈ డిస్ట్రిక్ మేనేజర్ దేవేందర్ పాల్గొన్నారు.

రేపటి నుంచి మినీ మేడారం జాతర

- పనులను పర్యవేక్షించిన ఐటీడీఏ పీవో
- జాతరకు భగీరథ శుద్ధి నీరు : సీఈ శ్రీనివాస్

నవతెలంగాణ -తాడ్వాయి









తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లా మేడారం మినీ జాతరకు సమయం ఆసన్నమైంది. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 4వతేదీ వరకు జరిగే వనదేవతల జాతర కోసం ఇప్పటికే మేడారం పరిసరాలు సందర్శకులతో కిటకిటలాడుతున్నాయి. ఇంకా ఒక్కరోజు గడువు ఉండడంతో పెద్ద సంఖ్యలో సందర్శకులు తరలివస్తున్నారు. సమ్మక్క-సారలమ్మకు చీర, సారె, బంగారం సమర్పించి మొక్కలు చెల్లించుకుంటున్నారు. జనవరి నుంచి ఇప్పటి వరకు లక్షల్లో దర్శించుకున్నారు. జంపన్న వాగు కళకళలాడుతోంది. పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులు, ఎండోమెంట్ ఈవో రాజేంద్రం ఆధ్వర్యంలో ఎండోమెంట్ సిబ్బంది సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు.

పనుల పర్యవేక్షణ

మేడారం మినీ జాతర పనులను ఏటూర్ నాగారం ఐటిడీపీఓ అంకిత్ , ఏపీవో వసంతరావు ఏవో దామోదర స్వామి, ఎస్ఓ రాజకుమార్‌తో కలిసి పర్యవేక్షించారు. జంపన్న వాగు ప్రాంతంలో మహిళలు దుస్తులు మార్చుకునే గదులను, బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్, లైటింగ్ ఏర్పాట్లు పరిశీలించారు. వాగు ప్రాంతంలో లైటింగ్ ఏర్పాట్లు చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ఈఈని ఆదేశించారు. ఆలయ ప్రాంతంలో గుడారాల ఏర్పాటు, ఆలయానికి లైటింగ్ ఏర్పాట్లు, మేడారం పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి అసౌకర్యాలు కలిగినా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పెండింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఏవో టి వి ఆర్ దామోదర స్వామి, తదితరులు పాల్గొన్నారు.

భగీరథ శుద్ధి నీళ్ళు

మినీ మేడారం జాతరకు వచ్చే సందర్శకులకు మిషన్ భగీరథ శుద్ధి తాగునీరు అందించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రతిపాదికన ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పనులు పూర్తి చేశారు. మేడారం జాతర పరిసరాలలో రూ. 22.40 లక్షలతో జిల్లా కలెక్టర్, ఏటూర్ నాగారం ఐటిడిఏ పిఓ ఆదేశాల మేరకు 13 బ్యాటరీ ఆఫ్ టాప్స్, 8 సిస్టర్న్ (మినీ ట్యాంకులు), 165 చేతి పంపులు ఏర్పాటు చేశారు. జన సందోహం ఉండే ప్రదేశాలలో మంచినీటి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. సోమవారం సీఈ శ్రీనివాస్ ఎస్సీ మల్లేశం, ఈఈ సుభాష్, డీఈ రవీందర్, ఏఈఈ నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ సుమన్, తదితర అధికారుల బృందం మేడారం పరిసరాలను పరిశీలించారు. సందర్శకులకు మంచినీటికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



డబుల్' ఇండ్ల కోసం మాజీ కలెక్టర్ ఆకునూరి మురళి పోరాటం

- పేద ప్రజలతో కలిసి ఆందోళన

నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇంకెప్పుడు పంపిణీ చేస్తారని మాజీ ఐఏఎస్ అకునూరు మురళి ప్రశ్నించారు. సోమవారం పేద ప్రజలతో కలిసి ఆందోళన చేపట్టారు. వేషాలపల్లి సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లల్లోకి చొచ్చు వెళ్లారు. వంద మంది పేదలు తమ పిల్ల పాపలతో కలిసి ఆందోళన చేపట్టారు. కలెక్టర్ వచ్చి హామీ ఇచ్చేదాకా కదిలేదని అక్కడే మురళితోపాటు బాధితులు బైఠాయించారు. సమాచారం అందుకున్న పోలీసులు మురళితోపాటు సుమారు వందమంది పేదలను అరెస్టు చేసి భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ వేషాలపల్లిలో నాలుగేళ్ల క్రితం నిర్మించిన 544 ఇండ్లను ప్రభుత్వం పేదలకు పంపిణీ చేయాలని గతంలోనే కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చామన్నారు. 24 గంటల్లో డబుల్ రూమ్‌లు కేటాయించాలని, నిరుపేదలకు న్యాయం జరిగేంత వరకు ఇక్కడే ఉంటామన్నారు. సంవత్సరాలు గడుస్తున్నా కట్టిన ఇండ్లు శిథిలావస్థకు చేరుకుంటున్నాయని, లబ్ధిదారులకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ ఇక్బాల్ ఫిబ్రవరి 10 లోగా అలాట్మెంట్ పూర్తి చేస్తామని సూచించినా వినలేదు. దీంతో పోలిస్‌స్టేషన్‌లోనే సాయంత్రం వరకు భీష్మించుకుని కూర్చున్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. ఆయన వెంట ప్రజాసంఘాల నాయకులు పేద ప్రజలు ఉన్నారు.



కొలిక్కి రాని శ్రీనిధి అవకతవకలు

నవతెలంగాణ-కన్నాయిగూడెం

నవతెలంగాణ దినపత్రికలో సోమవారం ప్రచురితమైన 'శ్రీనిధి లోన్స్‌లో భారీ అవకతవకలు' అనే కథనంపై శ్రీనిధి అధికారులు స్పందించి లక్ష్మీపూర్ గ్రామంలోని మహిళా పొదుపు సంఘాల,శ్రీనిధి లోన్స్‌లో జరిగిన అవకతవకలపై అదే రోజు విచారించారు. కానీ, ఎంత మొత్తంలో అవినీతి జరిగింది, ఎన్ని సంఘాల జమ డబ్బులు అప్పులేకున్నా వేరే అకౌంట్స్‌కు ట్రాన్స్ఫర్ చేశారనే అంశాలు ఏమీ తేల్చలేదని మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారు. ఎక్కువ వడ్డీ ఒక్కొక్క సభ్యుని వద్ద రూ.20000పైగా వసూలు చేశారని ఆరోపిస్తున్నారు. విచారణకు వచ్చిన అధికారులు మాత్రం అవకతవకలు జరగలేదని, పొరపాట్లు జరిగినాయని, శ్రీనిధి సిబ్బందిని వెనకేసుకు రావడం పట్ల సంఘాల సభ్యులు వాపోతున్నారు. పొరపాట్లను ఫిబ్రవరి 25 వరకు సరి చే యాలని స్థానిక శ్రీనిధి అధికారులకు గ్రామ ఐక్యసంఘం లీడర్స్‌కు సూచించినట్టు సమాచారం. ఈ విచారణ లో డీఆర్‌డీఏ(ఫైనాన్స్)డీపీఎం అనిల్, రీజనల్ మేనేజర్ మహేష్, శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్, ఏపీఎం కమలాకర్, సులోచన పాల్గొన్నారు.

బాధితులకు భరోసాగా నిలవాలి : జిల్లా ఎస్పి

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజల రక్షణ కోసమే అనునిత్యం పోలీసులు పనిచేస్తున్నారని, సమస్యల పరిష్కరించడంలో పోలీసులు ముందుండి, ప్రజల మన్ననలు పొందాలని, బాధితులకు భరోసాగా నిలవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జె సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పి వివిధ మండలాల నుంచి వచ్చిన 15 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఎక్కువ ఫిర్యాదులు భూ తగాదాల పైన రావడంతో ఫిర్యాదు దారులతో మాట్లాడారు. భూమి సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని, అనవసరంగా గొడవలు, కక్షలు, పెంచుకోకూడదని, వాటి వల్ల కేసులలో ఇరుక్కోవడమే కాకుండా తమ పైన ఆధారపడ్డ వారికి అన్యాయం చేసిన వారు అవుతారని అన్నారు. అవసరం అయితే కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని ఎస్పి సురేందర్ రెడ్డి సూచించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా ప్రతి పోలీసు అధికారి పనిచేయాలని, బాధితుల ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

పోరాటాలతోనే ఇండ్ల స్థలాలు దక్కించుకోవాలి

- సీఐటీయూ రాష్ట్ర నాయకులు బుర్రి ప్రసాద్

నవతెలంగాణ-భూపాలపల్లి



పోరాటాలతోనే ఇండ్ల స్థలాలు దక్కించుకోవాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు బుర్రి ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పాత ఎర్ర చెరువు సర్వేనెంబర్ 280,283, 284,285లోని 24 ఎకరాల భూమిలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గుడిసె వాసుల పోరాటం 5వ రోజు కొనసాడింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బంధు సాయిలు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో బుర్రి ప్రసాద్ మాట్లాడారు. ప్రజలు ఏదైనా పోరాటాలతోనే సాధించుకుంటారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 పై గా భూపోరాట సెంటర్లల్లో ఇండ్ల స్థలాల పోరాటం నడుస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల స్థలాలు, ఇండ్ల హామీ ఇచ్చినప్పటి నుంచి ఏడాదిగా భూపోరాటాలు నడుస్తున్నాయన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గుడిసె వాసికి ఇండ్లకు పట్టాలతోపాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఒక్కో కుటుంబానికి రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బడా పెట్టుబడి దారులు చెరువులు కబ్జా చేస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోకుండా పేదల గుడిసెవాసులపె కేసులు పెడుతూ ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచైనా భూమిని సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు దమెర కిరణ్, చెన్నూరి రమేష్, కంపెటి రాజన్న, పొలం రాజేందర్, జిల్లా కమిటీ సభ్యులు డబ్బా రాజన్న, పొలం చిన్న రాజేందర్, అత్కురి శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలకు ఆకర్షితులై...

- సీపీఐ(ఎం)లో 25 కుటుంబాలు చేరిక
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



సీపీఐ(ఎం) పోరాటాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి సీపీఐ(ఎం)లో కొమ్మనపల్లి తండా గ్రామ పంచాయతీ పరిధి కపూ ర్య తండాకు చెందిన 25 కుటుంబాలు చేరాయి. సోమవారం పార్టీ తొర్రూర్ మండలం కమిటీ ఆధ్వర్యంలో వారికి జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మండల కార్యదర్శి ఎండీ యాకుబ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సాధుల శ్రీనివాస్ మాట్లాడారు. తొర్రూరు మండల కేంద్రానికి ఆమడ దూరంలో ఉన్న కపూర్య తండాలో కనీస సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు సౌకర్యం లేక అత్యవసర వైద్యసేవలందక ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని అన్నారు. అయినా పాలక వర్గాలు పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. ఇప్పటివరకు గ్రామంలో ఒక్కరికి కూడా ఉపాధి హామీ కార్డు లేకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. రేషన్ బియ్యం కోసం కిలోమీటర్ల దూరం నడిచి తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. పాలకులు పట్టించుకుని అన్ని వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, కొత్త వెంకట్ రెడ్డి, దోనక దర్గయ్య, ధరావత్ యాకన్న, సోమ్లా, ధరావత్ పెద్ద వెంకన్న, దేవుల, ధరావత్ మోతి, ధరావత్ రవి, భోకిని, భూక్య వెంకన్న, వెంకన్న ధరావత్, లక్ష్మి ,సీతమ్మ, శీను, బాలు, సుమన్, ధరావత్ స్వామి, అమ్మాపురం గ్రామానికి సంబంధించిన నాయకులు మద్దెల సంతోష్, సాంబయ్య, జితేందర్ రెడ్డి, బోరస్వామి, సారయ్య పాల్గొన్నారు.

ప్రజా ఆర్జీలు నిబంధనల మేరకు పరిష్కరించాలి

నవతెలంగాణ-ములుగు

ప్రజా ఆర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వైవి గణేష్‌తో కలిసి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భూ సంభందిత రెవెన్యూ సమస్యలు 13, ఇతర శాఖలకు సంబంధించి 10 మొత్తం 23 ధరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని, తిరస్కరించిన పక్షంలో తిరస్కరణకు గల కారణాలను అర్జిదారునికి అందజేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో నిర్వహించిన సమావేశం లో కలెక్టర్ మాట్లాడారు. వాజేడు, వెంకటాపురం, ఏటూర్‌నాగారం, మంగపేట ,కన్నాయిగూడెం మండలాలలో భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలలో దెబ్బతిన్న ఇండ్ల వివరాలు, ఇండ్ల స్థలాల సేకరణ వివరాల నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఫిబ్రవరి 1 నుండి 4 వరకు జరగనున్న మినీ మేడారం జాతర సందర్భంగా సందర్శకులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. జిల్లా నిరుద్యోగ యువతను ప్రోత్సహించడానికి ప్రధానమంత్రి ఎంప్లాయిస్ జనరల్ ప్రోగ్రాం అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని జీఎం ఇండస్ట్రీస్, ఎల్ డి యంలను కలెక్టర్ ఆదేశించారు. డీఆర్ఓ రమాదేవి, జెడ్పీ సీఈవో ప్రసూనరాణి, ఏటీడీఓ దేశిరామ్, డీఎంహెచ్ఓ అల్లం అప్పయ్య, డీపీఓ కె వెంకయ్య, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఎం ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్, ఎస్సీ డెవలప్మెంట్ అధికారి పి భాగ్యలక్ష్మి, డీడబ్ల్యుఓ ఈపీ ప్రేమలత, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఎస్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి : కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి ఇల్లందు క్లబ్ హౌస్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 9 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని, పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ ఆశాలత, డీడబ్ల్యుఓ శామ్యూల్, డీఆర్‌డీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరకాల కాంగ్రెస్‌లో పరేషాన్...


వతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి దిశానిర్దేశం లేని దుస్థితి నెలకొంది. కాంగ్రెస్ పార్టీలో సగటు కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో వున్నారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఇనుగాల వెంకట్రాంరెడ్డి కొనసాగుతున్నా పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండకపోవడం, పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించినా, పార్టీ శ్రేణులను కాపాడుకోవడంలో విఫలమయ్యారని పార్టీలోనే విమర్శలున్నాయి. ఈ క్రమంలో నియోజకవర్గంలోని మండల నేతలు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా సమర్థుడైన నేతను నియమించాలని టీపీసీసీని కోరుతున్నారు. పరకాల, ఆత్మకూరు, సంగెం మండలాల కాంగ్రెస్ నేతలు ఇప్పటికే పలువురు ఈ డిమాండ్‌ను టీపీసీసీ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిసింది. ఎన్నికలు సమీపిస్తున్నా కొద్దీ పలువురు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులను, కీలక నేతలను కూడా బీఆర్ఎస్‌లో చేర్చుకొని కాంగ్రెస్‌ను చావుదెబ్బ కొట్టడానికి స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలో పార్టీని కాపాడాలని స్థానిక కాంగ్రెస్ నేతలు కోరుతున్నారు.

పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో కీలక నేతలే కోవర్టులుగా మారి పార్టీని భ్రష్టుపట్టించారని పార్టీ నేతలే బహిరంగంగా విమర్శిస్తున్నారు. పరకాల, ఆత్మకూరు, గీసుగొండ మండలాల్లో పలువురు కాంగ్రెస్ సర్పంచ్‌లు, నేతలపై బీఆర్ఎస్ నేతలు కేసులు నమోదు చేయించడం, సస్పెండ్‌లు చేయిస్తున్నా, నియోజకవర్గ ఇన్‌ఛార్జి పట్టించుకోకపోవడంపై పార్టీ కార్యకర్తలు మండిపడుతున్నారు. పార్టీని బలోపేతం చేయాల్సి వుండగా, ఇందుకు భిన్నంగా కోవర్టు పనులు చేస్తూ డబ్బులు సంపాదించుకుంటున్నాడన్న ఆరోపణలున్నాయి. 'కొండా' దంపతులు గత ఎన్నికలో పరకాల నియోజకవర్గంలో ఓడిపోయిన అనంతరం వారు వచ్చే ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి పోటీ చేస్తామని ప్రకటించడం, నాటి నుండి పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి సరైన నాయకుడు లేకుండాపోయారు. చాలా ఏళ్ల నియోజకవర్గానికి ఇన్‌ఛార్జిని నియమించకుండా ఉండడంతో పార్టీ నేతల్లో అసంతృప్తి నెలకొంది. ఆలస్యంగా నియోజకవర్గానికి ఇన్‌ఛార్జిని నియమించినా, సమర్థవంతుడైన నాయకుడిని నియమించలేదని పార్టీ శ్రేణులు విమర్శిస్తున్నాయి.

శల్య సారధ్యమేనా..?

పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సారధ్యం పట్ల తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. తనను వ్యతిరేకించే వా రంతా పార్టీలో వుండొద్దన్నట్టుగా ఇన్‌ఛార్జి వ్యవహరిస్తుం డడం విమర్శలకు తావిచ్చింది. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లను పార్టీ మారాలని ఒత్తిడి తెస్తూ మారడానికి విముఖత చూపి స్తున్న సర్పంచ్‌లపై కేసులు పెడుతున్నా, ఇన్‌ఛార్జి ప్రేక్షక పాత్ర పోషిస్తుండడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడ్, పరకాల మండలం నాగారం గ్రామ సర్పంచ్‌లు కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలే. వారిని సస్పెండ్ చేయడంతోపాటు కేసులు నమోదు చేస్తున్నా పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా వారిపై పెట్టిన కేసులను, సస్పెన్షన్‌లను ఖండించకపోవడం ఇన్‌ఛార్జి వ్యవహారశైలి బట్టబయలు చేస్తుంది. ఇప్పటికైనా టీపీసీసీ నాయకత్వం పరకాల నియోజకవర్గంపై దృష్టి సారించాలని, సమర్థుడైన నేతను ఇన్‌ఛార్జిగా నియమించాలని కోరుతున్నారు. గతంలో ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామానికి టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వచ్చిన సందర్భంలోనే యూత్ కాంగ్రెస్ నేతలు పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జిగా సమర్థుడైన నేతను నియమించాలని వినతి పత్రం ఇచ్చిన విషయం విదితమే. తాజాగా సంగెం మండల కాంగ్రెస్ నేతలు సైతం ఇదే డిమాండ్‌ను టిపిసిసి దృష్టికి తీసుకువచ్చారు. జాప్యం చేస్తుండడంతో నియోజకవర్గంలో పార్టీ మరింత బలహీనపడే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు బీజేపీ బలోపేతానికి కృషి చేస్తుంటే, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడమేంటని పార్టీ క్రియాశీలక నేతలు ప్రశ్నిస్తున్నారు. నియోజకవర్గంలో పార్టీని పట్టించుకోవాలని కోరుతున్నారు.

'భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు'



నవతెలంగాణ-వెంకటాపురం

గ్రామాల్లో నెలకొన్న భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ అంటి నాగరాజు అన్నారు. సోమవారం మండల పరిధి ఎదిర, సూరవీడు పంచాయతీల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. గ్రామస్తుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. భూస మస్యల పరిష్కారానికి గ్రామ సభల్లో దరఖాస్తులు చేసుకుంటే పరిశీలించి అర్హులకు పట్టాలు మంజూరు చేస్తామన్నారు. ఎదిరా సర్పంచ్ సమ్మయ్య డిప్యూటీ తహసీల్దార్ పాల్గొన్నారు.

భారత్ జోడో యాత్ర ముగింపు సభలో దుద్దిల్ల



నవతెలంగాణ-మహదేవపూర్

కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర సోమవారం ముగింపు సందర్భంగా జమ్మూకాశ్మీర్ శ్రీనగర్ లోని షేర్ -ఇ-కశ్మీర్ స్టేడియంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. భారత్ జోడో యాత్ర ముగింపు సభలో మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



లెప్రసి అవగాహన సదస్సును ఉపయోగించుకోవాలి : డీఎంహెచ్ఓ

నవతెలంగాణ - ములుగు

జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించే స్పర్ష్ లెప్రసీ అవగాహన సదస్సులను ఉపయోగించుకోవాలని డీఎంహెచ్ఓ అప్పయ్య అన్నారు. సోమవారం లెప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవిందర్ ఆధ్వర్యంలో సోమవారం కార్యక్రమం సందర్భంగా జిల్లా ఆసుపత్రి వద్ద చేపట్టిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. 13వ తేదీ ఈ కార్యక్రమం జిల్లాలో కొనసాగుతుందన్నారు. కుష్టు లక్షణాలుంటే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని సంప్రదించాలన్నారు. కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రోగ్రాం ఆఫీసర్ రవీందర్ మాట్లాడుతూ లక్షణాలున్నవారు, అనుమానితులు ఏఎన్ఎంను గానీ, ఆశా కార్యకర్తలు గాని సంప్రదించాలన్నారు. వైద్యం ద్వారా కుష్టు వ్యాధిని నిర్మూలించొచ్చన్నారు. రోగ నిర్ధారణ అయినవారికి ఉచితంగా చికిత్స సేవలు అందజేస్తారన్నారు. డిపిఎంఓ సాంబయ్య, దుర్గారావు సిహెచ్ఓ, హెచ్ఈ భాస్కర్, రాయనిగూడెం పీహెచ్‌సీ, వెంకటాపూర్ ములుగు హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్(పిటి)లో అవగాహన కార్యక్రమం

తాడ్వాయి : మండలంలోని నర్సాపూర్ (పిటి) గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన, 'స్పర్శ్' కార్యక్రమం లో భాగంగా సోమవారం స్థానిక సర్పంచ్ మంకిడి నరసింహస్వామి అధ్యక్షతన కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రంజిత్, డిపిఎంఓ సంజీవరావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కుష్టు వ్యాధి నివారణ అవగాహన కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేయించారు. ప్రారంభ దశలోనే కుష్టు వ్యాధిని గుర్తించి ఎండీటీ మందులు వాడితే నిర్మూలించొచ్చన్నారు. 13 వరకు అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ఈఓ బి సమ్మయ్య, ఏఎన్ఎం పుష్ప, చంద్రకళ, హెల్త్ అసిస్టెంట్ ముత్తయ్య, ఆశాలు జయసుధ, రమ, పాల్గొన్నారు.

టేకుమట్ల : మండలంలోని వెలిశాల పీహెచ్‌సీ డాక్టర్ ఆశాజ్యోతి ఆధ్వర్యంలో సోమవారం వెలిశాల హై స్కూల్లో జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులచే , గ్రామ ప్రజలు, పి హెచ్ సి సిబ్బందితో స్పర్శ ప్రతిజ్ఞ నిర్వహించారు. హెచ్‌వి సంగీత రాణి, హెచ్ఏ కృష్ణారెడ్డి, స్థానిక ప్రధాన ఉపాధ్యాయుడు జగన్నాథం, తదితరులు పాల్గొన్నారు.



మెరుగైన వైద్య సేవలందిస్తాం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా మెరుగైన వైద్య సేవలను అందిస్తామని ప్రాథమిక వైద్యాధికారులు నాగరాణి, నవిత తెలిపారు. సోమవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రయివేటు హాస్పిటల్ లో కంటే ప్రభుత్వ హాస్పిటల్ లోనే మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. మండలంలో తొమ్మిది ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నాయని, సిబ్బంది అందుబాటులో ఉంటూ ఆరోగ్య సేవలను అందిస్తున్నారని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిహెచ్ఓ వెంకటస్వామి,ఫార్మాసిస్ట్ రమేష్, హెల్త్ అసిస్టెంట్ భిక్షపతి, సిబ్బంది పాల్గొన్నారు.

మొద్దుల గూడెంలో సివిల్ రైట్స్ డే

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని ముద్దులగూడెం గ్రామంలో సోమవారం సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ అల్లం రాజకుమార్ మాట్లాడుతూ గ్రామంలో అంటరానితనం, తాగునీరు. అంతర్గత రహదారులు, డ్రైనేజీ, విద్యుత్ తదితర సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్వై రాజేందర్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



మన ఊరు మనబడి పనులను తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్

మండల పరిధి సూరారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో చేపడుతున్న మన ఊరు మనబడి పనులను సోమవారం మండల ప్రత్యేక అధికారి, జెడ్పీ సీఈఓ రఘువరన్ తనిఖీ చేశారు. ఎంపీడీవో శంకర్, ఈజీఎస్ ఏపీవో రమేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మహేందర్ రెడ్డి పంచాయతీరాజ్ ఏఈ రవీందర్, సూరారం సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ శ్రీకాంత్, టెక్నికల్ అసిస్టెంట్ కిరణ్, పంచాయతీ కార్యదర్శి అంజలి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు కేటాయించాలి

- వరంగల్‌లో రూ.50 కోట్లతో చేపల మార్కెట్ ఏర్పాటు చేయాలి
- మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మత్స్యకారుల సంక్షేమం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు కేటాయించాలని, గ్రేటర్ వరంగల్ నగరంలో రూ.50 కోట్లతో ఆధునిక సౌకర్యాలతో చేపల మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని మత్స్యకారుల, కార్మికుల సంఘం (ఏఐఎఫ్ఎఫ్‌డబ్ల్యూఎఫ్) జాతీయ కార్యదర్శి లెల్లల బాలకృష్ణ అన్నారు. సోమవారం హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఆడిటోరియంలో తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా సదస్సుకు ఆయన హాజరైన మాట్లాడారు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రతి మత్స్య సొసైటీకి రూ.10 లక్షలు ఉచితంగా ఇవ్వాలన్నారు. 50 ఏండ్లు నిండిన మత్స్యకారులకు రూ.5 వేల పింఛను ఇవ్వాలన్నారు. చెరువులు, కుంటలను కబ్జాలు, కాలుష్యం నుంచి రక్షించాలని కోరారు. శాటిలైట్ ద్వారా సర్వే చేయించి ఎఫ్‌టీఎల్ హద్దురాళ్ళు ఏర్పాటు చేసి, భూకబ్జాదారుల నుంచి రక్షించాలని తెలిపారు. ఉచిత చేప పిల్లలకు బదులుగా నగదును బ్యాంక్ అకౌంట్లలో జమ చేయాలని కోరారు. ప్రతి మండల కేంద్రంలో, గ్రేటర్ వరంగల్ పరిధిలో కార్పొరేషన్ డివిజన్‌లో అధునాతనమైన చేపల మార్కెట్లు నిర్మించాలని డిమాండ్ చేసారు. ప్రకృతి వైపరీత్యాలతో చనిపోయిన చేపలకు ఇన్సురెన్స్ ఇవ్వాలని ప్రతి సొసైటీకి రూ.20 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మించాలన్నారు. అనంతరం డాక్టర్ గుండాల మదన్ కుమార్, డోలి రాజలింగం, బోట్ల చక్రపాణి మాట్లాడుతూ.. ఎన్‌సీడీసీ, ఎన్ఎఫ్‌డీబీ ద్వారా 34 రకాల (మోటర్ సైకిళ్ళు, వాహనాలు) మిగతా సంక్షేమ పథకాలు మత్స్యకారులకు అందించి ఆదుకోవాలని కోరారు. మత్స్య మహిళా సొసైటీలకు చేపల వంటకాలపై శిక్షణ ఇచ్చి టూరిజం ప్రాంతాల్లో స్టాల్స్ ఏర్పాటుకు సబ్సిడీతో రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ సదస్సులో హసన్‌పర్తి సొసైటీ డైరెక్టర్ శీలం పృథ్వీరాజ్, ప్రజాసంఘాల నాయకులు టి.ఉప్పలయ్య, వి.వీరన్న, టీఎంకేఎంకేఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మునిగేలా రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల విజేందర్, తెట్టె రవి, పవన్ కళ్యాణ్, పిట్టల రవి, తదితరులు పాల్గొన్నారు.

గట్టమ్మ జాతర సందర్శకులకు సకల సౌకర్యాలు

- నిర్వహణకు రూ.3లక్షల50వేలు మంజూరు : జెడ్పీ చైర్మెన్ జగదీశ్వర్



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రానికి సమీపంలో గల గట్టమ్మ దేవాలయం వద్ద మినీ మేడారం జాతరకు వచ్చే సందర్శకులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం మినీ మేడారం జాతర భక్తుల సౌకర్యార్థం అన్ని శాఖలను సమన్వయం చేస్తూ జాతర ఏర్పాట్లను నిర్వహిస్తుందని ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, స్థానిక సర్పంచ్ దాసరి రమేష్ లతో కలిసి గట్టమ దేవాలయం వద్ద జరుగుతున్న జాతర ఏర్పాట్లను ఆయన సోమవారం పరిశీలించారు. అందులో భాగంగా జడ్పీ చైర్మన్ సందర్శకుల సౌకర్యార్థం మరుగు దొడ్ల ఏర్పాటు కోసం తన జిల్లా పరిషత్ నిధుల నుండి రూ.3లక్షల50వేలు సర్పంచ్ కోరిక మేరకు అడిగిన వెంటనే మంజూరు చేశారు.

సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి : ఐటీడీఏ పీఓ



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ఐటీడీఏ పరిధి గిరిజన గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టిసారించాలని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గిరిజన దర్బార్‌లో గిరిజనుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. 12 దరఖాస్తులు రాగా వాటిని ఆయా సెక్టార్ అధికారులకు సిఫారసు చేసి పరిష్కారించాలని ఆదేశించారు. వెంకటాపురం(ఎం) మండలం జవహర్ నగర్‌లో గ్రామ అభివృద్ధి కోసం సీసీ రోడ్లు మంజూరు చేయాలని సర్పంచ్ శనిగరపు రమ రమేష్ కోరారు. 6వ గొట్టు గోత్రం కారు కొండ సడలమ్మ వెల్పుల జాతర మార్చి నెలలో ఉందని, దీనికి కావాల్సిన సౌకర్యాలు కల్పించాలని, గద్దె నిర్మాణం, తాగునీటి వసతి, షెడ్లు నిర్మించాలని తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు ఎట్టి ప్రకాష్ పీఓను కోరారు. వెంకటాపురం(కె) పరిధి ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం (ఎంఎన్ఓ) పోస్టు ఖాళీగా ఉందని, తనకు ఇప్పించాలని మర్రిగూడెం కాలనీకి చెందిన దొడ్డ రాంబాబు కోరారు. గంగారం మండలం పూనుగొండ్లలోని వాగుపై చెక్‌డ్యామ్ నిర్మించి పంట సాగుకు నీరు అందించాలని రైతులు పెనక కిష్టారావు, పెనక వెంకటేశ్వర్లు, పెనక రామాస్వామి, పెనక సాంబశివరావు కోరారు. ఆర్ఓఎఫ్ఆర్ హక్కు పత్రాలు ఇప్పించాలని తాడ్వాయి మండలం కొడిశాల గ్రామానికి చెందిన మంకిడి వెంకటలక్ష్మి విన్నవించారు. బతుకు దెరువు కోసం ఫ్లోర్‌మిల్, అటుకల మిల్ ఇప్పించాలని కొడిపె సమ్మయ్య విన్నవించుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, డీడీ పోచం, పీహెచ్ఓ రమణ, ఎస్ఓ రాజ్‌కుమార్, ఆర్‌సీఓ రాజ్యలక్ష్మి, జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి, హార్టికల్చర్ అధికారిణి భారతి, సెరికల్చర్ అధికారి నరేందర్, మేనేజర్ శ్రీనివాస్, సెక్టార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి పట్టణానికి ఔటర్ రింగ్ రోడ్డు ఏదీ ?

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భూపాలపల్లి పట్టణానికి ఔటర్ రింగ్ రోడ్డు ఏదని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు ప్రశ్నించారు. భూపాలపల్లి నియోజకవర్గంలో గండ్ర సత్యనారాయణరావు చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర సోమవారం ఐదవ రోజుకు చేరుకుంది. ఉదయం కేటీకే – 1ఇంక్లైన్ లో ఐఎన్‌టీయూసీ సింగరేణి కార్మికులతో నిర్వహించిన గేట్ మీటింగ్ లో పాల్గొని, సింగరేణి కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలను వివరించారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన జోడో పాదయాత్ర విజయవంతంగా ముగిసిన సంధర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం న్యూ సుభాష్ కాలనీ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో చేపట్టిన యాత్ర న్యూ సుభాష్ కాలనీ, సుభాష్ కాలనీ, రాంనగర్, యండి క్వార్టర్స్, కాకతీయ కాలనీలల్లో కొనసాగింది. ఇంటింటా తిరుగుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యాలు, స్థానిక ఎమ్మెల్యే హామీల వైఫల్యాలను ప్రజలకు వివరించారు.యాత్ర మధ్యలో ఆయా కాలనీలల్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండా లను ఆవిష్కరించారు. ఎన్నికల ముందు ఎమ్మెల్యే ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. భూపాలపల్లి పట్టణం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మిస్తానని చెప్పిన ఎమ్మెల్యే ఆ హామీ ఏమైందని ప్రశ్నించారు. సింగరేణి ఏరియా ఆసుపత్రిలో వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ, ఆ ఖాళీల భర్తీపై స్థానిక ఎమ్మెల్యే దష్టి పెట్టిన దాఖలాలు లేవన్నారు.

గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

మహాత్మాగాంధీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. సోమవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డితో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం సత్యం, అహింస మార్గాల్లో శాంతియుతంగా పోరాటం చేసి స్వాతంత్ర్య ఫలాలను దేశానికి అందించిన మహా నాయకుడు మహాత్మా గాంధీ అని సత్యనారాయణ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు భట్టు కరుణాకర్, ఐఎన్‌టీయూసీ నాయకులు జోగు బుచ్చయ్య, బుర్ర కొమురయ్య, కౌన్సిలర్ దాట్ల శ్రీను, పధ్వీ అయిలవేని రమేష్, చుంచుల మహేశ్, దూడ పాక శంకర్, పిప్పాల రాజేందర్, అంబాల శ్రీనివాస్, తోట సంతోష్, రామినేని రవీందర్, వేణు గోపాల్, రఘుపతి రెడ్డి, ఉడుత మహేందర్, నగునూరి రజినీకాంత్, చరణ్, తోట రంజిత్, హాఫిజ్, వెంకన్న, అజయ్ లతో పాటు ఆయా కాలనీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా గాంధీ 75 వర్ధంతి




నవతెలంగాణ-భూపాలపల్లి

మహాత్మా గాంధీ 75వ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవనంలో గాంధీ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం రావాలని, హిందూ ముస్లిం క్రిస్టియన్లను కలిసి మెలిసి జీవించాలని ఆకాంక్షించారు. కుల, మతం వ్యత్యాసం లేకుండా భారతీయులంతా ఒక్కటేనని తెలిపారు. దేశంలో మతకల్లోలు పెట్టించాలనే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. కమ్యూని స్టులంతా ఐక్యమై సర్వమత ప్రాతినిథ్య పాలనకు పాటుపడాలన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పైళ్ల శాంతి కుమార్, మహిళా సమైక్య నాయకురాలు కొరిమి సుగుణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు నాయకులు ప్రవీణ్ కుమార్, కుడుదుల వెంకటేష్, మాతంగి రామచందర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె సతీష్ కుమార్ పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీ కార్యాలయం ముందు గాంధీ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాళలేసి పలువురు నివాళులర్పించారు. ఎంపీపీ రాణిబాయ్‌రామారావు సర్పంచ్ శ్రీపతి బాబు, ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్కాలేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ ఆర్యవైశ్య సంఘం నాయకులు గుడాల కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు పలువు నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు లేక విద్యార్థుల ఇక్కట్లు

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి



నవతెలంగాణ - ములుగు

పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి అన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం డీఈవో కార్యాలయం లో సమన్వయకర్త బద్దం సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం అంనదించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ మంగపేట మండలం రాజుపేట, రమణక్క పేట ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రమనక్కపేట మండల పరిషత్ పాఠశాలలో 90 మంది విద్యార్థులకు పైగా ఉంటారని, ఒక ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయుడు మాత్రమే ఉన్నారన్నారు. రాజుపేట జిల్లా పరిషత్ పాఠశాలలో పాఠశాలలు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఇంగ్లీష్ ఉపాధ్యాయులు లేక బోధన జరగ లేదని అన్నారు. అధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మోర్ లక్ష్మణ్, నరేష్ సతీష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-మల్హర్‌రావు

తాడిచెర్ల గ్రామపంచాయతీలో పలు అవినీతి, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న పంచాయతీ కార్యదర్శిపై ఉన్నతాధికారులు వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి ఇందారపు శివ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమాయక ప్రజలను ఆసరా చేసుకొని ఇండ్లను డిమాండ్ రిజిస్టర్, ఆన్లైన్లో నమోదు చేస్తానంటూ రూ.5 వేల నుంచి రూ.30 వేల వరకు భారీగా సొమ్ము వసూల్ చేసి ఇంటి యజమానులకు రూ.280 రశీదులు చేతిలో పెడుతున్నట్లు వాపోయారు. రశీదులు ఇచ్చిన ఇండ్లు రెండు సంవత్సరాల క్రితమే ఇంటింటా సర్వే పేరిట ప్రభుత్వం ఆన్లైన్లో, డిమాండ్ రిజిస్టర్ నమోదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ విషయం తెలియక ప్రజలు మోసపోయి లక్షల సొమ్ము పంచాయతీ కార్యదర్శికి ఇచ్చారని, అక్రమ వసూళ్ళలో స్థానిక ప్రజాప్రతినిధుల మొదలుకొని జిల్లా అధికారులకు సైతం భాగస్వామ్యం ఉన్నట్టు ఆరోపించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇండ్లపై సమాచారం ఇవ్వాలని నాలుగు నెలల క్రితం సమాచార హక్కు చట్టం ద్వారా కోరితే కార్యదర్శి తనచుట్టు తిప్పుకున్నాడే తప్ప ఎలాంటి సమాచారం ఇవ్వలేదన్నారు. దీంతో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఉన్నతాధికారులు పంచాయతీ కార్యదర్శిపై, అక్రమ వసూళ్ళ బాగోతంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకొవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు సరిన్, మహేష్ పాల్గొన్నారు.



ఇటిక బట్టిల్లో చిన్నారులపై పట్టింపేదీ ?

- ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయ్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని మెన్ రోడ్డు ను అనుకోని ఇటుక బట్టిలలో చిన్నారులు పనులు చేస్తున్నారని ఇది తెలిసిన అధికారులు పట్టించుకోవడంలేదని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయకుమార్ అన్నారు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఇటుక బట్టి లాల్లో చిన్నారులతో ఇటుకలు తయారు చేపిస్తున్న యజమానులను అనేక సార్లు హెచ్చరించిన ప్రభుత్వ అధికారుల దష్టికి తీసుకుపోయిన ఫలితం లేదన్నారు. ఆడుకొని చదువు కునే వయస్సు లో వారితో పని చేయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇటుక యజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనట్లయితే ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు చిలువేరి పవన్, ప్రవీణ్ , భరత్, అశోక్ శ్రీధర్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల నిరీక్షణ ?



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని తహసీల్దార్ కార్యాలయం ముందు స్లాట్ బుక్ చేసుకుని రిజిస్ట్రేషన్ కోసం, ఇతరాత్ర పనుల నిమిత్తం వచ్చిన మండలంలోని వివిధ గ్రామాల రైతులు, ప్రజలు సోమవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిరీక్షించారు. ఈ సందర్భంగా తాడిచెర్ల పీఏసీఎస్ డైరెక్టర్ ఇప్ప మొండయ్య మాట్లాడారు. కొనుగోలు చేసిన భూముల రిజిస్ట్రేషన్ కోసం ముందస్తుగా మీ సేవాలో స్లాట్ బుక్ చేసుకొని రెవెన్యూశాఖ అధికారులు ఇచ్చిన సమయానికి తహసీల్దార్ కార్యాలయం కు వచ్చి పడిగాపులు కాసినట్లు తెలిపారు.

విలేకర్లకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

- ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి సురేష్

నవతెలంగాణ-మంగపేట

ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న ప్రింట్ ఎలక్ట్రానిక్ విలేకర్లకు ప్రభుత్వం ఇస్తానన్న ఇంటి స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వెంటనే మంజూరీ చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ గుగ్గిల్ల సురేష్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని వైఎస్ఆర్ సెంటర్లో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు మాయ మాటలు చెప్పే కేసీఆర్ ఎన్నికల సమయంలో విలేకర్లకు ఇంటి స్థలాలు, మోడల్ డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇస్తానని చెప్పి నేడు ఎందుకివ్వట్లేదని నిలదీశారు. సంవత్సరాలుగా విలేకర్లకు ఇంటి స్థలాలు, ఇళ్లు ఇవ్వకుండా కాలం గడుపుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు వచ్చే ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హచ్చరించారు. ఇప్పటికైనా ఇచ్చిన మాట ప్రకారం ఇంటి స్థలాలు ఇచ్చి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో మల్లేష్, కేశవులు, దేవేందర్, చరణ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

షాట్ సర్క్యూట్‌తో డాబా ఇల్లు దగ్ధం



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ప్రమాదవశాత్తు విద్యుత్ షాట్ సర్క్యూట్ తో డాబా ఇల్లు పూర్తిగా దగ్ధమైన సంఘటన మండలం లోని మొట్లపల్లి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మొట్లపల్లి గ్రామానికి చెందిన మేరుగు జ్యోతి తన భర్త మరణానంతరం కిరాణం జనరల్ స్టోర్ తో పాటు బట్టల దుకాణం నిర్వహించుకుంటూ జీవనం కొనసాగిస్తోంది. ఆదివారం ఉదయం తన కూతురు ఇంటికి హైదరాబాదుకు వెళ్ళింది. అర్ధరాత్రి సమయంలో ఇంటి నుండి పొగలు కాలిన వాసన రావడం గమనించిన పొరుగింటి వారు ఫైర్ ఇంజన్ కు ఫోన్ చేసి మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికి కానీ ఫైర్ ఇంజన్ వచ్చేలోపే ఇంటిలో ఉన్న సుమా రు రూ.5 లక్షల విలువైన కిరాణా సామాను అమ్మకానికి తెచ్చిన బట్టలు, ఇంటి సామాగ్రితో పాటు నిల్వ ఉన్న 50వేల నగదు, రెండు తులాల బంగారం, 60 తులాల వెండి ఆభరణాలు అగ్నికి ఆహుతి అయ్యాయి. దుకాణంలో అంటుకున్న మంటలు వంటగది లోకి వ్యాపించడంతో సిలిండర్‌తో పాటు వాడుతున్న మరో సిలిండర్ పేలడంతో ఇల్లు పూర్తిగా ధ్వంసం అయింది. పక్క పోర్షన్ కిరాయికి ఇవ్వగా అందులోని ఫర్టిలైజర్ కు సంబంధించిన రూ.50 వేల విలువ గల యూరియా బస్తాలు దగ్ధం అయ్యాయి. కాగా సుమారు రూ.50 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లి నట్లు బాధితులు తెలిపారు. ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లలేదని గ్రామస్తులు తెలిపారు.







ఆర్టీఐ జిల్లా కన్వీనర్‌గా విజయ్‌కుమార్



నవతెలంగాణ-కాశిబుగ్గ

సమాచార హక్కు చట్టం కార్యకర్తల సంఘం వరంగల్ జిల్లా కన్వీనర్‌గా నగరంలోని ఖిలావరంగల్‌కు చెందిన పాలకుర్తి విజయ్‌కుమార్‌ను నియమిస్తూ ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ముత్తువిజయ్‌కుమార్ కు లేఖను అందించారు. విజయ్ కుమార్ గత 20 ఏళ్లుగా మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సిద్ధాంతాలకు అనుగుణంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీల సమస్యల సాధన కోసం కృషి చేస్తూ ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటర్ వరంగల్ జిల్లాకమిటీ సభ్యునిగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్‌ముత్తు రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

బ్రో సెల్లోసిస్ టీకాలు వేయించాలి

నవతెలంగాణ-శాయంపేట

ఆడదూడలకు, లేగలకు బ్రూసెల్లోసిస్ ఉచిత టీకాలను వేయించాలని పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి డాక్టర్ సునీల్ అన్నారు. మండలంలోని పెద్దకొడపాక గ్రామంలో సోమవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితటీకాల పంపిణీ కార్యక్రమం చేపట్టగా, ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ మాట్లాడుతూ 8 నెలలో నిండిన ప్రతి దూడ, లేగలకు టీకాలు వేయిస్తే వాటి ప్రత్యుత్పత్తి దశలో గాని, ఎదుగుదలలో గాని ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని అన్నారు. ఉచిత టీకా కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మాచర్ల మంగమ్మ రవి, వావిలాల వేణుగోపాల ప్రసాద్, వీఎల్వో రమేష్ బాబు, జేవీవో సారంగం, రమాదేవి, రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

జీడబ్ల్యూఎంసీ కమిషనర్ ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్



గ్రేటర్ కార్పొరేషన్ పరిధి పలు డివిజన్లలో చేపడుతున్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారంజిడబ్ల్యూఎంసీ పరిధిలోని పూర్తయిన పలు అభివృద్ధి పనులను బిల్లుల చెల్లింపు నిమిత్తం పరిశీలించారు. 61వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన రెండు పట్టణ ప్రకృతి వనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా 61వ డివిజన్‌లో గల వావ్ వరంగల్‌ను కమిషనర్ పరిశీలించి దీని చుట్టూ ప్రహరి గోడ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. ఇటీవల కొనుగోలు చేసిన భవనం కూల్చివేత పరికరాలను నక్కలగుట్ట వార్డు కార్యాలయంలో పరిశీలించారు. అనంతరం రాంపూర్,మడికొండ ప్రాంతాల్లో లేఅవుట్ అనుమతుల నిమిత్తం స్థలాలను పరిశీలించారు. కమిషనర్ వెంట సిపి వెంకన్న, బల్దియా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజయ్య, డిఎఫ్ఓ శంకర్‌లింగం, ఏసిపి బషీర్,డీఈలు సంతోష్‌బాబులు పాల్గొన్నారు.

మహబూబ్‌నాయక్ తండాలో బోగ్ బండారు

నవతెలంగాణ-నెక్కొండ



మండల పరిధిలోని మహబూబ్‌నాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని నర్సంపేట నియోజవర్గ లంబాడ ఐక్య వేదిక ఇంచార్జీ భూక్యా సురేష్ ఇంట్లో గిరిజనుల సంప్రదాయ బోగ్ బండారు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట ఎక్సైజ్ సీఐ రాజసమ్మయ్య హాజరై మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలు కనుమరుగు కాకుండా ప్రతి సంవత్సరానికి ఒకసారి, లేదా ఇంట్లో ఏదైనా శుభకార్యం జరిగేముందు జరుపుకునే ఇంటింటి పండుగే భోగ్‌బండార్ గిరిజనపండగ అన్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్ భూక్యా నరేష్, తండాప్రజలు భద్రు, తుల్సా, రవి, దేవి, సక్రి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని గోపనపల్లి ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సోమవారం పిఆర్‌టియు డైరీ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర బాధ్యులు అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి, సమస్యల పరిష్కారంతోపాటుగా ఎల్లప్పుడూ ఉపాధ్యాయులకు అందు బాటు లోఉంటూ ఉపాధ్యాయులకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే సం ఘం కేవలం పీఆర్‌టీయూ ఒక్కటేనన్నారు. అలాంటి అలాగే గత ఏడాది ఉపాధ్యా యులకు జరిగిన జిల్లాల కేటాయింపులో స్థానికతకు అవకాశం ఇవ్వకపోవడం వల్ల జూనియర్ ఉపాధ్యాయులకు ఎంతోనష్టం జరిగిందని, ప్రస్తుతం జరుగుతున్న బదిలీల్లో జీరో సర్వీసు వారికి అవకాశం కల్పిస్తూ వారి పాతస్టేషన్ స్టాండింగ్ పాయింట్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు ఫరీద్, మండల బాధ్యులు ప్రణయ్ కుమార్, పూర్ణచందర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, వాసవి, కుమారస్వామి, శ్రీధర్, సదా నందం తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్‌ఎఫ్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఎల్కతుర్తి



అఖిల భారత విద్యార్థి సమైక్య రూపొందించిన 2023 సంవత్సరం క్యాలెండర్ ను ఎస్.ఐ పరమేశ్వర్ పోలీస్ స్టేషన్లో సోమవారం ఆవిష్కరించడం జరిగింది .ఈసందర్భంగా పరమేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాలతోపాటు సామాజిక బాధ్యతతో ఏఐఎస్ఎఫ్ క్యాలెండర్ రూపొందించడం శుభపరిణామని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రవికుమార్, రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వుట్కూరి ప్రణీత్ గౌడ్, జిల్లాసమితి సభ్యులు మాచర్ల రాజు గౌడ్, వుట్కూరి సురేష్, ముంజ పూర్ణ, గడ్డం అఖి ల్, మండల సమితిసభ్యులు బోనగిరి కుమార్, ఉప్పుల వినయ్ చారి, సాయి ప్రభా స్, మహేష్‌లు పాల్గొన్నారు.

భారత్ జోడోయాత్ర విజయవంతంకు పూజలు

నవతెలంగాణ-వేలేరు



వేలేరులోని రుఉదరామేశ్వర స్వామి ఆలయంలో జంగా రాఘవరెడ్డి, సింగపురం ఇందిరల ఆదేశాల మేరకు కాంఉగెస్ పార్టీ జిల్లా నాయకులుపిన్నింటి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో భారత్ జోడో యాత్ర విజయవంతంగా పూర్తయిన సందర్భంగా రాహుల్ గాంధీ పేరు మీద ఫిబ్రవరి 6 నుండి జరగబోయే హాథ్ సే హాథ్ అభియాన్ కార్యక్రమం కూడా దిగ్విజయంగా పూర్తి కావాలని ప్రత్యేక పూజకార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వేలేరు ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్, వార్డు మెంబర్ అత్తెన రాజేందర్, శాలపల్లి ఉగామశాఖ అధ్యక్షులు కూరపాటి శంకర్, యూత్ అధ్యక్షులు అక్కల ఉపశాంత్, రాజు, శివ, ఉపశాంత్ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి ఆర్థిక సహాయం


నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఇటీవల జయశంకర్ జిల్లా చిట్యాల మండలం నైన్‌పాకలో వృత్తిలో భాగంగా తాటి చెట్టుపై నుండి పడి తీవ్ర గాయాలై హన్మకొండ ములుగు రోడ్డు లోని గార్డెయన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మండ రమేష్‌గౌడ్‌ను, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరి రవికృష్ణ గౌడ్, సంఘం నాయకులు పరామర్శించి వారికి హాస్పిటల్ ఖర్చుల కోసం రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. గార్డియన్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ కాశిప్రసాద్‌తో మాట్లాడి అతని ఆరోగ్య పరిస్థితి గూర్చి మాట్లాడి మెరుగైన చికిత్స అందివ్వలని కోరారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరి రవికష్ణ గౌడ్ మాట్లాడుతూ వృత్తిలో భాగంగా తాడిచెట్టుపై నుండి పడి శాశ్వత వికలాంగులుగా మారిన గీత కార్మికులకు తక్షణమే రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా అందివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్, గౌడ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ శ్రీపతి గోపిగౌడ్, కాసగాని అశోక్ గౌడ్, తాళ్లపెల్లి రమేష్ గౌడ్, ఎరుకొండ రమేష్‌గౌడ్, మోటుపోతుల రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ తహశీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-నడికూడ



ఉత్తమ తహశీల్దార్‌గా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు పొందిన మండల తహశీల్దార్ మహేందర్‌ను మండల యువ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దుప్పటి శ్రీకాంత్, పట్టభద్రుల పరకాల ఇంచార్జ్ సంగాల సుమన్, ఎఫిషియెంట్స్ యూత్ ఉపాధ్యక్షులు దుప్పటి రమేష్, నాగుర్ల యువసేన నాయకులు లోకటి నగేష్, బిఆర్ఎస్వి నడికూడ మండల అధ్యక్షుడు రేవంత్, నాయకులు పోషనపెల్లి విజయ్, సోషల్ మీడియా అధ్యక్షుడు రాకేష్, లోకటి శ్రీను, కొమ్ము అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులను స్మరించుకోవడం అందరి బాధ్యత : కలెక్టర్







నవతెలంగాణ-వరంగల్

భారతదేశ స్వాతంత్ర్యంకోసం పోరాడిఅసువులుబాసిన ఎందరో మహనీయులు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం భారతీయుల అందరి బాధ్యత అని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం కలెక్టర్‌తో పాటు అధికారులందరూ రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గోపి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం సర్వస్వం త్యజించి పోరాడి అసువులు బాసిన ఎందరో మహానుభావుల పుణ్య ఫలంగా ఈనాడు స్వేచ్ఛ వాయువులు పీల్చుకోగలుగుతున్నామని ఈ సందర్భంగా వారి చిరస్మరణీయమైన సేవలు స్మరించుకొని వారిఆశలు, ఆశయాలకను గుణం గా ముందుకు సాగాలని సూచించారు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహమనే ఆయుధాలతో అహింసా మార్గంలో స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన యోధుడు మహాత్మాగాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్వినితానాజీ వాకడే, శ్రీవత్సవ్, ఆర్డీవో మహేందర్ జీ తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : జాతిపిత మాహాత్మ గాంధీవర్ధంతి సందర్భంగా హన్మకొండ జిల్లా కాం గ్రెస్‌పార్టీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ నమ్మిన సిద్ధాంతాలను ఆచరించి ఆశయాలను నెరవేర్చినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, వర్ధన్నపేట నియోజకవర్గ కో-ఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ ఆయుబ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, నగర కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : దేశానికి స్వాతంత్ర్యం సిద్ధింపజేయడంలో ప్రముఖపాత్ర వహించిన మన జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, ఎస్‌టి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లావుడ్యా తిరుమల్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రావుల మహిపాల్ రెడ్డి, వరంగల్ వీఆర్ఏ ఎన్ఎస్‌యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్‌నాయక్, వార్డు సభ్యులు పోలిశెట్టి భానుప్రకాష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేలేరు : మండల కేంద్రం వేలేరులోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు పిన్నింటి తిరుపతి రెడ్డి, వేలేరు ఉపసర్పంచ్ సద్దాం హుసేన్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలోవార్డు మెంబర్ అత్తెన రాజేందర్, శాలపల్లి గ్రామశాఖ అధ్యక్షులు కూరపాటి శంకర్, యూత్ అధ్యక్షులు అక్కలఉపశాంత్, మల్లయ్య రాజు, శివ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నడికూడ : జాతిపిత మాహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా నడికూడ మండలంలో మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ శాంతి మార్గంలో నడుస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచి జాతిపితగా అందరి మన్ననలు పొందాడన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి మలహాల్‌రావ్, గ్రామా కమిటీ అధ్యక్షులు తాళ్ళ నవీన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అప్పం కుమారస్వామి, జిల్లా రేవంత్, మిత్ర మండలి అధ్యక్షులు చందుపట్ల రాజిరెడ్డి, నర్సక్కపల్లి అధ్యక్షులు కుమారస్వామి,రాజు,మచ్చసుమన్, గోవిందుల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీవోస్ కాలనీ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ శాఖ అద్వర్యం లో సోమవారం రెడ్ క్రాస్ కాన్ఫరెన్స్ హాల్ లో రెడ్ క్రాస్ సిబ్బందికి జిల్లా వైద్యశాఖ హనుమకొండ సహకారంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని హనుమకొండ డిఎం అండ్ హెచ్ఓ సాంబశివరావు, రెడ్‌క్రాస్ సొసైటీ పాలక వర్గం చేతులమీదుగా ప్రారంభించినారు. అనంతరం గాంధీ వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్ఓ మాట్లాడుతూ 18 ఏళ్ళు పైబడ్డ ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఈ సంస్థ కు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ లో పనిచేసే సిబ్బంది ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ మెడల్ ను డీఎంఅండ్‌హెచ్ఓ సాంబశివరావు కు పాలకవర్గం చేతుల మీదుగా అందచేశారు. కరోనా సందర్భంగా అందించిన సేవలకు గాను అడిషనల్ డీఎం అండ్ హెచ్ఓ మదన్ మోహన్‌రావు, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓ యాకుబ్ పాషా, పీహెచ్‌సీ వడ్డేపెల్లి డాక్టర్ మాలిక, డిఈఎంఓ అశోక్‌రెడ్డి షీల్డ్, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సంస్థ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈవీ శ్రీనివాసరావు, జిల్లా పాలకవర్గ సభ్యులు బొమ్మినేని పాపిరెడ్డి, డాక్టర్ టి. విజయలక్ష్మి,పెద్ది వెంకట్‌నారాయణగౌడ్, చెన్నమనేని జయశ్రీ, రెడ్‌క్రాస్‌మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ కిషన్ రావు,డాక్టర్ సత్యం, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆడపడుచులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం : ఎమ్మెల్యే చల్లా

నవతెలంగాణ-పరకాల



రాష్ట్ర ఆడపడుచులకు ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులపంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను పురస్కరిం చుకొని గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు. అనంతరం నియోజకవర్గంలోని పరకాల మండలం, మున్సిపాలిటీ, ఆత్మకూర్, సంఘం, నడికూడా, దామర మండలాల్లోని ఆయా గ్రామాల కళ్యాణ్‌లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు రూ.1.16 కోట్లకు పైగా చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉండి అభివద్ధి ధ్యేయంగా సంక్షేమ ఫలాలను అందిస్తుందన్నారు. రైతే రాజుగా ఉండాలని ఆకాంక్షను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో దృఢ సంకల్పంతో ఉండి రైతులకు రైతుబంధు, రైతు బీమా, రైతు రుణాలను అందించడంతోపాటు అధిక దిగుబడి అందించేలా, రెండు పంటలకు పుష్కలంగా నీరు ఉండాలని 24 గంటలు ఉచిత కరెంటు అందిస్తున్న ఘనత మన రాష్ట్రం అన్నారు. ఇంత అభివృద్ధి చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం అభివృద్ధిని అడ్డుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఆడపడుచులకు కళ్యాణ్ లక్ష్మితో పాటు గర్భిణీ స్త్రీలకు కేసీఆర్ కిట్టుపైతం అందిస్తున్నామన్నారు.

రాష్ట్రంలో కేసీఆర్, కేటీఆర్‌లు రాష్ట్రం అభివృద్ధి చేస్తుంటే ఇతర రాష్ట్ర సీఎంలు మన అభివృద్ధిని చూసి మనరాష్ట్రానికి వస్తున్నారన్నారు. ఐటీరంగంలో హైదరాబాద్ అమెరికా కంటే అభివృద్ధి చెందుతుందని లక్షల్లో జీతాలు సాఫ్ట్వేర్ ఉ ద్యోగులు పొందుతున్నారన్నారు. తెలివిగల యువత ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరడం లేదన్నారు. నియోజకవర్గంలో త్వరలోనే కాకతీయ టెక్స్టైల్ పార్కు దసరా లోపు ప్రారంభమవు తుందని అందులో 35 ఏళ్ల వయసు గల వితంతు మహిళలు ఎవరైనా ఉద్యో గం చేయాలని ఆసక్తి ఉంటే వారికి ఉద్యోగం ఇప్పిస్తా నన్నారు. రాష్ట్ర అభివృద్ధిని బీజేపీ అడ్డుకుంటుందని విమర్శించారు. పరకా లలో అభివృద్ధి జరగట్లేదు అనడం బీజేపీ నాయ కు లకు కళ్ళలేవా అని విమర్శించారు. బీజేపిని ప్రజలు త్వరలోనే తగినగుణపాఠం చెబుతారన్నారు.బీజేపి నాయకులు సన్యాసులని, గల్లీలో రాజకీయం తప్ప ని జమైన రాజకీయ పాలన తెలువదని,నిన్న, మొన్నటి బీజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ గుండు స న్యాసిలా మాట్లాడటం విడ్డూరమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శోద అనిత రామకృష్ణ, వైస్‌చైర్మన్ జైపాల్ రెడ్డి ,మార్కెట్ చైర్మన్ సారంగపాణి, నియోజకవర్గంలోని మండల జెడ్పీటీ సీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయ కులు, మున్సిపల్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మ డికొండ శీను, అధికారులు పాల్గొన్నారు.

బాలల హక్కుల ను పరిరక్షించడమే ధ్యేయం



బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ రాష్ట్ర సభ్యురాలు శోభారాణి

నవతెలంగాణ-భీమదేవరపల్లి

రాష్ట్రంలో బాలల హక్కులను పరిరక్షించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఏ.శోభరాణి అన్నారు. మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామిని ఆమె సోమవారం దర్శించుకున్నారు. పర్యటనలో భాగంగా ముల్కనూర్ ఆరవ అంగన్వాడి సెంటర్ మోడల్ స్కూల్ కస్తూర్బా బాలికల పాఠశాల గట్ల నర్సింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలను ఆమె సందర్శించారు. మొదటగా అంగన్‌వాడి సెంటర్‌లో చిన్నారులకు అందిస్తున్న సేవలు ఆటపాటల గురించి తెలుసుకున్నారు. కొంతసేపు చిన్నారులతో ఉల్లాసంగా గడిపారు కస్తూర్బా బాలిక పాఠశాల విద్యార్థినీలు గట్ల నర్సింగా పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముచ్చటించి సేవల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో ఆడ మగ అనే లింగ భేదాన్ని రూపుమాపాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆడపిల్లలపై ఉన్న వివక్షను విడనాడాలని ఆడపిల్లల చదువు దేశాభివద్ధికి దోహదం చేస్తుందనే విషయం తెలుసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్‌జెడి ఝాన్సీ లక్ష్మిబాయి, డీడబ్ల్యుఓ సబిత, సీడబ్ల్యూసీ కమిటీ సభ్యులు డాక్టర్ సుధాకర్, దామోదర్, సర్పంచ్ కొమురయ్య, ఆర్‌బి కో-ఆర్డినేటర్ శిరీష, సీడీపీవో స్వరూప, సీఎంవో రాధ, ఎంఈఓ వెంకటేశ్వరరావు, డీసీపీవో సంతోష్ కుమార్, ప్రొటెక్షన్ అధికారి ప్రవీణ్‌కుమార్, చైల్డ్ లైన్ కో-ఆర్డినేటర్ కష్ణమూర్తి, సూపర్‌వైజర్లు సుశీల, అనితారాణి, సోషల్ వర్కర్లు సునీత, మాడుగుల రమేష్, అంగన్వాడి టీచర్ పి.రజిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలను ఎత్తివేసి నిరవధిక సరఫరా చేయాలి



నవతెలంగాణ-నర్సంపేట

విద్యుత్ కోతలను ఎత్తివేసి నాణ్యమైన నిరవధిక సరఫరా చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొరబోయిన కుమారస్వామి, కాంగ్రెస్ మండల నాయకులు కత్తి కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని లక్నెపెల్లిలో నర్సంపేట-వరంగల్ ప్రధాన రహదారిపై విద్యుత్ కోతలను నిరసిస్తూ సీపీఐ(ఎం), కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాస్తా రోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదిరోజులుగా వ్యవసాయ విద్యుత్ సరఫరా కోతలు విధిస్తున్నారని ఫలితంగా పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్తును 24గంటలు సరఫరా చేస్తున్నామని చెబుతున్నా అందుకు విరుద్ధంగా సరఫరా కావడం లేదని తెలిపారు. విద్యుత్ కోతల వల్ల పంటలకు సాగు నీరందకుండ పోతుందని, వేలాపాలలేని విద్యుత్ సరఫరా వల్ల రైతులు పడిగాపులు కాయాల్సి వస్తుందన్నారు. విద్యుత్ పంప్‌సెట్‌లు కాలిపోతూ ఆర్థింగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం దేశానికి అన్నం పెట్టే రైతుల జీవితాలతో చెలగాట మారుతున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా విద్యుత్ సరఫరాలో అవాంతరాలను నివారించి నాణ్యమైన 24గంటల పాటు సరఫరా చేయాలన్నారు. లేకపోతే రాబోయే రోజుల్లో రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు సీపీఐ(ఎం) గ్రామకార్యదర్శి కత్తి కట్టయ్య, శాఖా కార్యదర్శి రాజులపాటి సూరయ్య, గ్రామ నాయకులు పాత్కాల సుధాకర్, మండల నాయకులు కట్కూరు శ్రీనివాసరెడ్డి, మర్ద లక్ష్మీనర్సు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ఐలోని అశోక్, కాంగ్రెస్ యూత్ మండలనాయకులు ఎంబడి గణేష్, సూదుల మహేందర్ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి వేణు, కత్తి విక్రమ్, జింకల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని ఇస్లావత్ తండా సర్పంచ్ రమేష్ నాయక్ సోదరుడు శ్రీనివాస్‌నాయక్ ఇటీవల విద్యుత్ షాక్ తో ప్రాణాపాయ స్థితి నుండి బయటపడి గత కొద్ది రోజులుగా వరంగల్ లోని అజార హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న క్రమంలోజిల్లా కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ సర్వర్ సోమవారం సందర్శించి రమేష్ నాయక్, శ్రీనివాస్‌నాయక్‌లను పరామర్శించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సహకారంతో సీఎంఆర్ఎఫ్ నుండి ఆర్థిక సహాయం అందించేలా చేయిస్తామని శ్రీనివాస్‌కు ఆయన ధైర్యం చెప్పారు.

ప్రజావాణి దరఖాస్తులను కాలయాపన చేయవద్దు

అదనపు కలెక్టర్ సంధ్యారాణి

నవతెలంగాణ-సుబేదారి



సోమవారం జరిగిన ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదు లకు ఎలాంటి కాలయాపన లేకుండా తక్షణమే స్పందించి పరిష్కరించవలసినదిగా హన్మకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అడిషనల్ కలెక్టర్, వివిధ జిల్లా స్థాయిఅధికారులు ,సిబ్బందితో కలిసి ఈ రోజు మహాత్మా గాంధీ వర్ధంతి ,అమరవీరుల దినోత్సవం సందర్భంగా 2 నిమిషాలు మౌనం పాటించారు. ప్రజావాణిలో జిల్లానలుమూలల నుండి వివిధ సమస్యల పరిష్కార నిమిత్తం వచ్చిన వినతులను అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, సిపీవో సత్యనారాయణలు తీసుకొని వినతులపై తగు చర్యలు తీసుకోవలసిందిగా ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఇందులో ఏసిపి కాజీపేట 2,మైన్స్, జియాలజి 1,అనిమల్ హసబండరి1, ఇరిగేషన్2, సర్వే ల్యాండ్ రికార్డ్ 1ఆర్ ఈ హెచ్1, డీఈవో ఆఫీస్ 1,ఆర్డీవో ఆఫీస్1, ఎస్సి కార్పొరేషన్10, డిపివో ఆఫీస్ 2 తదితర శాఖలకు సంబంధించి మొత్తం 95 దరఖాస్తులు వచ్చినవి. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఎండబ్ల్యూవో మేన శ్రీను, జీఎమ్ ఇండస్ట్రీస్ హరి ప్రసాద్, డీడబ్ల్యూవో సబితా,ఎస్సి కార్పొరేషన్ ఈడి మాధవిలత, డీసిఎస్ వో వసంత లక్ష్మి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రూ.40 లక్షల వ్యయంతో సీసీ పనులు ప్రారంభం

నవతెలంగాణ-సంగెం



మండలంలోని గవిచర్ల గ్రామంలో ఎన్‌ఆర్ఈజీకింద 40 లక్షల వ్యయంతో చేపట్టిన నూతన సిసి రోడ్డు పనులను ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి, జడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డితో కలిసి సర్పంచ్ దొనికెల రమ శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో రోడ్లకు బిఆర్ఎస్ అయంలోనే మహర్దశ వచ్చిందని అన్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కషితో మండలంలో అనేక అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు.మండలంలో ప్రతి గ్రామంలో వాడవాడల సిమెంట్లు రోడ్లు వేయడం జరుగుతుందని అన్నారు. మండలంలో రోడ్ల నిర్మాణ పలనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. సిసి రోడ్లు మంజూరు చేసినందుకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జెడ్పీటీసీ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రగతిపథంలో ముందుకు వెళ్లాలని ఆలోచనతో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్ని గ్రామాలలో సిసి రోడ్లను ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. రోడ్డు పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసునూరి సారంగపాణి,ఎంపీటీసీ గూడ సంపత్ రెడ్డి, వార్డు మెంబర్లు, వజ్జ కేశవుల రాజు, హేమలత, మంజుల కుమార్, కాపుల కనపర్తి సొసైటీ వైస్ చైర్మన్ ముడిదే శ్రీనివాస్, పత్తిపాక రమేష్, పంచాయతీ కార్యదర్శి సోనా బోయిన కిరణ్, ఎండి సాదిక్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞానభారతి విద్యాలయంలో నమూనా ఎన్నికలు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని చింత నెక్కొం డ విజ్ఞాన భారతి విద్యాలయంలో సోమవారం నమూనా ఎన్నికలు నిర్వహించారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించడం కోసం ఈఎన్నికలు నిర్వహించినట్లు కరస్పాండెంట్ అక్కినపెల్లి సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా విద్యార్థులే అభ్యర్థులుగా పోటీలో నిలబడగా, మిగిలిన విద్యార్థులు ఓటర్లుగా ఉండి ఓట్లు వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిక్షపతి, మౌనిక, పాషా, సంపత్, రమేష్, శ్రీకాంత్, సరిత, శిరీష తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను పరిశీలించిన జెడ్పీ సీఈవో

నవతెలంగాణ-నల్లబెల్లి



మండలంలోని నందిగామ, నారక్కపేట, రాంపూర్ గ్రామాలు జాతీయ పంచాయతీ అవార్డు కొరకు దరఖాస్తు చేసుకోగా సోమవారం జెడ్పీసీఈవో సావిత్రిమిత్ర గ్రామాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా గ్రామాలలో సౌకర్యాలు పరిశీలించి గ్రామ సర్పంచులను అభినందించారు. రాంపూర్ గ్రామాన్ని పరిశీలించి సర్పంచ్ చింతపట్ల సురేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, ఎంపీడీవో విజయ్ కుమార్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, పంచాయితీ కార్యదర్శులు రంజిత్, రహీం, రాజు, శ్రావణ్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ భవనానికి స్థల పరిశీలన

నవతెలంగాణ-దామెర





దామెర మండల కేంద్రంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోమవారం గ్రామ పంచాయతీ భవనానికి స్థల పరిశీలన చేశారు. తదనంతరం మహిళా కమ్యూనిటీ భవనానికి కూడా స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పోలం కపాకర్ రెడ్డి. మండల రైతు బంధు చైర్మన్ బిళ్ళ రమణారెడ్డి. శంకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

క్రికెట్ బ్యాట్లు అందజేత

పర్వతగిరి : మండలం లోని టి.సోమారం లో సోమవారం సర్పంచ్ రాపాక రేణుక గ్రామ యువతకు క్రికెట్ బ్యాట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మహమ్మద్ అలీ, స్థానిక నాయకులు బూర శ్యామ్,చల్ల వెంకన్న, ఎండీ.ఖలీల్,కరిమిళ్ల దుర్గ రావు,పర్ష రాములు,రమేష్, రాపాక మధు తదితరులు పాల్గొన్నారు.







నవతెలంగాణ
మహబూబాబాద్, జనగామ
4
మంగళవారం 31 జనవరి 2023

అంబేద్కర్ యూత్ నూతన కమిటీ



నవతెలంగాణ-మరిపెడ

యల్లంపేట డియస్ రవిచంద్ర కార్యాలయం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ మరిపెడ నూతన కమిటీ ఎన్నుకున్న సందర్భంగా డోర్నకల్ బీఆర్ఎస్ యువనేత డియస్ రవిచంద్రని శాలువాతో సన్మానించారు. అనంతరం డిఎస్ రావు చంద్ర నాయక్ కమిటీ సభ్యులుగా నియమితులైన వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎడెల్లి వెంకటేష్, గౌరవ అధ్యక్షులు ఎడెల్లి పరశురాములు, కార్యవర్గం కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ పరికరాల పంపిణీ



నవతెలంగాణ-తరిగొప్పుల

మనోస్ యూనిదాస్ వారి సహకారంతో లోడి సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో లోడి సంస్థ డైరెక్టర్ విజయపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని వెంకట్ తండా గ్రామ ప్రజలకు ఆర్గానిక్ వ్యవసాయ పద్ధతిలో వినియోగించే లింగార్షక బుట్టలు, ఎల్లో ప్లేట్స్, నీమ్ ఆయిల్ పరికరాలను సంస్థ కోఆర్డినేటర్ బాలశౌరి సోమవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు రసాయనిక వ్యవసాయానికి స్వస్తి పలికి, ఆర్గానిక్ పద్ధతిలో వ్యవసాయానికి అలవాటు పడాలని, ఆర్గానిక్ పద్ధతిలో వ్యవసాయం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను ఈ సందర్భంగా వారు గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోడం సత్యనారాయణ, రవీందర్, బిచ్చ, తిరుమల, రమేష్ పాల్గొన్నారు.

లేబర్ కార్డ్స్ పంపిణీ



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో వీడీసీ వ్యవస్థాపక అధ్యక్షులు ఒద్ది మల్లేశం ఆర్థిక సహకారంతో లేబర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ కన్వీనర్ రాగళ్ల శ్రీహరి ఆధ్వర్యంలో 20 మంది కార్మికులకు లేబర్ కార్డ్సను ఒద్ది మల్లేశం సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఒద్ది మల్లేశం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి గ్రామం నుండి వివిధ వృత్తుల రీత్యా పట్టణాల్లో స్థిరపడిన యువకులు లింగాలఘనపురం అభివృద్ధి కోసం పాటు పడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కెమిడి బిక్షపతి, మాజీ సర్పంచ్ బోయిని యాదగిరి స్వామి, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు ఎదునూరి వీరన్న, ఉత్తమ సేవాసామాజిక కార్యకర్త చెన్నూరి మల్లేశం, వీడీసీ బాధ్యులు బోయిని రమేష్, ఒద్ది ఆంజనేయులు, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఎదునూరి కృష్ణ, బెజ్జం చెంద్రయ్య, ఎదునూరి నాగరాజు పాల్గొన్నారు.

కొమ్మూరి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

ఇటీవల ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడి మంచానికే పరిమితమైన ఓ బాధితునికి మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ నాయకులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆర్థిక సాయం అందించారు. జనగామ మండలంలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన కీర్తి సిద్దులు అనే వ్యక్తి ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న కొమ్మూరి ప్రతాపరెడ్డి బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించి, మెరుగైన వైద్యం కోసం నిమ్స్ వైద్యులతో మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం స్థానిక నేతలతో సోమవారం 20 వేల రూపాయలను బాధితునికి పంపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగంపల్లి నర్సిరెడ్డి, ఉల్లెంగల వైకుంఠం, ఎంపీటీసీ కొమ్మురాజుల సాలమ్మ-అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు మద్దెల ప్రసాద్, లక్ష్మణ్, బ్రహ్మ, ఉప్పల స్వామి, రాజేందర్, వెంకటేష్, బిక్షపతి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును ప్రారంభించిన సర్పంచ్



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలో సోమవారం నాడు రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని నారాయణపురం గ్రామ సర్పంచ్ పందుల లక్ష్మీపతి ప్రారంభించారు. జిల్లా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ, కంటి వెలుగు నోడల్ ఆఫీసర్ అంబరీష్ సందర్శించి వైద్యాధికారికి వైద్య సిబ్బందికి తగు సూచనలు తెలిపారు. గ్రామంలోని 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ కంటి పరీక్షలు నిర్వహిస్తున్న సందర్భంలో కంటి లోపం ఎక్కువగా ఉన్నట్లయితే వారిని జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పందుల లక్ష్మీపతి, వార్డు సభ్యులు కక్కెర్ల ఐలయ్య, తాడూరి కవిత-ఉమేష్, పంచాయతీ కార్యదర్శి అనిత, నెల్లికుదురు మండల వైద్యాధికారి వంశీకృష్ణ, హెచ్ఈఓ వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్వైజర్ రవి, ప్రోగ్రాం మెడికల్ ఆఫీసర్ శివకుమార్, ఏఎన్ఎం మాధవి, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, జీపి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మిర్చి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి : టీజీఎస్



నవతెలంగాణ-మహబూబాబాద్

మిర్చి పంట వేసి నష్టపోయిన ప్రతి రైతుకు రెండు లక్షల పరిహారం ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆంగోతి వెంకన్న డిమాండ్ చేశారు. సోమవారం మహబూబాబాద్‌లో జిల్లా కలెక్టర్ శశాంకకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో రైతులు పెట్టుబడులు పెట్టి భారీ ఎత్తున నష్టపోయారని, నష్టపోయిన ప్రతీ రైతుని ప్రభుత్వ అధికారుల ద్వారా సర్వే నిర్వహించి ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతులందరికీ ఆ కుటుంబానికి 15 లక్షలు ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే కలెక్టర్ సర్వే చేయించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆంగోత్ వెంకన్న నాయక్, జిల్లా నాయకులు భూక్యా హరి నాయక్, బానోత్ వెంకన్న నాయక్, మాలోత్ కిషన్ నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ ఆధునీకరణ పనులు వేగవంతం చేయాలి

ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతాయుతంగా వేగవంతంగా చేయాలని ఎమ్మెల్యే భానోత్ శంకర్ నాయక్ ఆదేశించారు. సోమవారం ఆయన ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు పట్టణంలో బొడ్రాయి పండుగ ఉన్నందున దూర ప్రాంతాల నుంచి ప్రజలు వస్తారని వారికి అసౌకర్యం కలగకుండా ఆర్టీసీ బస్టాండ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ డా.రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న తదితరులు ఉన్నారు.

ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం : డీసీపీ సీతారాం

నవతెలంగాణ-నర్మెట్ట

ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం అని సీసీ కెమెరాలు ఏర్పాటు కృషి చేసుకుంటే నేరాలు దొంగతనాలు అరికట్టవచ్చని జనగామ డిసిపి సీతారాం అన్నారు. సోమవారం నర్మెట్ట మండలంలోని మచ్చపహాడ్ సర్పంచ్ శివరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 10 సీసీ కెమెరాలను డిసిపి సీతారాం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేర పరిశోధనలో అత్యాధునిక సాంకేతికతో పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రజలకు శాంతి భద్రతలు కల్పించడానికి పోలీసులు ఆధునిక పద్ధతిలు అనుసరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపి దేవేందర్ రెడ్డి, నర్మెట్ట సీఐ పాటి నాగబాబు, ఎస్సై జానీ పాషా, ఉప సర్పంచ్ కొంపెల్లి రాజు, వార్డు సభ్యులు వెంకటయ్య, సీసీ కెమెరాల దాతలు, గ్రామ యువజన సంఘాలు యువకులు పాల్గొన్నారు.



ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం

నవతెలంగాణ-లింగాలఘనపురం

అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం లింగాలఘనపురం నందు మౌనం పాటించి అమర వీరులకు నివాళులు జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, ఎంపీడీవో మల్లికార్జునలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణి ద్వారా ప్రజలకు సత్వర న్యాయం అందాలి

అధికారులకు కలెక్టర్ ఆదేశం

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు సత్వర సేవలు అందాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి ఆయన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చి దరఖాస్తులు చేసుకున్న ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు అధికారులు కృషి చేయాలని, శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. గ్రీవెన్స్ డే



కార్యక్రమంలో ఏడి సర్వే ల్యాండ్ 3, డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై 1, డిస్టిక్ రూరల్ డెవలప్మెంట్ 4, ఎస్సి వెల్ఫేర్ 5, హ్యాండ్లూమ్ 1, మున్సిపల్ 1, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భూ సేకరణ 1, జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ శాఖకు సంబంధించి 39 కాగా మొత్తం దరఖాస్తులు 55 వచ్చినట్లు కలెక్టర్ వివరించారు. ఆయా దరఖాస్తులను పరిశీలించి వారికి తగిన సూచనలు చేసి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామని, వారు వెంటనే పరిష్కరిస్తారని తెలిపారు. అంతకు ముందు ప్రభుత్వ ఆదేశానుసారం చనిపోయిన స్వతంత్ర సమరయోధుల ఆత్మలకు శాంతి కలగాలని జిల్లా అధికారులతో కలిసి ఆయన రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, డిఆర్డిఏ పిడి రాంరెడ్డి, డిపిఓ వసంత, సిపిఓ ఇస్మాయిల్, వినోద్ కుమార్, డి సి ఓ కిరణ్ కుమార్, డీఎస్ఓ రోజా రాణి, ఎంపీడీసీఎల్ ఎస్సీ వేణుమాధవ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకన్న, మున్సిపల్ కమిషనర్ రజిత, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, కలెక్టరేట్ పరిపాలనాధికారి మనసూర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అదనపు వసూళ్లు విరమించుకోవాలి









నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతు కూలీ సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో సోమవారం ఏసిడి పేరుతో అదనపు విద్యుత్ చార్జీలను వసూలు చేయడాన్ని నిరసిస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన 24 గంటల ఉచిత కరెంటు హామీని తుంగలో తొక్కి గృహ వినియోగదారులపై, సన్నా...సిన్నా కారు మధ్యతరగతి రైతాంగం పై మోయలేని విద్యుత్ పన్నుల భారాన్ని మోపుతూ ఏసీడీ పేరుతో అడ్వాన్స్ చార్జీలను వసూలు చేయుటకు విద్యుత్ సంస్థకు అధికారాలు జారీ చేయడం కెసిఆర్ ప్రభుత్వ ద్వంద నీతికి నిదర్శనమన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలని పెంచి నియంతత్వంగా అమలు చేయాలని పూనుకుంటే ఆ ప్రభుత్వానికి ఏగతి పెట్టిందో కేసీఆర్‌కు తెలియంది కాదు. అందుకనే కరెంటు వినియోగదారులపై అధిక భారాలను వేసే ప్రభుత్వ విధానాలను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 24 గంటల ఉచిత కరెంటును నిరంతరాయంగా సరఫరా చేయాలని, అప్రకటిత కోతలను ఎత్తివేయాలని, రకరకాల ముద్దు పేర్లతో విధించే అదనపు చార్జీలను ఉపసంహరించుకోవాలని అన్నారు. లేని యెడల జరగబోయే పరిణామాలకు కెసిఆర్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు, ఎసిడి ఛార్జీలను ఉపసంహరించుకునేంతవరకు సమరశీల పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం మండల ప్రధాన తోకల వెంకన్న, మెంగు భగవాన్, గండెల పునేష్, స్వర్ణపాక సీతారాములు, షేరు ఉపేందర్, సింగు ఎర్రయ్య, ఎర్రమళ్ళ వెంకన్న, ఏర్ని వెంకటేష్, ఖుషిని వెంకన్న, జక్కుల బాలకృష్ణ, ఇస్లావత్ మంగీలాల్, ఇస్లావత్ రాము, వల్లాల మధు, సిర్ర వెంకన్న పాల్గొన్నారు.

ఏసిడి ఛార్జీలను రద్దు చేయాలి : సాయన్న

తొర్రూరు : రాష్ట్ర వ్యాప్తంగా పెంచిన విద్యుత్ ఛార్జీలతో పాటుగా ముందస్తు వినియోగదారుల డిపాజిట్ (ఏసిడి) ఛార్జీల పేరుతో ప్రజలపై అదనపు భారం మోపుతున్నదని, ఏసిడి ఛార్జీలను రద్దు చేయాలని అఖిలభారత రైతు సంఘం జిల్లా కోశాధికారి ఆలకుంట్ల సాయన్న డిమాండ్ చేశారు. సోమవారం డివిజన్ కమిటీఆధ్వర్యంలో సబ్‌స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధ్య తరగతి ప్రజలపై అదనపు కరెంటుబిల్లు వేయడంవల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఉచిత కరెంటు అని అధికారంలోకి వచ్చిన కేసీఆర్ తీరా గద్దెనెక్కిన తర్వాత ప్రజలపై ఇబ్బడి ముబ్బడిగా కరెంట్ ఛార్జీలు పెంచి ప్రజలను మోసం చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, ఏసిడి ఛార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు ఉడుగుల లింగన్న, కార్యదర్శి జాటోత్ బిక్షపతి, నాయకులు చిర్ర యాకయ్య, ధరావత్ దేవా, బానోత్ సర్వన్, డోనుక ఎల్లయ్య, కొమరయ్య, మైసయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏసిడి ఛార్జీలు రద్దు చేయాలని ఎన్‌డి అందోళన

గార్ల : అదనపు విద్యుత్ ఛార్జీలు రద్దు చేసి, రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇచ్చి అప్రకటిత కోతలను నిలిపివేయాలని ఎఐకేయంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. ఏసిడి ఛార్జీలను రద్దు చేయాలని న్యూడెమోక్రసి, ఏఐకేయంఎస్‌ల ఆధ్వర్యంలో సోమవారం విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేసిఆర్ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు ఉచితంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏసిడి ఛార్జీలను రద్దు చేయని పక్షంలో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. అనంతరం విద్యుత్ అధికారికి వినతిపత్రం అందించారు. ఈ ధర్నాలో ఎం.వీరభద్రం, సిహెచ్.గణేష్, ఎం.మాన్య, టి.లక్ష్మి నర్సు, భద్రజీ, వెంకటేశ్వర్లు, మంగన్న, సర్వన్న, చందు తదితరులు పాల్గొన్నారు.

ఏసిడి చార్జీలపై జనం గగ్గోలు

దంతాలపల్లి : రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ వినియోగదారులపై ఏసిడి పేరుతో వేస్తున్న అదనపు భారాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి ఆలకుంట్ల సాయిలు డిమాండ్ చేశారు. తొర్రూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం దంతాలపల్లి సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షులు ఊడుగుల లింగన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మహబూబాబాద్ జిల్లా కోశాధికారి ఆలకుంట్ల సాయిలు మాట్లాడుతూ ప్రజలపై అదనపు కరెంటు బిల్లులు వేయడం వలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు చిర్ర యాకయ్య, జాటోత్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



నియంతృత్వ పాలన అంతం చేయాలి

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్

నవతెలంగాణ-చిన్నగూడూరు

నియంతత్వ పరిపాలన చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అంతం చేయాలని డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, మండల పార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన జోడు యాత్ర ముగింపు సందర్భంగా సంఘీభావం తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ పాలనలో దేశంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు జోడోయాత్ర చేపట్టారన్నారు. 150 రోజులు, 12 రాష్ట్రాలను కలుపుకుంటూ సుమారుగా 3570 కిలోమీటర్ల పాద యాత్ర సాగిందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కాంగ్రెస్ శ్రేణులు సైనికుల పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సుధగాని నగేష్, మండల సమన్వయ కమిటీ సభ్యులు రాజేందర్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆదం, బీసీ సెల్ మండల అధ్యక్షులు రాసమల్ల వెంకన్న, మండల నాయకులు కిరణ్, సుధాకర్, మోహన్, యాకన్న, వెంకన్న, ఉప్పలయ్య, జీవన్, నంద్యా కృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమ పాలన సాధ్యం

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మేకల నరేందర్, కోళ్ల రవి గౌడ్

నవతెలంగాణ-రఘునాథపల్లి

గడపగడపకు రాహుల్ గాంధీ పాదయాత్ర సందేశం తెలియజేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల నరేందర్, కోళ్ల రవి గౌడ్ అన్నారు. సోమవారం కంచనపల్లి చర్చితో పాటు వివిధ గ్రామాల దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ సుదీర్ఘ పాదయాత్ర విజయవంతం కావడంతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బిజెపి, టీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలను మభ్యపెడుతూ చేస్తున్న మోసాలను రాహుల్ గాంధీ సందేశాన్ని కరపత్ర రూపంలో గడపగడపకు తెలియజేశామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని రక్షించుకునే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని వారు అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన పట్టు ఉందన్నారు. గ్రామ గ్రామాన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కవాటి భాస్కర్ యాదవ్, గోపి, కొమురవెల్లి యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





కురవిలో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-కురవి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం సోమవారం కురవి మండలం బిబి నాయక్ తండా గ్రామ పంచాయితిలో కురవి మండల జడ్పిటిసి బండి వెంకటరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆ తర్వాత గిరిజన, శిశు సంక్షేమ శాఖ మంత్రిసత్యవతి రాథోడ్ సహాయంతో పూసల తండా నుండి మాలోత్ తండా, బోడ తండా నుండి బీబీ నాయక్ తండ స్మశాన వాటిక వరకు ఏర్పాటు చేసిన విధి లైట్లను ఆయన స్విచ్ ఆన్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోడ శ్రీను, ఎంపీటీసీ అడిదేల దేవేందర్, చంధ్య తండా సర్పంచ్ పద్మ నెహ్రూ, బంగారి గూడెం సర్పంచ్ జీవన్, ఎస్.కె. జానీ ఉప సర్పంచ్ బుజ్జి, కురవి తహసిల్దార్ ఇమ్మనియల్, ఎంపీడీవో సరస్వతి, డాక్టర్ మౌనిక, స్వాతి, డిఈఓ సంధ్యారాణి, శైలజ, ఏఎన్ఎం భాగ్యమ్మ, శ్వేత ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

రిజర్వాయర్ శిఖం పాస్‌బుక్‌లను రద్దుపర్చాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

రిజర్వాయర్ శిఖం పాసు బుక్కులను రద్దుపర్చాల మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మునిగెల రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ పూల్ సింగ్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వేనెంబర్ 900 లో గల 8ఎకరాల 14గుంటలు, ఇందులో 4ఎకరాల 21గుంటల భూమి గతంలోనే రిజర్వాయర్ భూ సేకరణలో పోగా, మర్కాల సరస్వతి, క్రిష్ణారెడ్డి రిజర్వాయర్ నిర్మాణంలో పోయిన భూమికి నష్టపరిహారం పొందినా, కొత్తగా ఎకరం 14గుంటల భూమికి కొత్తగా పాస్ బుక్కులు సృష్టించి, ఆక్రమించుకున్నారు. అలాగే కోడంసుధారాణి, దామోదర్ 4 ఎకరాల 19 గుంటల భూమిని అక్రమంగా పొందారని ఆరోపించారు. 3ఎకరాల 32 గుంటలు మాత్రమే ఉండాల్సి వస్తుంది. కానీ ధరణిలో 5ఎకరాల 33గుంటలు వస్తుందని, సదరు భూమిపై రైతు బంధు కూడా అనుభవిస్తున్నారన్నారు. ఇదీగాక అక్రమంగా అమ్మిన భూమిలో అక్రమమట్టి త్రవ్వకాలు చేస్తున్నారని, తక్షణమే అధికారులు స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.





నీటి సమస్య తలెత్తకుండా చూస్తాం

మున్సిపల్ కమిషనర్ సింగారాపు కుమార్

నవతెలంగాణ-తొర్రూరు

పురపాలక సంఘం పరిధిలో నీటి సమస్య తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని 16వ, 9వ వార్డు నందు గత కొద్ది రోజులుగా నీటి సమస్య ఉన్నదని వస్తున్న ఫిర్యాదు మేరకు వాటర్ మెన్స్, వార్డుసభ్యులతో పరిశీలించి పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వచ్చే ఏప్రిల్, మే, జూన్ నెలలో వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పురపాలిక పరిధిలో నీటి ఎద్దడి సమస్య లేకుండా రానున్న మూడు నెలల్లో వార్డుల వారీగా ప్రణాళిక రూపొందించుకుని త్రాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో లీకేజీ అవుతున్న తాగునీటి పైపులైన్లను గుర్తించడం, వాటికి తక్షణమే మరమ్మతులు చేయడంతో పాటు వాల్వ్ ద్వారా నీటి వృథాను అరికట్టేందుకు కృషిచేస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి ఒక నల్ల మాత్రమే ఉండాలని, కొందరు నల్లా వస్తున్నప్పుడు డైరెక్ట్ మోటర్ పెడుతున్నారని కార్యాలయం దృష్టికి వచ్చినందున అలాంటి వారిపై జరిమానాలు విధించబడతాయని కమిషనర్ కుమార్ హెచ్చరించారు. వేసవిలో నీటిని పొదుపుగా వాడుకోగలిగితే ప్రజలు నీటి కష్టాలకు దూరంగాఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, కౌన్సిలర్లు కొలుపుల శంకర్, వాటర్ మెన్స్ పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయి

జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య



నవతెలంగాణ-బయ్యారం

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య అన్నారు. సోమవారం మండలంలోని జగ్గుతండా గ్రామంచాయతీ నందు నిర్వహించు ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల స్థాయి (కోరం కనకయ్య ప్రీమియర్ లీగ్) క్రికెట్ పోటీల ప్రారంభోత్సవానికి కనకయ్య ముఖ్య అతిథిగా హాజరై, క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, ఆటలో గెలుపోటములు సహజం అని, స్నేహ భావంతో క్రీడలు నిర్వహించుకోవాలని సూచించారు. మొట్ట మొదటిగా పోటీలో ఉన్న బయ్యారం-ముత్యాలమ్మ గూడెం జట్ల మధ్య జరుగు మ్యాచ్‌ను టాస్ వేసి ప్రారంభించి ఇరుజట్ల క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు రెంటాల బుచ్చిరెడ్డి, నాయకులు రాసమల్ల నాగేశ్వరరావు, పోలెబోయిన వెంకటేశ్వర్లు, నంధగిరి భద్రయ్య, పగడాల శ్రీను, సంకు సత్తిరెడ్డి, వన్నం రామారావు, కోల్ల మన్మధరావు, గుగులోత్ మంగిలాల్, బొగ్గరపు నాగేశ్వరరావు, గంగవత్ గోపాల్, చాట్ల వెంకన్న, కమల్, నద్దునూరి లింగయ్య, బోయిన లింగయ్య, బిమనపల్లి యాదగిరి, ఏపే శ్రీరాములు, మండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ కిట్ల పంపిణీ...

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ సారథ్యంలో మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య చేతుల మీదుగా సోమవారం మండల పరిధిలోని కొత్తపేట, నామలపాడు యూత్ సభ్యులకీ సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు పోలెబోయిన వెంకటేశ్వర్లు అధ్యక్షతన వాలీబాల్ కిట్స్ అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో కొత్తపేట నామలపాడు యూత్ సభ్యులు ధనసరి వీరభద్రం, చింత భార్గవ్, దారం సాంబశివరావు, మిస్ రాజేష్, పసుపులేటి సతీష్, పోలూరి జీవన్, గోగ్గల లవ్ కుమార్, సర్ప చిరంజీవి పాల్గొన్నారు.

అరిగోస దీక్షకు తరలిన అనాథలు



నవతెలంగాణ-లింగాలఘనపురం

హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే అనాథ పిల్లల అరిగోసదీక్షకు సోమవారం మండలంలోని అనాథలు తరలి వెళ్లడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెస్ఎఫ్ జాతీయ కార్యదర్శి ఉపేందర్ ఎమ్మార్పీఎస్ నాయకులు రవీందర్ మాట్లాడుతూ అనాథ పిల్లలందరినీ రాష్ట్ర బిడ్డలుగా గుర్తించి సంరక్షణ బాధ్యతతో ప్రభుత్వమే తల్లిదండ్రుల పాత్ర పోషిస్తుందని చెప్పి ఇచ్చిన హామీలకు కట్టుబడకుండా అనాథ పిల్లలను విస్మరించడం ద్రోహం చేయడమేనని మండిపడ్డారు. అనాథ పిల్లలు అదేర్యపడొద్దని మీకుఅండగా మేము ఉంటామని తెలిపారు. అనాథ పిల్లల అభ్యున్నతి కోసం ఉద్యమిస్తామని తక్షణమే ప్రభుత్వం స్పందించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వం మీద ప్రత్యక్ష ఉద్యమానికి సిద్ధపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనాథలు సంధ్య, శ్రావణి, ఉమేష్, ఉదయ్, మహేందర్, విజయ్, అఖిల, స్వప్న, దివ్య, వాణి, ప్రసాద్, శేఖర్, కరుణాకర్, బాబు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కళా బృందంచే ప్రజలకు అవగాహన



నవతెలంగాణ-దేవరుప్పుల

దేవరుప్పుల గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం రాత్రి వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆదేశాల మేరకు గ్రామ ప్రజలకు సాంఘిక దురాచారాలపై పోలీస్ కళాబృందం వారు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై ఎం.రమేష్ నాయక్ మాట్లాడుతూ సాంఘీక దురాచారాలు, ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలు, ఆత్మహత్యల నివారణతోపాటు మహిళలు వివిధ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గ్రామీణ ప్రజలు మారుతున్న సమాజానికి అనుగుణంగా మార్పు చెందాలని, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ఆవశ్యతను తదితర అంశాలపై కళాబృందం సభ్యులు తమ ఆటపాటల ద్వారా చైతన్యం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళా బృందంసభ్యులు, ఉప సర్పంచ్ తోటకూర దశరథ, బీఆర్ఎస్ నాయకులు తోటకూరి కిష్టయ్య, ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మినీ మేడారం జాతరను విజయవంతం చేయాలి

అగ్రంపహాడ్‌కు రెండు లక్షల మంది భక్తులు రాక

భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాం



నవతెలంగాణ-ఆత్మకూర్
పెద్ద మేడారం తరహాలో ఆత్మకూర్ మండలం అగ్రంపహాడ్ మినీ మేడారం జాతరను విజయవంతం చేయాలని జాతర చైర్మన్ గుండబోయిన రాజన్న, ఎండోమెంట్ అధికారి గొల్లపల్లి శేషగిరి అన్నారు. సోమవారం ఆత్మకూర్ మండలం అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ జాతరలో దేవతలకు జాతర కమిటీ,ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కలిసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మేడారం జాతరకు వెళ్లే భక్తులందరూ ముందస్తుగా అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ దేవతలను దర్శించుకున్న భక్తులు అనంతరం మేడారం జాతరకు వెళ్తారని నమ్ముతారనే ప్రగాఢ విశ్వాసం ఉందన్నారు.ఫిబ్రవరి 1 నుంచి ఐదో తేదీ వరకు జాతర అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు. జాతరకు రెండు లక్షల మందికి పైగా భక్తులు వస్తారని ఎండోమెంట్ అధికారులు, జాతర కమిటీ పేర్కొన్నారు. జాతరలో విద్యుత్ సౌకర్యం నీటి సౌకర్యం, వైద్య సదుపాయాలను, ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వారం రోజు నుంచే భక్తులు అమ్మవార్లను దర్శించుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, జెడ్పీటిసి కక్కర్ల రాధిక రాజు,మాజీ జాతర చైర్మన్ శీలం సాంబయ్య, పెద్దాపురం అక్కంపేట గ్రామాల సర్పంచులు మాదాసి అన్నపూర్ణ రాజు,విజయ-హాంసల్ రెడ్డి,ఎంపీటీసీ బొమ్మగాని భాగ్య రవి,సావురే కమల రాజేశ్వరరావు,జాతర డైరెక్టర్లు కడుదల రవి,పూజారి రామన్న,రాయరాకుల శంకర్,గుమ్మడి మల్లయ్య,పెండ్లి రాజు, సునీత, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వేముల నవీన్, దామెర బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గండు రామకృష్ణ, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజ్ కుమారస్వామి, సమ్మక్క-సారలమ్మ పూజారులు గోనెల సారంగపాణి, గోనెల వెంకటేశ్వర్లు, గొల్లపల్లి సాంబశివరావు, బిఆర్ఎస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి మాదాసి రాజయ్య, జాతర క్లర్క్ గోపు శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

హనుమకొండలో శ్రీకర్ హాస్పిటల్స్ సేవలు ప్రారంభం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా
హనంకొండ నగరంలో శ్రీకర్ హాస్పిటల్స్ సేవలు అందుబాటులోకి వచ్చాయని జనగామ జెడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. హనుమకొండ బస్టాండ్ రోడ్డు ఏర్పాటు చేసిన శ్రీకర క్లినిక్, ఫిజియోథెరఫీని శ్రీకర హాస్పిటల్స్ చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ అఖిల్ దాడితో కలిసి జనగామ జిల్లా జెడ్పీ చైర్మన్. పాగాల సంపత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంపత్‌రెడ్డి మాట్లాడుతూ మోకీలు మార్పిడిలో దేశంలోనే అగ్రగామిగా ఉన్న శ్రీకర హాస్పిటల్స్ సేవలు ఉమ్మడి వరంగల్ జిల్లా వాసులకు అందుబాటులో ఉండేల, కషే శేషరన్నరు హైదరాబాద్ వెళ్ళాల్సిన అవసరం లేకుండా హనుమకొండలో పొందే అవకాశాన్ని కల్పించిన్నారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శ్రీకర హాస్పిటల్స్ చైర్మన్, ప్రముఖ రోబోటిక్ కీలు మార్పిడి, ఆర్థరోస్కోపి శస్త్ర చికిత్స నిపుణుడు డాక్టర్ అఖిల్ దాడి మాట్లాడుతూ. హైదరాబాద్ శ్రీకర హాస్పిటల్స్ వచ్చే వారిలో ఉమ్మడి వరంగల్ జిల్లా వాసులే అధికమన్నారు. ఈక్రమంలో ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి అంతదూరం రాకుండా ఉండేందుకు హనుమకొండలో మీ ముంగిటు శ్రీకర హాస్పిటల్స్ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. హైదరాబాద్ నుంచి ప్రతి రోజు ప్రత్యేక వైద్య నిపుణులు వస్తారని వివరించారు. మోకాళ్ళ నొప్పులు, ఇతర ఆర్థోపెడిక్, న్యూరో, యూరాలజీతో పాటు ఇతర వైద్య సేవలు హనుమకొండలో అందుబాటులోకి వచ్చాయని వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకర హాస్పిటల్స్ సీఈఓ అనిల్ మాదాటి, మోకీల్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ ఈశ్వర్ పటేల్, డాక్టర్ రాజేష్ కొమురెల్లి, నిర్వాహకులు కొల్ల శరత్ చంద్ర, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి




నవతెలంగాణ-నల్లబెల్లి
మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ మేనేజర్ శ్యామ్ రైతులు బ్యాంకు రుణ సదుపాయాలను సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. యూనియన్ బ్యాంక్ అందించే సరికొత్త రుణ సదుపాయం యూనియన్ గోల్డ్ పేరుతో రూపాయలు కోటి వరకు రుణం పొందే అవకాశాన్ని యూనియన్ బ్యాంక్ కల్పిస్తుందని, వ్యవసాయ అవసరాల కోసం రూ.5 లక్షల వరకు 69 పైసల వడ్డీకే భూమి పత్రాలు లేకుండానే డిక్లరేషన్ పై రుణాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రంజిత్ కుమార్, క్యాషియర్ రామకృష్ణ, రేష్మ, రాజు, బ్యాంకు ఖాతాదారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వెంటనే నివాస స్థలాలు ఇవ్వాలి



నవతెలంగాణ-ఎల్కతుర్తి
నిరుపేదలకు నివాస స్థలాలు వెంటనే ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కార్య బిక్షపతి అన్నారు. మండలంలోని సూరారం గ్రామ శివారులోని 556 సర్వే నంబర్లు నిరుపేదలు 2వేల మంది గుడిసెలు వేసుకొని నేటికీ 73 రోజులు అయినది.కానీ ప్రభుత్వం స్పందించడం లేదని సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి రాములు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిరుపేదలైన గుడిసెవాసులకు ప్రభుత్వం ప్రకటించిన డబుల్ బెడ్‌రూమ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేసిన ఆర్టికల్ ప్రకారంగా 57 58 జీవోల ప్రకారం గా పేదలకు కేటాయిస్తూ రూ.5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూ పోరాట కమిటీ కన్వీనర్ కర్రె లక్ష్మణ్ ,సిపిఐ జిల్లాసం సభ్యు మర్రి శ్రీనివాస్, మండల సహాయ కార్యదర్శి రాజకుమార్ ,మండల కార్యవర్గ సభ్యులు తండముండయ్య, భాస్కర్ రెడ్డి, తిరుమల, గడ్డం లలిత, చంద్రమౌళి, సూర మొగిలి, అంబాల స్వామి, మోహన్ రెడ్డి, మర్రి విజయ్, గడ్డం లావణ్య ,భూలక్ష్మి, నీరజ, శ్రీమతి, మాట్ల చిరంజీవి, తాళ్లపల్లి సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన డిఆర్డీఏ బృందం



నవతెలంగాణ-నడికూడ
మండల కేంద్రంలోని హైస్కూల్, అంగన్వాడీ స్కూళ్లలో మధ్యాన భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు అందించే భోజనాన్ని తనిఖీ చేసిన డిఆర్డీఏ బృందం, అలాగే భోజన ఏర్పాట్ల గురించి తగు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో డిఆర్డీఏ కె.శ్రీనివాస్ రెడ్డి, డిటి కె. మహేశ్వర్‌రెడ్డి, రిటైర్డ్ ఏవో డిఆర్డీఏ వి.సత్యనారాయణ, నడికూడ సర్పంచ్ ఊర రవీందర్ రావు, ఎంపిడివో రాజేంద్రప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్టాభి, ఈసీ రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

నవతెలంగాణ- కాశిబుగ్గ
మరి కొద్ది రోజుల్లో 10వ తరగతి పరీక్షలు ఉన్నందున విద్యార్థులు బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని మనబడి మన బాధ్యత వర్ధన్నపేట నియోజకవర్గ కన్వీనర్ దోమ కుమార్ పిలుపునిచ్చారు. ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని సుందరయ్య నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థుల అల్పాహారం కోసం ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ తరపున ఆదివారం ఆర్థిక సహాయాన్ని అందించారు.

ఈకార్యక్రమంలో విద్య కమిటీ చైర్మన్ కొంగర సుదర్శన్, ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేతిరి రాజశేఖర్, టిఆర్ఎస్ నాయకులు రంగరాజ విజయ, అంకేశ్వరపు సతీష్, పున్నం ప్రభాకర్, హెచ్‌ఎం వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కారమయ్యేదెన్నడో



- ప్రజల వినతులకు స్పందించని అధికారులు
- కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న ప్రజలు

నవతెలంగాణ-వరంగల్
మహానగర పరిధిలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు వినతి పత్రాలు అందజేసినప్పటికీ అధికారులు స్పందించడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు డివిజన్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని, స్మశానవాటికలు అభివృద్ధి చేయాలని రోడ్లు ప్రభుత్వ భూములు చెరువులు కుంటలు అక్రమనలు గురవుతున్నాయనిఅధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ అధికారులు కనీసం కన్నెత్తిని చూడడం లేదని పలువురు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. కమిషనర్ దృష్టికి తీసుకువెళ్తే సంబంధిత అధికారిని పిలిచి ఆ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కమిషనర్ అధికారులకు సూచించినప్పటికీ కమిషనర్ మాటను కూడా పెడచెవిన పెడుతున్నారని కొంతమంది నుండి విమర్శలు వినవస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు ప్రజా సమస్యపై పరిష్కరించే దిశగా కమిషనర్ ప్రత్యేక చొరవ తీసుకుంటేనే ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని పలువురు అనుకుంటున్నారు.

ప్రజావాణికి 65 ఫిర్యాదులు

సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమీషనర్ ప్రావీణ్య,వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 65 ఫిర్యాదులు రాగా, విభాగాలవారిగా ఫిర్యాదుల వివరాలు ఇంజనీరింగ్ విభాగం 20, టౌన్ ప్లానింగ్ విభాగం 31 , పన్నుల విభాగం 7, ప్రజారోగ్య శానిటేషన్ విభాగం 4, నీటి సరఫరా విభాగం 3 వచ్చినట్లు తెలిపారు.

ప్రజావాణికి వచ్చిన కొన్ని వినతులు

బెస్తం చెరువు, భద్రకాళి చెరువు పరిసర ప్రాంతాల్లో చిన్న వడ్డేపల్లి చెరువులు, ప్రభుత్వ భూములను కొంతమంది అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు ఆక్రమించుకుంటున్నారని, వెంటనే పరిరక్షించాలని పదిసార్లు ప్రజావాణికి వినతి పత్రాలు అందజేసి నప్పటికీ ఆ సమస్యలు ఇంతవరకు పరిష్కారం కావటం లేదని చెరువుల పరిరక్షణ మండలి చైర్మన్ పెరుమళ్ళ లక్ష్మణ్ అంటున్నారు. అదేవిధంగా 14వ డివిజన్ స్మశాన వాటిక అభివృద్ధి చేయాలని కాలనీ ప్రజలు సంవత్సరం నుండి అధికారుల చుట్టూ తిరిగిన స్మశాన వాటిక అభివద్ధి పనులు పూర్తి చేయడానికి సంబంధిత కొంతమంది అధికారులు జాప్యం చేస్తున్నారని కాలనీవాసులు అనుకుంటున్నారు. 28వ డివిజన్‌లో లాల్బి దొడ్డి పాత బీట్ బజార్ వరంగల్ చౌరస్తా లో గుండ రాంప్రసాద్ రూల్స్ వ్యతిరేకంగా భవన నిర్మాణం చేయడం వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని కాలనీవాసులు వినతి పత్రం అందజేశారు.

27వ డివిజన్ డ్రైనేజీతో ప్రమాదం

27వ డివిజన్ అబ్బని కుంటలో డ్రైనేజీ నిర్మాణ పనులు జాప్యం కావడంతో పలువురు ప్రమాదాలకు గురవుతున్నారని, ఇప్పటికైనా డ్రైనేజీ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని వినతి పత్రం అందజేశారు. 29వ డివిజన్ చర్చ్ ముందు సీ సీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం పనులు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు సింగారబాబు వినతి పత్రం అందజేశారు. హనుమకొండ పెద్దమ్మ గడ్డ 3,4 డివిజన్ లో ఎస్సారెస్పీ కెనాల్ నీరు రోడ్డుపై ప్రవహిస్తున్నందువలన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రవీందర్ యాదవ్, ఎస్ఈ కృష్ణ రావు, సిఎంహెచ్ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్, సిటీ ప్లానర్ వెంకన్న, డిప్యూటీ కమీషనర్లు అనిసూర్ రషీద్, జోనా, శ్రీనివాస్‌రెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రుల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేతలు

కేసీఆర్ నాయకత్వం దేశానికి ఎంతో అవసరం మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు



నవతెలంగాణ-ఆత్మకూర్(గీసుగొండ)
సీఎం కేసీఆర్ నాయకత్వం దేశానికి ఎంతో అవసరమనికి రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రిహరీశ్‌రావు అన్నారు. పరకాల నియోజకవర్గంలోని గీసుగొండ మండలం రాంపూర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ (వైస్ ఎంపీపీ), సర్పంచ్, మాజీ సర్పంచ్‌తో పాటు పలువురు నాయకులు సోమవారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మంత్రులు తన్నీరు హరీశ్‌రావు,ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ తెలంగాణ కోసం అలుపెరుగని పోరాటం చేసి కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి, దేశంలోనే ప్రథమస్థానంలోనిలిపారని కొనియాడారు. సీఎం కేసీఆర్ విధివిధానాలకు ఆకర్షితులమై తాము బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు నాయకులు పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో గీసుకొండ వైస్ ఎంపీపీ రడం శ్రావ్య భరత్, రాంపూర్‌సర్పంచ్ గాజర్ల గోపి, మచ్చాపూర్ మాజీ సర్పంచ్ నమిండ్ల మానస, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొలబోయినగోవర్ధన్, పొలబోయిన శ్రీనివాస్, కందికొండ రాజు, ఇట్టారిగురువయ్య యూత్ లీడర్లు పొలెబోయిన సంపత్, గాజర్ల రంజిత్, పేర్ల శ్రవణ్, మందఅనిల్, పులినాగేశ్, దండబోయిన సుమన్, పొలెబోయిన రాము తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రావణ్ కుమార్, గీసుగొండ మండల అధ్యక్షులు వీరగోని రాజకుమార్,జెడ్పీటీసి పోలీస్ ధర్మారావు, పుండ్రు జైపాల్ రెడ్డి,జూలూరి లెనిన్,యాత్ర బాలకృష్ణ, రౌతు యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

గురిజాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రూ.2.50 కోట్లు మంజూరు

కేసీఆర్ పల్లె నిద్ర ఫలితంగా గ్రామాభివృద్ధికి అధిక ప్రాధాన్యత



నవతెలంగాణ-నర్సంపేట
గురిజాల జెడ్పీ సెకండరీ ఉన్నత పాఠశాలలో మౌళిక సౌకర్యాలను మెరుగుపర్చడానికి ప్రభుత్వం రూ.2.50 కోట్ల నిధులను మంజూరు చేసిందని బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు చిన్నపెల్లి నర్సింగం తెలిపారు. నాడు ఉద్యమ నాయకుడిగా గురిజాల గ్రామంలో పల్లె నిద్ర చేసిన సీఎం కేసీఆర్ హామీ మేరకు నేడు గ్రామాభివృద్ధికి అధిక ప్రాధన్యత చేకూరిందన్నారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గ్రామాభివృద్ధి కోసం అధిక నిధులను కేటాయించారన్నారు. ఈ మేరకు జెడ్పీ పాఠశాలలో మౌళిక సౌకర్యాలు కల్పించడానికి అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, వంటశాల, త్రాగు నీటి సౌకర్యం, ప్రహరిగోడ, మరమ్మత్తు పనులకు నిధులను మంజూరు చేశారని చెప్పారు.

రూ.ఒక కోటి నిధులతో 8 అదనపు గదుల నిర్మాణానికి టెండర్‌లు పూర్తి కానుందని త్వరలో ఇట్టి పనులు ప్రారంభం కాబోతున్నాయన్నారు. ఇతర గ్రామాభివృద్ధి పనులు వివిధ దశలలో పురోభివృద్ధిలో కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రత్యేకంగా గురిజాల గ్రామాభివృద్ధి కోసం అధిక నిధుల కేటాయింపు చేయడం పట్ల సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ఈ సందర్భంగా నర్సింగం కృతజ్ఞతలు చెప్పారు. గ్రామాభివృద్ధికి మద్దతుగా రాజకీయాలకు అతీతంగా స్వాగతించాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామ స్వరాజ్యం దిశగా ప్రభుత్వాలు కృషి చేయాలి







నవతెలంగాణ-నర్సంపేట
మహాత్మా గాంధీ అనుసరించిన అహింసా మార్గం అనిర్వచనీయమని మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం గాంధీ 75వ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మునిగాల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ అహింసా మార్గం ద్వారానే దేశ స్వాతంత్ర్యం సాధ్యపడిందన్నారు. గాంధీ మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ క్లస్టర్ ఇన్చార్జి గుంటి కిషన్, వార్డు కౌన్సిలర్ మినుముల రాజు, జుర్రు రాజు యాదవ్, ఎండీ.పాషా, కోఆప్షన్ సభ్యులు కొంకీస జ్ఞాన్ సాగర్, యాకూబ్ పాషా, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు గోనే యువరాజు, మండల శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయసంస్థ డైరెక్టర్ పుట్టపాక కుమారస్వామి, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ పట్టణాధ్యక్షులు కొమ్ము కర్ణాకర్, బీఆర్ఎస్ నాయకులు అప్పాల సుదర్శన్, రాయరాకుల సారంగం, బానాల రాంబాబు, నాయిని వేణు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం దిశగా పనిచేసినప్పుడే గాంధీజీకి నిజమైన నివాళులు అర్పించిన వారవుతామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని గాంధీచౌక్‌లో మహాత్మాగాంధీ వర్ధంతి పురస్కరించుకొని సోమవారం ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్వాతంత్ర సాధన కోసం శాంతియుతంగా, అహింసామార్గంలో పోరాటం చేసి భారతమాతకు విముక్తి సాధించిన మహోన్నత యోధుడని కొనియాడారు. బ్రిటన్ లో న్యాయవాద వత్తి చేపట్టి, జాతి వివక్షను ప్రత్యక్షంగా అనుభవించి, స్వదేశం తిరిగి వచ్చాక పోరాడిన గొప్ప మహాయోధుడని అన్నారు. సహాయ నిరాకరణ, క్విట్ ఇండియా ఉద్యమం ద్వారా బ్రిటిష్ ప్రభుత్వాన్ని తరిమికొట్టిన గొప్పవీరుడని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నాయకులు చింతల భాస్కర్, నిమ్మల రమేష్, రవిపాల్, మార్కండేయ, రఫీ, రాజు, కట్టయ్య, సమ్మయ్య, శ్రీను పాల్గొన్నారు.

మట్టెవాడ : మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా 27వ డివిజన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పోలేపాక విశాల్ బాబు ఆధ్వర్యంలో వరంగల్ స్టేషన్ రోడ్డు లో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ స్వతంత్రం కోసం శాంతియుతంగా పోరాడి గెలిచిన స్వర్గీయ మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. గాంధీని చంపిన గాడ్సే పేరు మీద సినిమా తీయడం దారుణమైన చర్యని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ గాడ్సే సినిమాను రిలీజ్ చేయద్దని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుచన రవీందర్ ,సందెల లాజర్ ,యువజన కాంగ్రెస్ వరంగల్ తూర్పు ఉపాధ్యక్షులు ఎర్రం కమల్, యాట వీర ప్రతాప్, చెరుకు సందీప్ ,గొర్రె అనిల్, కట్కూరి అన్వేష్, ఎర్రం మణిదీప్ ,గద్దల కార్తీక్, మహిళా కాంగ్రెస్ నాయకులు గూడ శారద ,దేవసాని కీర్తి, కర్నాటి, సురేఖ, పోలేపాక ,భావన తదితరులు పాల్గొన్నారు.

బర్రెలకున్న విలువ బీసీకు లేదా : బీఎస్పీ



నవతెలంగాణ-కాశిబుగ్గ
తెలంగాణ రాష్ట్రంలో గొర్రెలకు బర్రెలకు ఉన్న విలువ బీసీలకు లేదని బీఎస్పీ వరంగల్ తూర్పు నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు సోమ లక్ష్మీ అన్నారు. బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం బిఎస్పి సమావేశాన్ని నగరంలోని రంగాశాయిపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా సోమలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో గొర్రె బర్రెలు లెక్కలు ఉన్నాయి కానీ బీసీ జనాభాకు సరైన లెక్కలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు 27శాతం ఉన్న రిజర్వేషన్లు 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు క్రీడల ప్రసాద్ బీసీ స్టడీ సర్కిల్ ఫౌండర్ బి ఎల్ ఎఫ్ పటేల్ నరేందర్, బీసీ స్టడీ ఫోరం వ్యవస్థాపకులు సింగారపు అరుణ, బీఎస్పీ వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షులు మందశ్యామ్, శనిగారపు రాజు, నాయకులు కొల్లూరి రజిత, పద్మ, మల్లికార్జున్, రమేష, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి



నవతెలంగాణ-ఐనవోలు
కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమస్యలు, వివిధ గ్రామాల లోని ప్రజా సమస్యలు తెలుసుకొని వారి సమస్యలు తీర్చే విధంగా ప్రణాళికలు రచించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను పట్టించుకున్న నాథుడులేడు అన్నారు. ధరణి పోర్టల్ అనే కొత్త రకం భూదోపిడికి తెరలేపి సన్నా, చిన్నకారు, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు భూ సమస్యలు సష్టించి ప్రజా సమస్యలు గాలికి వదిలేశారు. అధికార పార్టీకి తగిన గుణపాఠం చెప్పే విధంగా ప్రజలంతా ఒక్కటై పేద ప్రజల కష్టాలు నెరవేర్చే కాంగ్రెస్ పార్టీని ఆదరించి,గెలిపించాలని పిలుపునివ్వడం జరిగింది. మండలంలోని వనమాల కనపర్తి, ముల్కలగూడెం, నరసింహుల గూడెంలో 60 మంది ఓటర్లకు ఒకబూత్ ఇన్చార్జిని నియమించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రూపురెడ్డి సాయిరెడ్డి, జెడ్పీటిసి కాంటెస్ట్ అభ్యర్థి పోలేపల్లి బుచ్చిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కూస చిరంజీవి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మేటే చిరంజీవి, గ్రామ పార్టీ అధ్యక్షులు మనపాటి రాజు, గౌరవ అధ్యక్షులు రిపీక ఎల్ల స్వామి, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఇలా సారపు రాజు, మీర్ మమ్మద్, గడ్డం సాయిబాబ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదువుకోవాలి



నవతెలంగాణ-శాయంపేట
విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్ అన్నారు. మండలంలోని మైలారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం గ్రామానికి చెందిన బయోజెమ్ ఫెస్టిసైడ్స్ కరీంనగర్ జిల్లా సేల్స్ ఆఫీసర్ బత్తిని తిరుపతి చేపట్టగా, ముఖ్యఅతిథిగా సర్పంచ్ పాల్గొని పంపిణీ చేశారు. పుట్టిన గ్రామానికి ఏదో చేయాలనే తలంపుతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నుల పంపిణీ చేస్తున్న తిరుపతిని అభినందించారు. ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని దాతలు ముందుకు రావాలని ఆకాంక్షించారు. అనంతరం తిరుపతి గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న ఆరుగురు మల్టీ పర్పస్ వర్కర్లకు గ్లౌజులు, టీషర్ట్స్, టవల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, ఎంపిటిసి గడిపే విజయవిజయ్‌కుమార్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ దూదిపాల రాజిరెడ్డి, హెచ్ఎం లక్ష్మణ్, ఉపాధ్యాయ బందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-శాయంపేట
మండలంలోని పత్తిపాకలో చేపడుతున్న సిసి రోడ్డు పనులను సోమవారం సర్పంచ్ రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గండ్రజ్యోతి హయాంలోనే అభివృద్ధి పనులు జరుగుతు న్నాయని గ్రామంలో సీసీ రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణం, స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్, పల్లెప్రకృతి వనం, అనేక అభివద్ధి పనులు చేసినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో మరింత అభివద్ధి పనులు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పోతుగంటి సరోజన మల్లయ్య, మాజీ సర్పంచ్ దుబాసి కష్ణమూర్తి, బిఆర్ఎస్ నాయకులు పసుల ప్రవీణ్, గంటా శ్యాం సుందర్‌రెడ్డి, ఐలయ్య, చేరాలు, సాంబయ్య, రవీందర్, యూత్ నాయకులు పెండల కిరణ్, పోతుగంటి సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-రాయపర్తి
మండల కేంద్రంలోని యాదవ కాలనీకి చెందిన చందు ఉప్పలయ్య ఇటీవల అనారోగ్య సమస్యతో మృతి చెందగా సోమవారం గ్రామ సర్పంచ్ గారెనర్సయ్య బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉండే వ్యక్తి అకాలం మరణం చెందడం బాధాకరం అన్నారు. ఉప్పలయ్య కుటుంబానికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. కుటుంబానికి తగినంత సహాయం అందజేయడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఆయనతోపాటు యాదవ సంఘం నాయకులు కసి ర బోయిన రాజుయాదవ్, ప్రభుత్వ పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కుమారస్వామి, సారమ్మ, రాంబాబు, సోమయ్య, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

నవతెలంగాణ-ఆత్మకూర్(గీసుగొండ)
గత 8 సంవత్సరాలుగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దళితులకు ప్రతి ఒక్కరికి దళితబంధు రైతులకు ఒకేసారి రుణమాఫీ వెంటనే చేయకుంటే బీఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని కాంగ్రెస్ పార్టీ గీసుగొండ మండల అధ్యక్షులు తుమ్మనపెల్లి శ్రీనివాస్ హెచ్చరించారు.సోమవారం గీసుగొండ మండలం ఆరెపల్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్క కుటుంబానికి డబుల్ బెడ్ బెడ్రూమ్ ఇండ్లు, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భతి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని బిఆర్ఎస్ నాయకులను గ్రామాలలో తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రభుత్వం వచ్చాక విద్య, వైద్యా,నిరుద్యోగ,వ్యవసాయ రంగాలకు పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో టిపిసిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి భీమగాని సౌజన్య మండల ప్రధాన కార్యదర్శి ఎంపీటీసీ కాగిత బిక్షపతి, కోసం రమేష్, అప్పని కరుణాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగారపు స్వామి,బీసీ సెల్ మండల అధ్యక్షులు వజ్ర రాజు, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు రుద్ర ప్రసాద్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సాంబారెడ్డి,గ్రామల అధ్యక్షులు బూర్గుల వెంకటేష్,నల్ల సురేష్, ప్రవీణ్, పాక్స్ డైరెక్టర్ తిప్పారపు రాజు,రాజేశ్వరరావు,రాజు,కుమారస్వామి, రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

నవతెలంగాణ-హన్మకొండ
సమాజంలో ఎస్సీ, ఎస్టీ బీసీలు బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. సోమవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హన్మకొండ అంబేద్కర్ సెంటర్ నుండి దళిత్ శక్తి ప్రోగ్రాం హనుమకొండ జిల్లా అధ్యక్షులు గోల్కొండ రాజేష్ మహారాజ్ ఆధ్వర్యంలో 74 వ గణతంత్ర దినోత్సవము సందర్భంగా భారత రాజ్యాంగ రథయాత్ర కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్. డీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పురెళ్ళ రమేష్ మహారాజ్ చేతులమీదుగా జెండాఊపి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. దేశంలోనే ఈ రోజు చాలా గొప్ప రోజు అని, భారత రాజ్యాంగాన్ని అమలులోకి వచ్చిన శుభదినంగా, దళితుల, పీడితుల జన్మదినంగా భావించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 100 బైక్ లు ర్యాలీలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం లో డిఎస్పి రాష్ట్ర కమిటీ సభ్యులు సాయిబాబా, రాజు, జిల్లా నాయకులు యుగంధర్ మహారాజ్, రాకేష్ మహారాజ్, మరియు వివిధ మండలాల డిఎస్పి అధ్యక్షులు రవీందర్ మహారాజ్, అమరేందర్ మహారాజ్, నరేష్ మహారాజ్, రాజు మహారాజ్, వేణు మహారాజ్, మీడియా ఇంఛార్జి దినేష్ మహారాజ్ , వివిధ మండలాల డీస్పీ నాయకులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి



నవతెలంగాణ-వరంగల్

ప్రజాసమస్యలసత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 45 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ డాక్టర్‌గోపి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులకు అక్కడికక్కడే పరిష్కారం చూపే దిశగా, సంబంధిత శాఖల అధికారులకు నేరుగా అర్జీలను ఇస్తూ సమస్యల ను గురించి అడిగి తెలుసుకుంటు, వాటిని పరిష్కారించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో ప్రజలు తమ సమ స్యల పరిష్కారం కొరకు పెట్టుకున్న అర్జీలకు అధి కారులు ప్రాధాన్యం ఇచ్చి వెనువెంటనే పరిష్కరించే దిశగా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు అశ్విని తానాజీ, శ్రీ వాత్స తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యాన్ని మించిన సంపద మరొకటి లేదు



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఆరోగ్యాన్ని మించిన సంపద ప్రపంచంలో మరొకటి లేదని 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజితవెంకటేశ్వర్లుయాదవ్ అన్నారు. గ్రేటర్ 55వ డివిజన్ పరిధి భీమారం గ్రామంలో బొడ్రాయి వద్ద నూతన ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణానికై వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సహకారంతో రూ.20 లక్షల నిధులతో చేపట్టిన నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేసి ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణలో వైద్య రంగంలో ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తూ తెలంగాణను ఆరోగ్య తెలంగాణగా చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య శాఖ అధికారిని డాక్టర్ శ్రీవాణి, ఎర్రగట్టు గుట్ట దేవస్థాన చైర్మన్ చింతల లక్ష్మణ్, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అటికం రవీందర్, జనరల్‌సెక్రెటరీ నాయకపు శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు గడ్డం భాగ్యలక్ష్మి గ్రామ శాఖ అధ్యక్షులు రాయికంటి సురేష్, డివిజన్ ఉపాధ్యక్షులు సంగాలచిన్న, జిల్లాయూత్ నాయకులు జక్కులవిజయ్, యూత్ అధ్యక్షులు గుంజే సాయికుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముచ్చ వెంకటస్వామి, బూర శ్రీధర్, బూర రామకృష్ణ, భేతేళ్లి యకయ్యా కోటగిరి సమ్మయ్య రఘు, సుధాకర్, చింతల రవి, తోట రమేష్, భార్గవ్, రాజు, అనిల్, కోటగిరి రాజమ్మ కొండంశ్రీకాంత్, జక్కుల శంతన్ తదితరులు పాల్గొన్నారు.

అగ్రంపహాడ్‌ను సందర్శించిన పోలీసు అధికారులు

నవతెలంగాణ-ఆత్మకూర్



మినీ మేడారంగా పేరుగాంచిన ఆత్మకూర్ మండలం అగ్రంపహాడ్ లోని సమ్మక్క-సారలమ్మ వన దేవతలను సోమవారం ఏసిపి శివరామయ్య, సిఐ తౌటం గణేష్‌కుమార్ దర్శించుకున్నారు. మొదట జాతర ప్రాంగణంలో నీటి వసతులు, లైటింగ్ ఏర్పాట్లతో పాటు తదితర భక్తులకు కావలసిన ఏర్పాట్ల పై అధికారులు,పూజారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు.అనంతరం ఏసీపీ శివరామయ్య, సీఐ గణేష్ మాట్లాడుతూ జాతర సజావుగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు అందించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నా మని అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పని చేసి జాతర విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాదాసి అన్నపూర్ణ-రాజు,ఎంపీటీసీ బొమ్మగాని భాగ్యరవి, జా తర మాజీ చైర్మన్ కత్తెరశాల మల్లేష్, పూజారులు గోనెల సారం గపాణి, వెంకటేశ్వర్లు ఉన్నారు.

అర్హులందరికీ పోడు పట్టాల పంపిణీ : మంత్రి సత్యవతి రాథోడ్



నవతెలంగాణ-సుబేదారి

ఫిబ్రవరి లో పోడు భూముల పట్టాల పంపిణీ ,అటవీ సంరక్షణ చర్యలు సమాంతరంగా చేపట్టాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం, గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మహిళా,శిశు సంక్షేమం, గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో కంటి వెలుగు, మన ఊరు మన బడి, పోడు భూములు, పామ్ ఆయిల్, టీచర్‌ల బదిలీలు, జి.ఓ. 58, 59 లపైవీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో మంత్రులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12.81 లక్షల ప్రజలకు కంటి పరీక్షలు, 2.94 లక్షల మందికి రీడింగ్ కళ్ళద్దాల పంపిణీ చేశారు అని అన్నారు.టీచర్ల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పారదర్శకంగా జరగాలన్నారు. ఫిబ్రవరి 1న పండుగ వాతావరణంలో మన ఊరు మనబడి ప్రారంభం చేయాలన్నారు. మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ, పోడు భూముల సమస్యకు సంబంధించి సీఎం కేసీఆర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని, ఇప్పటికే క్షేత్ర స్థాయిలో వంద శాతం సర్వే గ్రామ సభలు పూర్తి చేసామని అన్నారు. ఫిబ్రవరిలో పోడు భూములకు పట్టాల పంపిణీ కార్యక్రమం సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని, దీని అవసరమైన చర్యలు అధికారులు పూర్తి చేయాలని మంత్రి సూచించారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాలను తూచ తప్పకుండా పాటిస్తూ అర్హులందరికీ పోడు పట్టాల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లకు సూచించారు. జిల్లా కలెక్టర్ లకు సంబంధించిన డి.ఎల్.సి మాడ్యుల్స్ ఈ రోజు నుండి అందుబాటు లోకి వస్తాయని, రెండు రోజుల్లో ఎస్.డి.ఎల్.సి నుంచి వచ్చిన దరఖాస్తుల పై తుది నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ లను బీఎస్ ఆదేశించారు.

రాష్ట్ర వ్యాప్తంగా 17 సమీకృత కలెక్టరేట్ భవనాలను ప్రారంభించడం జరిగిందని, జిల్లాలో ప్రతి ప్రభుత్వ కార్యాలయం తప్పనిసరిగా ఐడిఓసి నుంచి విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ జిల్లాలో టీచర్ల బదిలీలు పదోన్నతులకు సంబంధించి సినియార్టీ జాబితా, ఖాళీల జాబితా ఆన్ లైన్ లో నమోదు చేయడం జరిగింది అని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి ,వాసుచంద్ర పరకాల ఆర్డీవో రాము , జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. సాంబ శివ రావు, జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్ హై , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలతో చెలగాటమాడుతున్న ట్రాన్స్‌కో అధికారులు



నవతెలంగాణ-ధర్మసాగర్

ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న విద్యుత్ ట్రాన్స్‌కో అధికారులని మండల కేంద్ర ప్రజల ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలోని నట్టి నడిబొడ్డు బస్టాండ్ ఆవరణంలో మూడో వార్డు కాలనీవాసులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నామని ఆరోపిస్తున్నారు. సోమవారం కాలనీలోని విద్యుత్ తీగలు భారీ శబ్దం చేస్తూ తెగి పడిన ఘటన చోటుచేసుకుంది. అదృష్టవశాత్తు ఆ ప్రాంతంలో ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పిందని ఆ ప్రాంత కాలనీవాసులు బోరున విలపించారు.ఇనుప స్తంభాలు, ఇనుప స్తంభాలతో కూడిన ట్రాన్స్‌ఫార్మర్ నటనడిబొడ్డున ఉన్నాయని స్థానిక ఏఈ బస్కే సుధాకర్, స్థానిక లైన్‌మెన్ లకు వాటిని తొలగించాలని లిఖితపూర్వకంగా లెటర్లను రాసిచ్చిన వాటిని తొలగించాలని చెప్పిన పట్టించుకున్న పాపన్న పోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నడి బొడ్డులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు ఏ లారీ,బస్సు తగిలితే ప్రమాదం జరిగేది మాకేనని విలపిస్తూ వివరించారు.

ఇనుప స్తంభాన్ని తొలగించాలి : ఎండీ.నవాబ్



ఇనుప స్తంభాన్ని తొలగించాలని స్థానిక విద్యుత్ అధికారులకు ఎన్ని సార్లు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదు. కరెంటు వైర్ లను చేయి చాపితే అందే రీతిగా ఉన్నాయని చెప్పిన పట్టించుకోకవడం వారి పనులకు పరాకాష్టగా చెప్పవచ్చు.

వేధిస్తున్న విద్యుత్ అధికారులు : ఎండీ.రియాజ్

మా అదృష్టవ శాత్తు వైర్లు చేయబడిన ఘ టన నుండి ఎలాంటి ప్రమా దం జరగక పోవడం మా అదృష్టంగా భావిస్తున్నాం.



విద్యుత్ అధికారులు డబ్బుల విషయంలో బిల్లుల విషయంలో నిత్యం వేధింపులకు గురి చేస్తూ, మా మనోభావాలను దెబ్బతీ స్తున్నారు. వారి చేయవలసిన పనులను ఎన్నిసార్లు విన్నవించు కున్నా నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రవర్తి స్తున్నారు. నిత్యం చిన్నపిల్లలతో నిండి ఉండే మా గల్లీకి ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని, క్రిందికి వేలాడే వైర్ల నుండి ఇనుప స్తంభాల నుండి నడి బొడ్డులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ నుండి మాకు రక్షణ కల్పించాలి.

రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు : ఇస్మాయిల్



నిత్యం రద్దీగా ఉండే మా గల్లికి రాకపోకలు జరగకుండా దారి మధ్యలో ఇనుప స్తంభం ఉండడం మాకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నాయి. ఇందుకు సంబంధించి విద్యుత్ అధికారులకు చాలాసార్లు విన్నవించుకున్నా దున్నపోతు మీద వర్షం పడినట్లేగానే వ్యవహరిస్తున్నారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఇనుప స్తంభం మా అభివృద్ధికి నోచు కోకుండా చేస్తున్నాయి ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాలు జరగక ముందే వాటిని తొలగించి మా రక్షణ కల్పించాలి లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం.



పెద్ద ప్రమాదం తప్పింది : హసీన్‌బీ



మా కుటుంబ సభ్యులము ఈ ప్రాంతంలోనే ఎప్పటికీ కూసుండే వాళ్లము. అదృష్టవశాత్తు వైర్లు తెగిపడినప్పు డు ఈ ప్రాంతంలో లేకపోవడం మా అదృష్టంగా భావిస్తున్నాం. విద్యుత్ అధికారులు ఇప్పటికైనా స్పందించి ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలి.ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అని భయంతోనే జీవిస్తున్నాం. ఉన్నతాధికారులు వెంటనే వాటిని తొలగించి మాకు రక్షణ కల్పించాలి.

శాంతి కాముక దేశం భారతదేశం

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ దాచేపల్లి సీతారాం

నవతెలంగాణ-హసన్‌పర్తి


శాంతికాముక దేశం భారతదేశమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ దాచేపల్లి సీతారాం అన్నారు. జిల్లా వాసవి క్లబ్ రీజియన్-4 రీజియన్ చైర్మన్ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ సారధ్యంలో సోమవారం జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన 2కే రన్ (శాంతిపరుగు)కు ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. జాతిపిత నెరిపిన సిద్ధాంతం సత్యం, అహింసతోనే ఏదైనా సాధ్యమన్నారు. నేటి ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలకు కేవలం శాంతి మాత్రమే సమాధానమన్నారు. ఈ సందర్భంగా జిల్లా వాసవి క్లబ్ రీజియన్-4 బాధ్యులను అభినందించారు. గౌరవ అతిథిగా వాసవి క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ గంపా సాంబమూర్తి మాట్లాడుతూ విశ్వమానవుడు మహాత్మాగాంధీ, ఆయన బోధనలు నేటికి అవసరమన్నారు.



అంతకు ముందు వరంగల్ చౌరస్తా నుంచి గ్రేట ర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వరకు నిర్వహించిన 2కే రన్ (శాంతి పరుగు) ను రీజియన్ చైర్మన్ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ జెండాఊపి ప్రారంభించారు. సభ్యులు జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. 20 మంది మునిసిపల్ కార్మికులకు బ్లాంకెట్‌లను పంపిణీ చేశారు. ఈ 2కే రన్ (శాంతిపరుగు), సేవా కార్యక్రమంలో రీజియన్‌లోని వాసవి క్లబ్ వరంగల్, వాసవి క్లబ్ అభ్యుదయ, వాసవి క్లబ్ ప్రతాపరుద్ర, వాసవి క్లబ్ కేసీజీఎఫ్ డాక్టర్స్ ఇతర సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.







సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-పెద్దవంగర

నిరుపేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్‌తో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. సోమవారం పడమటి తండా, పోచంపల్లి గ్రామాలకు చెందిన ధరావత్ దేవేందర్, ధరావత్ వంశీ, ఆలకుంట్ల కొమురయ్యకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. పేదలకు వరంగా సీఎంఆర్ఎఫ్ నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్, నాయకులు కనుకుంట్ల వెంకన్న, పడమటి తండా సర్పంచ్ ధరవత్ రాజేందర్, మండల అధికార ప్రతినిధి బానోత్ సోమన్న, బుజ్జమ్మ, రైతు కోఆర్డినేటర్ పాకనాటి ఉపేందర్ రెడ్డి, కొండపల్లి విజయపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ శివరాత్రి ఉప్పలయ్య, బానోత్ మైబు, యాకుబ్, బాలు పాల్గొన్నారు.

వంగ మధు నియామకం ఏకగ్రీవం



నవతెలంగాణ-కురవి

మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో జరిగిన సమావేశంలో తెలంగాణ యాదవ మహాసభ సీరోల్ మండల అధ్యక్షులుగా కాంపెల్లి గ్రామానికి చెందిన వంగ మధు యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మహబూబాబాద్ జిల్లా తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ యువత ఐక్యంగా ఉండాలని, ఐక్యమత్యంతోనే అన్ని రంగాల్లో విజయం సాధిస్తారని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు నేతుల వెంకన్న యాదవ్, జిల్లా కార్యదర్శి చల్లా గోవర్ధన్ యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతుల దిలీప్ యాదవ్, మహబూబాబాద్ మండల అధ్యక్షులు తోట నరేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరిలో పోడు భూములకు పట్టాల పంపిణీ

పారదర్శకంగా టీచర్ల బదిలీలు, పదోన్నతులు - ఫిబ్రవరి 1న మనఊరు మనబడి ప్రారంభం



నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

ఫిబ్రవరి నెలలో పోడుభూముల పట్టాలను అర్హులకు పంపిణీ చేస్తామని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సోమవారం హైదరాబాదు నుండి రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి ఆమె రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో కంటివెలుగు, మనఊరు-మనబడి, పోడు భూములు, పామాయిల్ సాగు, టీచర్ల బదిలీలు తదితర అంశాలపై సుదీర్ఘంగా వీడియో సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ పోడు భూముల సమస్యకు సంబంధించి సీఎం కేసీఆర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని, ఇప్పటికే క్షేత్రస్థాయిలో 100శాతం సర్వే గ్రామసభలు పూర్తి చేశామన్నారు. ఫిబ్రవరిలో పోడు భూములకు పట్టాల పంపిణీ కార్యక్రమం సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తామని, దీనికి అవసరమైన చర్యలు అధికారులు పూర్తి చేయాలని సూచించారు. అడవులను సంరక్షిస్తూనే అలాగే చట్టంకు లోబడి సాగు చేస్తున్న గిరిజన, గిరిజనేతర రైతులకు పోడు భూముల పట్టాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. జిల్లాల వారీగా మరొకమారు సమీక్షించుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని మంత్రి సత్యవతి తెలిపారు.

మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ పెద్ద ఎత్తున చర్చ జరిగి సబ్ కమిటీ ఏర్పాటు చేసి సమస్యను కొలిక్కి తీసుకురావడం జరిగిందని, పోడు భూముల పట్టాల పంపిణీ అనంతరం మరో ఇంచు భూమి కూడా ఆక్రమణ గురి కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు ఆయన సూచించారు. గ్రామాలలో ప్రజాప్రతినిధులు, అన్ని పక్షాల ప్రతినిధులతో తదుపరి గ్రామాల్లో అటవీ సంరక్షణ కట్టుబడి ఉండేలా తదుపరి ఆక్రమణ కాకుండా తీర్మానం చేయాలని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 12,81,7 7 4 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 2.94 లక్షల మందికి రీడింగ్ గ్లాసులు పంపిణీ చేశామని తెలిపారు. రాష్ట్రంలో టీచర్ల బదిలీలు పదోన్నతుల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగే విధంగా కలెక్టర్లు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ఉపాధ్యాయుల నుంచి అభ్యంతరాలు ఫిర్యాదు స్వీకరణకు గ్రీవెన్స్ విభాగం ఏర్పాటు చేయాలని సిఎస్ సూచించారు. జిల్లాలో ఉపాధ్యాయులు కోసం ప్రత్యేకంగా మెడికల్ బోర్డు, సదరన్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మన ఊరు మనబడి కింద పూర్తి చేసిన పాఠశాలలను ఫిబ్రవరి 1న పండుగ వాతావరణంలో ప్రారంభించాలని విద్యార్థులు తల్లిదండ్రులు భాగస్వామ్యం చేయాలని ప్రజాప్రతినిధులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 57,000 ఎకరాల్లో ఆయిల్ పామ్ పెంచడం జరిగిందని, మార్చి చివరి నాటికి మరో 60000 ఎకరాల్లో ఆయిల్ మొక్కలు నాటిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు సంబంధించి 24 గంటల్లో చెల్లింపులు పూర్తి చేస్తామని చెప్పారు.

అంతా నిబంధనల ప్రకారమే కలెక్టర్...

జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య మాట్లాడుతూ టీచర్ల బదిలీలు పదోన్నతులకు సంబంధించి సీనియార్టీ జాబితా, ఖాళీల జాబితా ఆన్లైన్లో నమోదు చేశామని,మెడికల్‌బోర్డు ఏర్పాటు చేసి కేసులు పరిశీలించామని, జిల్లాలో టీచర్ల కౌన్సిలింగ్ ముందస్తు అవకాశం కల్పించాలని దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ సిఎస్ దృష్టికి తీసు కెళ్లారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఆర్డీవో కృష్ణవేణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మన సూరి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మహేందర్, విద్యాశాఖ అధికారి రాము, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్,జిల్లా ఉద్యానవనశాఖ అధికారి లతా, పంచాయతీ అధికారి వసంతా పాల్గొన్నారు.



ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

మండల స్థానిక అంగడి సెంటర్‌లో ఎంసిపిఐయూ, ఏఐసీటియు మండల కమిటీ ఆధ్వర్యంలో కేసముద్రం నుండి గూడూరుకు, కేసముద్రం నుండి తొర్రూరుకు ఆర్టీసీ బస్సులను నడపాలని కోరుతూ రాస్తారోకో నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఎంసీపీఐయు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జాటోత్ బిచ్చా నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండు వైపులా బస్సులను సంవత్సరాల తరబడి నడపకుండా నిర్లక్ష్యం చేయడం తగదని, ఇప్పటికైనా అట్టి రూట్లలో ఆర్టీసీ బస్సులను నడపాలని ఆయన డిమాండ్ చేశారు. వీటిని పునరు ద్ధరించే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల కమిటీ సభ్యులు దయ్యాల కుమార్, బొల్లకొండ సూరయ్య, తుళ్ల యాకయ్య, ఏఐసిటియు నాయకులు సోమారపు యాకయ్య, ధారావత్ వీరన్న, నామాల వెంకన్న, బానోత్ పంతులు నాయక్, శ్రీను పాల్గొన్నారు.

తై బంధి తీర్మానం ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

నవతెలంగాణ-గార్ల

మండలంలోని సీతంపేట సమీపంలో ఉన్న గార్ల పెద్ద చెరువు ఆయకట్టులో యాసంగి పంటకు వేయడానికి చేసిన తీర్మానాన్ని ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహశీల్దారు ఈ.రాము సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022-23 సంవత్సరానికి గాను చెరువుకు చెందిన మైసా తూము, సున్నం తూముల క్రింద సుమారు 150 ఎకరములకు సాగు నీరు అందించుటకు నిర్ణయించడం జరిగిందని, దీనిని ఉల్లంఘించి కొందరు వ్యక్తులు తమ ఇష్టానుసారంగా తూము తీయడం చేపడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, తైబంది తీర్మానం ఉల్లంఘించి ఎటువంటి అనుమతులు లేకుండా తూము తీసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తా : ఎంపీటీసీ



నవతెలంగాణ-గార్ల

మండల పరిషత్ నిధులతో ఎంపిటీసి ప్రాదేశిక నియోజక వర్గ పరిధిలోని గ్రామాలలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఎంపిటీసి ధనియాకుల రాజకుమారి అన్నారు. మండల పరిషత్ నిధులు 3.5 లక్షల వ్యయంతో మండలంలోని గోపాలపురం, పినిరెడ్డిగూడెం గ్రామాలలో అంతర్గత రోడ్ల నిర్మాణంకు ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, అయా పంచాయతీల సర్పంచ్‌లు భూక్య భారతీ, నూనావత్ జ్యోతిలతో కలిసి సోమవారం శంకుస్థాపనలు చేసి మాట్లాడారు. స్థానిక సంస్థలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు నూతనగ్రామ పంచాయతీలను ఏర్పాటు చేశారని, స్థానికసంస్థల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరారు.ప్రారంభించిన సిసి రోడ్లను నాణ్యత ప్రమాణాలతో త్వరతగతిన నిర్మాణం చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు బొబ్బా ఉపేందర్ రెడ్డి, చింత ఎల్లయ్య,బాలాజీ తండా సర్పంచ్ రత్నావత్ శంకర్, కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు డి.రామారావు, ఎన్.నరసింహ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


పూర్వ విద్యార్థుల చేయూత



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని ముస్తఫానగర్‌కి చెందిన షేక్ సొందు ఇటీవల అకాల మరణం చెందడం జరిగింది. అతనికి ఇద్దరు పిల్లలు పాప, బాబు ఉన్నారు. నిరుపేద కుటుంబం కావడంతో పిల్లల చదువులు, పోషణ తల్లికి భారం అవుతుండటం, కనీసం ఉండటానికి ఇల్లు కూడా లేని దయనీయ స్థితిలో ఆ కుటుంబం ఉంది. దీంతో తోటి స్నేహితుడి కుటుంబ పరిస్థితిని తెలుసుకొని తమవంతు బాధ్యతగా పూర్వ విద్యార్థులు సొందు పిల్లల చదువుల నిమిత్తం 31,000/-రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ప్రభుత్వం కూడా ఆ కుటుంబానికి బాసటగా ఉండి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి మిత్రుల తరఫున పుల్లూరి ఉపేందర్, సంకపల్లి సుమన్, షేక్. ఖాసీం, పద్మరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి శ్రీనివాస్ ఆర్థిక సాయం



నవతెలంగాణ-పెద్దవంగర

మండల పరిధిలోని రామచంద్రు తండాకు చెందిన లకావత్ శ్రీను (38) కడుపునొప్పి భరించలేక సోమవారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన యూత్ నాయకుడు జాటోత్ శ్రీనివాస్ 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానన్నారు. ప్రతి ఒక్కరూ తోచిన స్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కాగా శ్రీనివాస్ గత కొంతకాలంగా గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ పేద లకు అండగా నిలుస్తున్నాడు.

ఆర్థిక సహాయం



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో నాగారపు బాల కొమురయ్య మరణించగా సోమవారం తొలి ఉపముఖ్య మంత్రి, ఎమ్మెల్యే రాజయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఇంచార్జీ పోలేపల్లి రంజిత్ రెడ్డి, మండల అధ్యక్షుడు రమేష్ నాయక్, ఎంపిటిసి మునిపల్లి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సోమవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి పరిశీలించారు. కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో లింగాల ఘనపురం గ్రామ ఉప సర్పంచ్ కేమిడి కవిత వెంకటేష్, ఎంపీడీవో మల్లికార్జున్, హెల్త్ సూపర్వైజర్ సురేష్ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ పాల్గొన్నారు.



కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి : సీపీఎం



నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలోని సూర్యాపేట రోడ్డు గల ఇరువైపులా సైడ్ డ్రైనేజీ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్మిస్తున్న సైడ్ డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జోగు ప్రకాష్ మాట్లాడుతూ గత రెండు నెలల నుండి నిర్మాణం జరుగుతుంది అట్టి నిర్మాణంలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా లోపభూయిష్టంగా డ్రైనేజీ నిర్మాణం పనులు చేస్తున్నాడనిఆరోపించారు.నిర్మాణం జరుగుతున్న సైడ్ డ్రైనేజీ పనులు పూర్తి కాకుండానే షాపుల యజమానులు డ్రైనేజ్ పై స్లాబులు వేసుకుంటున్నారన్నారు. తద్వారా డ్రైనేజీ వర్షాకాలంలో జామైన సందర్భంలో వాటిని శుభ్రం చేయడానికి మున్సిపల్ సిబ్బందికి వీలు లేకుండా చేస్తున్నారని వారన్నారు. ఉన్న రోడ్డు కన్నా డ్రైనేజీ నిర్మాణం పనులు ఎత్తుగా సైడ్ డ్రైనేజీ పోయడం వల్ల వర్షాకాలంలో రోడ్ల పైన వర్షపు నీరు చేరి గుంతలు గుంతలుగా మారి రోడ్లు ధ్వంసం అయ్యే ప్రమాదం ఉందన్నారు. రోడ్డుమీద కురిసిన వర్షం నీరు సైడ్ డ్రైనేజీలోకి వెళ్లాలంటే నిర్మాణం చేస్తున్న డ్రైనేజీకి హెూల్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఇంత జరుగుతున్నా నిర్మాణం పలను పర్యవేక్షకించకుండ మున్సిపల్ డిఈ, ఇంజనీర్, కమిషనర్ నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. లక్షల రూపాయలు వెచ్చించి ప్రజల కోసం నిర్మిస్తున్న పనులను నాణ్యత నిర్మించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాణ్యతతో కూడిన సైడ్ డ్రైనేజీ నిర్మాణాలను చేపట్టాలని డిమాండ్. లేకుంటే పట్టణ ప్రజలను సమీకరించి సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ రకుల్ దేశాయికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచు విజేందర్, పట్టణ కమిటీ సభ్యులు పందిళ్ళ కళ్యాణి, కళ్యాణం లింగం, పల్లెర్ల లలిత, బొట్ల శ్రావణ్, చీర రజిత, పాము శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నివారణ అవగాహన పక్షోత్సవములు




నవతెలంగాణ-తొర్రూరు


ఏ వ్యాధినైనా ప్రాథమిక దశలో గుర్తిస్తే నివారణ సులభతరమవుతుందని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. స్పర్శ్ లెప్రసి అవగాహన పక్షోత్సవాలలో బాగముగా సోమవారం తొర్రూరు మున్సిపాలిటీ కార్యాలయంలో కుష్టు వ్యాధి గురించి అవగాహన కార్యక్రమం మున్సిపాలిటీ చైర్మన్ మంగలంపల్లి రామచంద్రయ్య అధ్యక్షతన జరిగాయి.ఈ సందర్భంగా చైర్మన్ రామచంద్రయ్య మాట్లాడారు. ప్రజలకు కుష్టు వ్యాధి పట్ల అవగాహన ఉంటే ప్రాథమిక దశలోనే కుష్టు వ్యాధిని పూర్తిగా అరికట్ట వచ్చని తెలిపారు,ఒకానొక కాలంలో కుష్టు రోగులను గ్రామం నుండి వెలివేసే వారని అన్నారు. ప్రాథమిక దశలో ఈ వ్యాధిని గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా అరికట్టవచ్చు అన్నారు. అనంతరం వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయటం ద్వారా అందరికీ పూర్తి అవగాహన కలుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి బృహత్తర కార్యక్రమం ద్వారా ఆరోగ్య సమాజం నిర్మాణం అవుతుందని, ప్రతి రోగికి అవసరమైన చికిత్స ద్వారా వారి.కుటుంబ సభ్యులకు గొప్ప బరోసా దొరుకుతుందన్నారు. డివిజన్ డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వనకర్ రెడ్డి మాట్లాడుతూ గత నెలలో కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తింపుకై ఇంటింటి సర్వే ద్వారా గుర్తించిన రోగులకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. కుష్టు వ్యాధికి చికిత్స అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉందన్నారు. అనంతరం అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఉపాధికారి డాక్టర్ గుండాల మురళీధర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మీరజ్, సీనియర్ డాక్టర్ నిరంజని, డాక్టర్ ప్రియాంక, మహబూబాబాద్ డిపిఎంఓ రవీందర్ రావు, మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఏ. శ్రీనివాసరావు, సిహెచ్ఓ విజయ్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ యాకయ్య ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై ప్రజలకు విస్తృత ప్రచారం...

చిన్నగూడూరు : మండల కేంద్రంలోని ఉప ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రభుత్వ ఆదేశాలను సారంగా కుష్టు వ్యాధిపై విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులు ప్రతిజ్ఞ నిర్వహించారు. వ్యాధి నిర్మూలన దిశగా ప్రజలను విస్తృతంగా చైతన్యవంతం చేసి అవగాహన కల్పించే విధంగా కృషి చేసే విధంగా చర్యలు చేపడుతామని పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్, కంటి వెలుగు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కర్నాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్యాంసుందర్, సర్పంచ్ మల్లయ్య, ఎంపీఓ యాకయ్య, సూపర్వైజర్స్ వెంకటేశ్వర్లు, రాధా కుమారి, ఏఎన్ఎం నర్సు బాయి, వనిత, ఆశాలు గ్రామస్తులు పాల్గొన్నారు.

భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం





నవతెలంగాణ-పాలకుర్తి


కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి దోహద పడిందని పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర విజయవంతంగా ముగింపు సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ భారత్‌జోడో యాత్రకు ఎన్ని ఆటంకాలు వచ్చిన, ఎన్ని అవరోధాలు ఎదురైన రాహుల్ గాంధీ ఎవరికి భయపడకుండా కాంగ్రెస్ సైనికుల మద్దతుతో దీక్షతో ధైర్య సాహసాలతో విజయవంతంగా ముగించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సాంస్కృతిక సేన అధ్యక్షులు చక్రాల రఘు,సేవాదళ్ రాష్ట్ర నాయకులు గుగ్గిల ఆదినారాయణ,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు జలగం కుమార్, బమ్మెర సర్పంచ్ జలగం నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్,ఎస్టి సెల్ అధ్యక్షులు లేవుడ్యా భాస్కర్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి.సలీం, మండల నాయకులు బైరు భార్గవ్, గోనె మహేందర్ రెడ్డి, బత్తిని సురేష్, అశోక్, బానోతు రమేష్ నాయక్, సోమ శ్రీకాంత్, నాగన్న, మామిండ్ల (ఫోనెక్స్) యాకయ్య, మౌర్య సుధాకర్, యాకయ్య, చిలువేరు సంపత్, కిష్టాపురం తండా ఉపసర్పంచ్ బోడ మహేందర్, రవి, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ముగింపు...

కేసముద్రంరూరల్ : కేసముద్రం మండల కేంద్రంలో స్థానిక గాంధీ సెంటర్‌లో రాష్ట్ర పిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపుమేరకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర ముగింపు సందర్భంగా ప్రతి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేయాలని పిలుపులో భాగంగా కేసముద్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా,మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు దసురునాయక్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశంలోని అన్ని వర్గాలను మతాలకు,కులాలకతీతంగా నవభారత నిర్మాణానికి నాందిపలకడమే లక్ష్యంగా భారత్ జోడోయాత్ర 145 రోజులు 75 జిల్లాలలో 12 రాష్ట్రాలను కలుపుతూ పాదయాత్ర చేయడం జరిగింది. ఈ పాదయాత్ర కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దిగ్విజయంగా చేసి ఈరోజు ముగించడం జరిగింది. గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అయ్యూబ్ ఖాన్,ఎస్టీ సెల్ జిల్లా నాయకులు బాలు నాయక్, పోలేపాక నాగరాజు, ఎంపీటీసీ ధరావత్ బాలు నాయక్, చిదురాల వసంతరావు, షేక్ ముజ్జు, సర్పంచ్ గుగులోతు వెంకన్న, ఉప సర్పంచ్ చిన్న వెంకన్న, పరాంకుశం శ్రీహరి ,సుధాకర్, మాసాడి శ్రీనివాస్, కొండేటి కళ్యాణ్, సామ సుధాకర్ రెడ్డి, జన్ను కట్టయ్య, కళ్లెం శ్రీనివాస్, ఎండి తాజుద్దీన్, గుండు గోపాల్, గోపాల వెంకటరెడ్డి, చిట్ల సంపత్, మల్లయ్య కాముని కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ పంప్ ప్రారంభం



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని కుందారం రోడ్ లో గుండా మైత్రేయి నూతనంగా నిర్మించిన అభిరామ్ ఫిల్లింగ్ స్టేషన్ (భారత్ పెట్రోల్ పంప్)ను జనగామ జిల్లా ఎంపీపీ ల ఫోరం అధ్యక్షురాలు, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కుందారం గ్రామ సర్పంచ్ శాడ సుగుణ మైసరాములు, ఎంపీటీసీ మండపురం రజిత ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బిట్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

మొక్కు చెల్లించుకున్న సర్పంచ్

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రముఖ పుణ్యక్షేత్రమం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో పాలకుర్తి సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షులు వీరమనేని యాకాంతరావు కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం మెట్టుకో కొబ్బరికాయ కొడుతూ 365 మెట్లకు మెట్టుకో కొబ్బరికాయ కొడుతూ మొక్కు చెల్లించుకున్నారు.




కంటి వెలుగు సేవలు ఉపయోగించుకోవాలి : కలెక్టర్



నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

కంటి వెలుగు శిబిరం సేవలను అన్ని వర్గాల ప్రజలు ఉపయోగించుకోవాలని కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో విలేకరుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వృత్తిలో భాగంగా పాత్రికేయులు ఎన్నో ఇబ్బందులు గురవుతున్నారని వారి ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రత్యేకసౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పాత్రికేయులు ఉండాలని, వివిధ సమస్యలపై అవగాహన కల్పించేందుకు పత్రికలు, టీవీలు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు చేసే కృషి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుందని, ఇంకా వైద్య పరీక్షలు చేసుకోని వారు ఉంటే వెంటనే సంబంధిత క్యాంపుకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ కోరారు. పాత్రికేయులతో పాటు కలెక్టర్ కూడా ఈ సందర్భంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈకార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి మహేందర్, డాక్టర్ పి.సుగుణాకర్ రాజు, పలువురు పాత్ర విలేఖరులు పాల్గొన్నారు.

దృష్టి లోపాల నివారణకే కంటి వెలుగు : ఎంపీపీ రాజేశ్వరి



నవతెలంగాణ-పెద్దవంగర

ప్రజల్లో దృష్టిలోపాలను సవరించేందుకే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అన్నారు. సోమవారం అవుతాపురం గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె సర్పంచ్ సలిదండి మంజులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ గ్రామంలో 1231 మంది కంటి వెలుగు పరీక్షలు చేయగా 137 మందికి కంటి పరీక్షలు చేసి అద్దాలు పంపిణీ చేశారు. మరో 84 మందికి అద్దాలు ఆర్డర్ పెట్టినట్లు తెలిపారు. గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమం పూర్తైనందున కంటి వెలుగు టీంకు స్వీట్స్ పంపిణీ చేసి అభినందనలు తెలిపారు. కంటి వెలుగు కేంద్రంలో మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో మనఊరు-మనబడి పనులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలలో అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతన పూర్తి చేయాలన్నా రు. ఫిబ్రవరి 1న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా మన ఊరు-మనబడి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బొమ్మరబోయిన కల్పన రాజు, వైద్యాధికారి జాన్సీ, ఎంపీఓ సత్యనారాయణ, ఏఈ అశోక్, గ్రామ రైతు కోఆర్డినేటర్ పాకనాటి గోపాల్ రెడ్డి, లింగాల రమేష్,ఉపసర్పంచ్ దేవేంద్ర కేశవులు, ప్రధానోపాధ్యాయుడు అల్లం దాసు బిక్షపతి, ఏఎన్ఎంలు జోత్స్న, సుంకరి ఈశ్వరి, సీసీ సుధాకర్ పాల్గొన్నారు.

మత్స్య కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా 2023 క్యాలెండర్‌ను జిల్లా మత్స్య శాఖ కార్యాలయంలో సోమవారం జిల్లా మత్స్యకాధికారి అల్లు నాగమణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముదిరాజుల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానన్నారు. సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మైస అశోక్, పిట్టల వెంకన్న మాట్లాడుతూ మత్స్యకారులంతా ఐక్యతతో ముందుకెళ్లాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకమైన పాలసీ తీసుకురావాలని, మత్స్యకారులకు ఉపాధి కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దుండి వీరన్న, ఉపాధ్యక్షులు చిన్నబోయిన దర్గయ్య, అంజనేయులు, చిల్ల నిరంజన్, లక్ష్మయ్య, వీరన్న, సారయ్య, వెంకటనారాయణ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

హలో బీసీ-ఛలో ఢిల్లీ కరపత్రాల ఆవిష్కరణ



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో తెలంగాణ బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త వినయ్ బాబు ఆధ్వర్యంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం తరపున హలో బీసీ ఛలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను సోమవారం మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వినయ్ మాట్లాడుతూ ఢిల్లీపార్లమెంటు పరిధిలో ఉన్నటువంటి జంతర్ మంతర్ వద్ద ఫిబ్రవరి 6,7,8 తేదీలలో దేశవ్యాప్తంగా సమగ్ర కుల గణన చేపట్టి అందుకు అనుగుణంగా బీసీలకు కావలసిన రిజర్వేషన్లు వర్తింప చేయాలంటూ ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గండు సురేశ్ కుమార్, కోశాధికారి కీర్తి ఉదయ్, సర్పంచ్ పోలబోయిన వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రెంటాల బుచ్చి రెడ్డి, వార్డు మెంబర్ సుమన్, నాయకులు నందగిరి భద్రయ్య, రామారావు, పగడాల శీను, బొమ్మగాని శీను తదితరులు పాల్గొన్నారు.

అనాథ అరిగోస దీక్షక తరలిన నాయకులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

సీఎం కేసీఆర్ అనాథలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని, అనాథలకు మద్దతుగా మంద క్రిష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలో నిర్వహించిన అనాథ అరిగోస దీక్షకు నియోజకవర్గ పరిధిలో నాయకులు సోమవారం భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ నాయకులు నలిమేల నాగరాజు, మండల ఇంచార్జీ చాడ ఏలీయా మాట్లాడుతూ అనాథలకు అండగా ఉంటానని, 2015లో ప్రగల్భాలు పలికిన సీఎం కేసీఆర్ నేటికి 7 ఏండ్లకు పైగా గడుస్తున్నదని, అనాథలను మర్చిపోవడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అనాథలకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలోఎంఎస్పి మండల ఇంచార్జి ఆరూరి శ్రీనివాస్, నాయకులు గోవింద్ ఇసాక్, నాయకులు గుర్రం నవీన్, యాకస్వామి, ఇట్టబోయిన అనిల్, రొడ్డ రేవతి, రేవంత్ పాల్గొన్నారు.



మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు







నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కృష్ణ కళామందిర్ చౌరస్తా వద్ద ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నియోజకవర్గ ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగజీ, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, ఒకటో వార్డు కౌన్సిలర్ రామగల్లా అరుణ తదితరులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ సేవలను కొనియాడారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సెప్టెంబర్ 7న చేపట్టిన భారజోడు పాదయాత్ర ముగింపు సందర్భంగా భవిష్యత్తు అంతా కాంగ్రెస్ పార్టీకి బాగుండాలని కోరుకున్నారు. చౌరస్తా చర్చిలో, ఏరియా హాస్పిటల్ వెనుక ఉన్న దర్గాలో, అంబేద్కర్‌నగర్ గురుద్వార్ వద్ద ప్రార్థనలు, ఎల్లమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు మల్లారెడ్డి, అల్లం ప్రదీప్ రెడ్డి, కట్ట కృష్ణ, కృష్ణ స్వామి, కాముని శ్రీనివాస్, పంపర మల్లేశం, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మాజీ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పెట్టిన సతీష్ మహిళా నాయకురాలు మాజీద్, కామిని జయ, జనగామ మండల వైస్ ప్రెసిడెంట్ రామకష్ణ, మధు, సర్వర్, చలేంద్ర శ్రీనివాస్, ఆకుల లక్ష్మయ్య, బండారు శ్రీనివాస్, వేముల మల్లేశం, మహేశ్వర శ్రీనివాస్, లింగాల నర్సిరెడ్డి పాల్గొన్నారు.

కొత్తగూడ : ప్రజలు, నేటి విద్యార్థి యువకులంతా గాంధీజీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య అన్నారు. గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి సమగ్రతను, ఐక్యతను నిలబెట్టేందుకు గాంధీజీ అనుసరించిన శాంతియుత మార్గం అందరికీ ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ నాయకులు అరెం పాపారావు, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర బోయిన మొగిలి,గోవిందపురం సర్పంచ్ ఇరుప రాజేశ్వర్ రావు, కిసాన్ మజ్దూర్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఉల్లెంగుల రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వీరనేని వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ గుమ్మడి సమ్మయ్య, నాయకులు కంగాల నాగేశ్వర్ రావు, దేశ్య, రమేష్, మల్లన్న, సంపత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రంరూరల్ : మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ సహాయ నిరాకరణ, సత్యాగ్రహం, విదేశీ వస్తువులను బహిష్కరణ అనే అహింసా సిద్ధాంతాలతో స్వాతంత్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి గాంధీ అన్నారు.

మహబూబాబాద్ : మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే భానోత్ శంకర్ నాయక్ మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గద్దె రవి, మార్నేని వెంకన్న, రావుల రవిచందర్ రెడ్డి, సత్యనారాయణ రావు, వెంకన్న, ఉపేందర్, మందుల రఘు పాల్గొన్నారు.

బయ్యారం : మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ 75వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య మాట్లాడుతూ అహింసే ఆయుధంగా కొట్లాది ప్రజలకు స్వాతంత్ర భారత దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహానుభావుడు మహాత్మ గాంధీ అని కొనియాడారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత్ జోడో యాత్ర ముగింపు సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశం మళ్ళీ క్లిష్ట పరిస్థిల్లో వుందని, క్లిష్ట పరిస్థితి నుండి బయట పడాలి అంటే అది కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి రావడంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గట్ల గణేష్, ఎంపీటీసీ భూక్యా లక్ష్మి, సొసైటీ డైరెక్టర్ కేతమల్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటి జనార్దన్, గుగులోత్ రామకోటి, గౌరీశెట్టి వెంకన్న, యాదగిరి గౌడ్, రామగిరి వెంకటేశ్వర్లు, ఆకునూరు సూర్యనారాయణ, బీజ్జాకనకయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

గార్ల: భారతదేశానికిఅహింసా మార్గంలో స్వాతం త్ర్యాన్ని సాధించి పెట్టిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు అన్నారు. కాంగ్రెస్ అధ్వర్యంలో గాంధీ 75వ వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీ పార్క్‌లో గాంధీజీ, కస్తూరి బాయి విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో జాతీయ జెండాను రామారావు ఎగురవేశారు.ఈకార్యక్రమంలో సీతంపేట ఎంపిటీసి గుండె బోయిన నాగమణి, నాయకులు గుగులోత్ శ్రీను, వినోద, వశ్యా తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి : గాంధీ వర్ధంతి సందర్భంగా సోమవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, లయన్స్ క్లబ్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గాంధీజీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా వర్ధంతి వేడుకలను నిర్వహించారు.మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఎదుట ఉన్న జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, దర్దేపల్లిలో గల గాంధీజీ విగ్రహానికి సర్పంచ్ ఇమ్మడి ప్రకాష్, పలువురు అధికారులు, లయన్స్ క్లబ్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, ఆర్య వైశ్య సంఘం నాయకులు, విద్యార్థులతో కలిసి గాంధీజీ విగ్రహానికి పూలమాల నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాకాంతారావు మాట్లాడుతూ అహింస మార్గంలో పోరాడి స్వాతంత్ర్యం అందించిన జాతిపిత గాంధీజీ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు చీదర జగదీష్, గాంధీజీ విగ్రహ కమిటీ అధ్యక్షుడు చారగొండ్ల సదానందం, కార్యదర్శి రాపాక విజయ్ కోశాధికారి మారం శ్రీనివాస్, అవపా కిరాణా వర్తక సంగం మండల అధ్యక్షుడు భోనగిరి కృష్ణమూర్తి, లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు షీలా చంద్రశేఖర్, బజ్జూరి వేణు, చారగొండ ప్రసాద్, చారగొండ రవి, తమ్మి రాంబాబు, రాపాక సోమన్న, బిజ్జాల సోమన్న, పబ్బ సంతోష్, గజ్జి సంతోష్, పంచాయితీ కార్యదర్శి వెంకటాచారి, పలువురు ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థల సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

గాంధీజీ వర్ధంతి సందర్భంగా సోమవారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎదుట ఉన్న గాంధీజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు గిరగాని కుమార స్వామిగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, రాష్ట్ర సాంస్కృతిక సేన అధ్యక్షుడు చక్రాల రఘు, సేవాదళ్ రాష్ట్ర నాయకులు గుగ్గిల ఆదినారాయణ, మండల నాయకులు జలగం కుమార్, జలగం నాగభూషణం, కమ్మగాని నాగన్న, మాదాసు హరీష్, లావుడ్యా భాస్కర్,గాదెపాక భాస్కర్, ఎండి సలీం, బైరు భార్గవ్, గోనె మహేందర్ రెడ్డి, బత్తిని సురేష్, అశోక్, బానోతు రమేష్, సోమ శ్రీకాంత్, నాగన్న, ఫోనెక్స్ యాకయ్య, మౌర్య సుధాకర్, యాకయ్య, చిలువేరు సంపత్ యాదవ్, పులి భాస్కర్ గౌడ్, మహేందర్, రవి పాల్గొన్నారు.

అసంఘటితరంగ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : సీఐటీయూ

నవతెలంగాణ-డోర్నకల్

ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని అసంఘటిత రంగ కార్మికులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని, ఇంటి నిర్మాణానికి 5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 3న తహసిల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించనున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో సిఐటియు మండల కమిటీ సమావేశం ఆర్.ధనలక్ష్మీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ ఇల్లు లేని పేదలందరికీ ఇండ్ల స్థలాలు కేటాయిస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఇప్పటికే వివిధ ప్రాంతాలలో ఇల్లు లేని పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సొంత జాగా ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి 5 లక్షలు మంజూరు చేయాలని, ఫిబ్రవరిలో జరగనున్న బడ్జెట్ సమావేశాల సందర్భంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం జిల్లాలో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నాయని, పూర్తైన డబుల్ బెడ్ రూంలను పేదలకు కేటాయించక పోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. మధ్యలో ఆగి పోయిన వాటిన పూర్తి చేయాలని కోరారు. సమస్యల సాధనకై 3న తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాలతో పాటు ఫిబ్రవరి 9న జరిగే చలో హైదరాబాద్‌కు కార్మికులు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ దాసరి మల్లేశం, నాయకులు బి ఆర్ వీరస్వామి, వెంకట దాసు, సంధ్య, ఉపేంద్ర, వెంకటేశ్వర్లు, సైదులు, రాము తదితరులు పాల్గొన్నారు.

క్వింటా బియ్యం అందజేసిన చిలువేరు సమ్మయ్య గౌడ్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన అనంతుల సూరయ్య గౌడ్ గత ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులనుసమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బీఆర్ఎస్ మండల నాయకులు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పరామర్శించి, సూరయ్య చిత్ర పటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సూరయ్య కుటుంబ పరిస్థిని తెలుసుకొని దశదినకర్మకు 100 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కెజీకేఎస్ జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న, కెజీకేఎస్ మండల అధ్యక్షుడు బబ్బూరి ఉప్పలయ్య, కాట్రపల్లి సర్పంచ్ జల్లే సైదమ్మ- రవీందర్, కాట్రపల్లి గౌడ సంఘం అధ్యక్షులు పుట్ట ప్రభాకర్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు ఎదర బోయిన సూరయ్య, చీకటి ప్రశాంత్, వివిధ పార్టీ నాయకులు కొండపల్లి రాకేష్ రెడ్డి, పరికిపండ్ల అశోక్, గుడ్ల శ్రీను, నునావత్ రవి, జల్లే విజయ్, కొలిపాక శ్రీనివాస్, జల్లే వంశీ, ధబ్బేట సురేష్, ధబ్బేట సూరయ్య, పవన్ సంతోష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

జీరో సర్వీస్‌తో దరఖాస్తు చేసుకొనే అవకాశం ఇవ్వాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

జీరో సర్వీస్ తో దరఖాస్తు చేసుకొనే అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ డిమాండ్ చేశారు. సోమవారం డివిజన్ కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఉపాధ్యాయుల బదిలీలకు దరఖాస్తు చేసుకునే గడువు పెంచిన క్రమంలో ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి బదిలీల్లో అందరి ఉపాధ్యాయులకు అవకాశం ఉండేలా జీరో సర్వీసుతో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలన్నారు. దొడ్డిదారిన జరుగుతున్న అక్రమ బదిలీలలను నివారించాలని డిమాండ్ చేశారు.అతినిరంకుశంగా జారీ చేసిన ఈ బదిలీల షెడ్యూల్లో, 10 శాతం ఉపాధ్యాయులకు కూడా స్థానచలనం జరిగే అవకాశం లేదని వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారించి రాష్ట్రంలో ఉపాధ్యాయులకు బదిలీకి దరఖాస్తు చేసుకునే అవకాశం దక్కేలా జీరో సర్వీసును అనుమతించాలని డిమాండ్ చేశారు.

హోమీయో వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-గూడూరు

హోమియోపతి ఆయుష్ వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రజిత అన్నారు. సోమవారం మండలంలోని బ్రాహ్మణపల్లిలో ఉచితవైద్య శిబిరం నిర్వహించి 120 మందికి వైద్య పరీక్షలుచేసి ఉచితంగా హోమియో మందులు అందజేశారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ యాకయ్య, పంచాయతీ కార్యదర్శి రమేష్, వైద్య సిబ్బంది సంజీవరావు, ఇందుమతి, పద్మ, మనోహర్, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

వేయింగ్ మిషన్స్ వితరణ

నవతెలంగాణ-మహబూబాబాద్

గర్భిణీలు బాలింతలు పిల్లలు శ్రేయస్సు కొరకు వారి ఆరోగ్య శారీరక అభివృద్ధి సంపూర్ణ పౌష్టిక ఆహారం అంది బిడ్డ ఆరోగ్యకరమైనటువంటి పరిస్థితులలో ఎదుగుదలకు సహకరించి ప్రతీ నెల బరువు లు చూసేందుకుగాను అంగన్వాడి కేంద్రాలకు వేయింగ్ మిషన్స్ 24వ వార్డు కౌన్సిలర్ మారినేని వెంకన్న ఉచితంగా అందించారు. సోమవారం స్థానిక ఇందిరానగర్ హైస్కూల్లో తహసిల్దార్ నాగ భవాని, సిడిపిఓ డేబోరా పర్యవేక్షణలో ఇందిరానగర్ లెనిన్ నగర్ అంగన్వాడి కేంద్రాలకు వేయింగ్ మిషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మారినేని కిరణ్, పిట్టల గోపాల్ అంగన్వాడి సూపర్వైజర్ ఉష, అంగన్వాడీ కార్యకర్త బిందు తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్‌గా ప్రణయ్‌కుమార్

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ యువ నాయకుడు తుల ప్రణయ్ కుమారును తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమించినట్లు పిసిసి ఏసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రీతం నాగారిగారి తెలిపారు. హైదరాబాదులోని గాంధీ భవన్‌లో ఆయనకు సోమవారం నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కొంతకాలంగా పనిచేస్తున్నందున ఈ పదవిని కట్టబెట్టినట్లు తెలిపారు. నూతన జాయింట్ కన్వీనర్ ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. నా నియామకానికి సహకరించిన టీపీపీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, మాజీ కేంద్ర మంత్రివర్యులు బలరాం నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జెన్నరెడ్డి భరత్ చంద్రరెడ్డి,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి నూనవత్ రాధ,ఎస్సీ సెల్ ఉమ్మడి వరంగల్ అధ్యక్షులు దబ్బెటి రమేష్, మహబూబాబాద్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రజనీకాంత్, నెల్లికుదురు మాజీ జెడ్పీటీసీ హెచ్చు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యావ్యతిరేక విధానాలపై ఉద్యమించండి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై ఆనాటి స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి బి.విజయ సారథి రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు స్టాలిన్ సోమవారం పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు సందీప్, రాకేష్, సాయి, శివ, రాజు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
9 జయశంకర్-భూపాలపల్లి, ములుగు
మంగళవారం 31 జనవరి 2023





యువభారత్ యూత్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ -మహాముత్తారం

మహ ముత్తారం మండలంలోని యమన్ పల్లి గ్రామని కి చెందిన అట్టెం దేవేందర్ గతవారం క్రింద మతి చెందారు. సోమవారం వారి కుటుంబానికి యువ భారత్ యూత్ తరపున అదే గ్రామానికి చెందిన యువత రూ,9000 ఆర్థిక సహా యాన్ని అందించారు. ఈ కార్యక్రమం లో యూత్ ఆర్గనైజర్ హాట?ర్ దేవ్ సింగ్ నాయక్, అధ్యక్షులు నితీష్, రాజబాబు, సంపత్, శ్రీకాంత్, రాజు, కిరణ్, రమేష్, రాకేష్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా కాంగ్రెస్

నవతెలంగాణ-మంగపేట :

కార్యకర్తల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మండల పార్టీ ప్రధానకార్యదర్శ కొంకతి సాంబశివరావు అన్నారు. మండలంలోని రమణక్కపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మతి చెందిన మంగ చిన్నకన్నయ్య దశదిన కర్మకు హాజరై ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల నగదును అందజేశారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇందారపు లక్ష్మణరావు, కోడం బాలకష్ణ, గుమ్మల మల్లికార్జునరావు, పయ్యావుల బాబురావు, పత్రి రాజు, శెట్టిపల్లి సోమరాజు, శెట్టిపల్లి కష్ణ, ఓదెల సుధీర్ కుమార్, గంగెర్ల శ్రీనివాస్, కర్రీ వేణుగోపాల్ పాల్గొన్నారు.



రైతుల నుండి దరఖాస్తుల స్వీకరణ

డిప్యూటీ తాహసిల్దార్ జె మమత

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చల్వాయి గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు ద్వారా గ్రామానికి సంబంధించిన రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రైతుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు డిప్యూటీ తహసిల్దార్ జె. మమత తెలిపారు. సోమవారం చల్వాయి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచి సమ్మయ్య ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేశారు. మమత హాజరై మాట్లాడుతూ ధరణిలో రూపొందించిన నిబంధనల మేరకు రైతాంగ భూసమస్యలపై దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా సమస్యలంటే అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు చాపల ఉమాదేవి గుండెబోయిన నాగలక్ష్మి ఆర్ ఐ సుధాకర్ వీఆర్ఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తాడిచెర్ల ఓసీపీలో ఏఎమ్మార్ ఎండీ దంపతుల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని కాపురం ఓసిపి బ్లాక్-1 క్యాంపు కార్యాలయంలో నూతనంగా నిర్మించిన దుర్గామాత, షిరిడి సాయిబాబా, శివాలయం, గణపతి ఆలయాల్లో ఏఎమ్మార్ కంపెనీ సిఎండి మహేశ్వర్ రెడ్డి దంపతులు వేద పండింతుల సమక్షంలో హెూమాలు,ప్రత్యేక పూజలు మూడు రోజులుగా నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 1న దుర దుర్గామాత ఆలయంలో దుర్గాదేవి, శివాలయంలో గణపతి, కుమార స్వామి, షిర్డీ ఆలయంలో సాయిబాబా విగ్రహాలను ప్రతిష్టాపన చేయునట్లు ఏఎమ్మార్ అధికారులు చెప్పారు. ఏఎమ్మార్ హెడ్ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ జనరల్ మేనేజర్ చెంద్రమొగిలి, మైన్ మేనేజర్ సత్యనారాయణ మూర్తి, సిపిఆర్ఓ మల్లేష్ పాల్గొన్నారు.



కోటగుళ్లు శిల్ప సంపద భావితరాలకు అందించాలి : అరుణా బహుగుణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయులు నిర్మించిన కోటగుళ్ల శిల్ప సంపదను భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి మహిళ ఐపీఎస్ అరుణా బహుగుణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లను తన చిన్ననాటి మిత్రులతో కలిసి సందర్శించారు. ఆలయానికి వచ్చిన వారికి ఆలయ అర్చకులు నరేష్ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ వివరాలను పరిరక్షణ కమిటీ సభ్యులను అడిగి తెలుసుకుని కాకతీయులు నిర్మించిన కోట గుళ్లను భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు తన చిన్ననాటి మిత్రులు పాల్గొన్నారు.

టిఈఏ టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ టేబుల్ క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య సోమవారం మధ్యాహ్నం ఒంటిగంటకు భోజన విరామ సమయంలో జిల్లా కలెక్టర్ కష్ణ ఆదిత్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్(టిఈఏ) మలుగు జిల్లా అధ్యక్షుడు గుల్లగట్టు సంజీవ, ప్రధాన కార్యదర్శి డి ప్రశాంత రావు, గౌరవ అధ్యక్షులు మడుగురి నాగేశ్వరరావు, జిల్లా కోశాధికారి కలాలిమొగిలి, జిల్లా ఉమెన్ కమిటీ చైర్ పర్సన్ పి.సరిత, ఎం రేణుక, డి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నివారణ పట్ల అవగాహన సదస్సు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలకేంద్రంలోని జడ్పిహెచ్ ఎస్ పాఠశాల ఆవరణలో ప్రాథమిక వైద్యాధికారిని నాగరాణి ఆధ్వర్యంలో సోమవారం గ్రామస్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. కుష్టు వ్యాధికి ఉచిత చికిత్స ఇవ్వడం జరుగుతుందని, మొద్దు బారి స్పర్శ లేని మచ్చలు ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చూపించుకోవాలని సూచించారు. వచ్చే నెల 13 వరకు కుష్టు వ్యాధితో పోరాడుదాం, కుష్టు నిర్మూలన కోసం అందరం కషి చేద్దామని నినాదంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, వైద్య సిబ్బందితో స్పర్శ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్య, సిహెచ్ఓ వెంకటస్వామి, హెల్త్ అసిస్టెంట్ భిక్షపతి, ఏఎన్ఎం శ్రీలత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యక్తి మృతి.... స్థానికుల అనుమానం !

నవతెలంగాణ-వాజేడు

వ్యక్తి మృతిచెంది ఉండగా రోడ్డు ప్రమాదమా.. మరేదైనానా అని స్థానికులు అనుమానం వ్యక్తం చేసిన సంఘటన వాజేడు మండలంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ములుగు జిల్లా పస్రా గ్రామానికి చెందిన ముసకి సుభాష్ వాజేడు మండలం చంద్రుపట్ల గ్రామానికి వచ్చి తిరుగు ప్రయాణంలో చెరుకూరు-టేకులగూడెం జాతీయ రహదారి-163పై వెళ్తూ డివైడవర్ వద్ద మృతి చెంది ఉన్నాడు. పోలీసులు అతివేగంగా వెళ్తూ అదుపుతప్పి డివైడర్‌కి ఢీకొన్నాడని చెబుతుండగా ప్రమాద స్థలిలో మృతదేహం పడివున్న తీరు అక్కడి పరిస్థితులు పూర్తిగా ప్రమాదానికి భిన్నంగా వున్నాయని చుట్టు పక్కల గ్రామాల ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ప్రమాద మృతిపై సమగ్ర దర్యాప్తు చేసి నిజనిజాలు తేల్చాలని ప్రజలు కోరుతున్నారు.

తక్షణం స్పందించి అవసరమైన సహాయం అందించాలి

జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు



అట్రాసిటి బాధిత మహిళలకు,పిల్లలకు తక్షణమే స్పందించి అవసరమైన సహాయం అందించాలని అట్రాసిటీ చైర్మన్,జిల్లా కలెక్టర్ కష్ణ ఆదిత్య తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ఆడిటోరియంలో జిల్లాస్థాయి అట్రాసిటీ కమిటీ సమావేశం మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కమిటీ చైర్మన్గా జిల్లా కలెక్టర్ కష్ణ ఆదిత్య హాజరై అట్రాసిటీ కమిటీ అవసరాన్ని బట్టి ప్రతి నెల సమావేశం కావాలని, బాధిత మహిళలు పిల్లలకు తక్షణ సహాయ సహకారాలు అందించుటకు కషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ శాఖ, మహిళ అభివద్ధి శిశు సంక్షేమ శాఖ మరియు ఇతర శాఖలు సమన్వయంతో పనిచేసి మహిళలు బాలికలకు అందుబాటులో ఉండాలన్నారు. బాధితులకు సహాయ పునరావాస నష్టపరిహారం అందించడంలో భాగంగా బాధితులు కోర్టు తదితర పునరావాస ఖర్చుల కొరకు ఉపయోగపడేలా బాధితులను సరైన పద్ధతిలో కౌన్సిలింగ్ చేసి ఆదుకోవాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో నమోదైన అట్రాసిటీ కేసులలో అర్హులైన 74 మంది మహిళలు బాలలకు 28,45, 000 వేల రూపాయలను సహాయ పనులవాస నష్టపరిహారంగా అందించారు. ప్రస్తుతం ప్రస్తుతం ఈ సమావేశంలో 27 మందికి గాను 75వేల రూపాయలను సహాయ పనుల వాసన నష్టపరిహారంగా పోస్ట్ చేశామన్నారు. బాధిత మహిళలు బాలలకు విద్య వృత్తి కోర్సులలో ఉత్తీర్ణులయ్యేలా శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ అధికారి ఈ కమిటీలో ప్రపోజ్ చేసిన 74 కేసుల గురించి కమిటీ సభ్యులతో చర్చించి ఆమోదం తెలిపిన తరువాత నష్టపరిహారాన్ని ఆమోదించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గౌస్ ఆలం , అడిషనల్ కలెక్టర్ వైవి గణేష్, డిఆర్ఓ రమాదేవి, జిల్లా సంక్షేమ అధికారి ఈపి ప్రేమలత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, బీసీ వెల్ఫేర్ డెవలప్మెంట్ అధికారి, సోషల్ వెల్ఫేర్ డెవలప్మెంట్ అధికారి, మాతా పితా వెల్ఫేర్ సొసైటీ ఎన్జీవో సభ్యులు సందబాబు హాజరై అట్రాసిటీ బాధిత మహిళలు బాలలకు సహాయ పునరావాస నష్టపరిహారాన్ని రూపాయలు 11,75,000 ఆమోదించారు.

నూతన ఎస్పీ గౌస్ అలంను కలిసిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు

నవతెలంగాణ - ములుగు



జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన గౌస్ ఆలంను బీఆర్ఎస్ జిల్లా నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువ తో సత్కరించారు. జిల్లా ఓఎస్డి విధులు నిర్వహిస్తు పదోన్నతి పొంది జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు జిల్లాలోనీ ఏటూరు నాగారం ఏఎస్పీగా, జిల్లా ఓఎస్డి గా విధులు నిర్వహించి మేడారం జాతర సమయంలో,కరోనా లోక్ డౌన్ రోజుల్లో కూడా ఎంతో సమర్థవంతంగా పని చేసి తనదైన శైలిలో ముద్ర వేసి ఎన్నో మార్పులు శ్రీకారం చుట్టారాని అన్నారు. అనేక రకాలుగా ములుగు జిల్లాలో తనదైన ముద్ర వేసుకొని ఈరోజు ములుగు జిల్లాకీ ఎస్పి గా రావడం ఎంతో శుభ పరిమాణామని కొనియాడారు. కార్యక్రమంలో గోవిందరావు పేట ఎంపిపి సుడి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, మేడారం జాతర బోర్డు డైరెక్టర్ సాని కొమ్ము అదిరెడ్డి, అదికార ప్రతినిధి ముడుతన పెల్లి మోహన్, మండల బిసి సెల్ అధ్యక్షులు రాజా హుస్సేన్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు వాంకుడోత్ రాందాస్, సీనియర్ నాయకులు చింతల పూడి నరేందర్ రెడ్డి,దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి (చిన్న), తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమం

నవతెలంగాణ-గోవిందరావుపేట





మండలంలోని చల్వాయి గ్రామపంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం తహసిల్దార్ అల్లం రాజకుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కంటి వెలుగు వైద్య బృందం సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. కంటి వెలుగు పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని, సమన్వయంతో పనిచేసి జయప్రదం చేయాలని అన్నారు. ప్రస్తుతం గ్రామంలో వ్యవసాయ పనులు ముమ్మరంగా కొనసాగు తున్నందున ఉదయం వేళ గానీ సాయంత్రం వేళ గాని రైతులు వ్యవసాయ కూలీలు కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. సర్పంచ్ వీసం సమ్మయ్య రెవెన్యూ ఆర్ ఐ రాజేందర్ నామ్ పూర్ణ చందర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ శ్రీపతి బాబు ఆధ్వర్యంలో....

మహాదేవపూర్ : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరంలో యూనియన్ బ్యాంక్ మేనేజం, సిబ్బంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. యూని యన్ బ్యాంక్ మేనేజర్ సిహెచ్ పరమేశ్వర్ మాట్లాడారు. ముందు చూపుతో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. సర్పంచ్ శ్రీపతిబాపు,గ్రామ కార్యదర్శి రజినీకాంత్ రెడ్డి, వెలుగు ఏపీఎం కుమారస్వామి, ప్రభుత్వ వైద్యులురాజు అసిస్టెంట్ రాజా రమణయ్య,బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు. మహాదేవపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం కంటి వెలుగు శిబిరంలో ఓపి 140 , దగ్గరి చూపు అద్దాలు ఇచ్చినవి 57 , రెండు చూపుల అద్దాలు ఆర్డర్ చేసినవి 24,. సర్జరీ కొరకు రెఫర్ చేసినవి 11 ఎఅని డాక్టర్ రాజు ,హెచ్ ఈ ఓ స్వామి తెలిపారు. హెల్త్ అసిస్టంట్ అడప రాజరమణ య్య, తిరుపతి, ఆ ప్తలమిస్ట్ రవళి , హేమలత, వెంకటమ్మ, ఆశ వర్కర్స్ మాధవి, ప్రేమలత, మల్లేశ్వరి, రుద్ర పాల్గొన్నారు.

24 గంటల కరెంట్ ఏదీ ? : కిసాన్ కాంగ్రెస్

నవతెలంగాణ-మంగపేట :



నీళ్లు నిధులు నియామకాల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం నేడు రైతులకు కనీసం 6 గంటల నాణ్యమైన కరెంటు కూడా ఇవ్వడంలేదని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపెల్లి రాజేందర్ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చౌళం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి 8 ఏండ్లు గడుస్తున్నా రైతులకు ఇస్తానన్న పంట రుణాల మాఫీ నేటికీ చేయకపోవడం సిగ్గు చేటన్నారు. రైతులకు క్వింటాల్ కు 25 వందల గిట్టుబాటు ధర ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తున్నదన్నారు. రైతు ప్రభుత్వమని మీటింగుల్లో చెప్పుకుటున్న బీఆర్ఎస్ నాయకులు రైతుల పేరుతో రైతుబంధు పెట్టి వందల ఎకరాల భూములున్న తన సామాజిక వర్గం, తన పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రులుకు కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని దోచిపెడ్తున్నతన్నాడని ఆరోపించారు. ధరణి పేరుతో ప్రభుత్వ భూములను తన పార్టీ నాయకులు వందల ఎకరాలు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలు కాంగ్రెస్ పక్షాన నిలిచి బీఆర్ఎస్ దోపిడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, మండల పార్టీ అధ్యక్షుడు జయరాం రెడ్డి, జంపాల ప్రభాకర్, ఆగు రమేష్, పెద్ది నరసింహారావు, కోడెల నరేష్, తూడి భగవాన్ రెడ్డి, కొంకతి సాంబశివరావు, అయ్యోరి యానయ్య, మైప లలాయ్య, కాటబోయిన నరసింహారావు, రామకష్టారెడ్డి, రామయ్య, ముత్తినేని ఆదినారాయణ, పల్లికొండ యాదగిరి, మురుకుట్ల నరేందర్, టీవి.హిదాయతుల్లా, కోడం బాలకష్ణ, కర్రీ నాగేంద్రబాబు, సీనియర్ నాయకులుపాల్గొన్నారు.



వెల్లు విరిసిన సేవాభావం

వితంతువులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ సహకారం

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో కౌశెట్టివాయి, లింగాల, కొత్తూరు, కాటాపుర్, నాంపల్లి గ్రామలలో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ ఖమ్మం వారి అధ్వర్యంలో 36 మంది వితంతువలకు బియ్యం , చీరలను సర్పంచ్ పుల్లురి గౌరమ్మ చేతుల మీదుగా సోమవారం పంపిణి చేశారు. ఈ స%శీ%దర్భంగా కాటాపూర్ సర్పంచ్ పుల్లూరి గౌరమ్మ మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాలలో నిరుపేద వింతంతువులకు గుర్తించి, ఇంత మంచి సాయం చేసిన గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థను అభినందించారు. ఏజెన్సీలో వారి సేవలు మరువలేని అని కొనియాడారు. సమస్త నాయకులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గౌరమ్మ, ఏరియా లీడర్ కంతి ముత్తయ్య, ముర్రం రాజేష్ , కంతి యేసు బాబు, పున్నం ఆంజనేయులు , జకర్య సత్యనండం, తిమోతి విష్ణు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



వనదేవతలను దర్శించుకున్న ప్రముఖులు

నవతెలంగాణ -తాడ్వాయి

మేడారంలోని సమ్మక్క- సారలమ్మ వనదేవతలను సోమవారం చతిస్గడ్ మాజీ మంత్రి మహేష్ గడ్గ్, వెస్ట్ బెంగాల్, మైన్స్ జీఎం ఈసీఎల్ భాస్కర్ కలవాలా లు సకుటుంబ సపరివారంతో వనదేవతలను దర్శించుకున్నారు. పూజార్లు ఎండోమెంట్ అధికారులు డోలు వాయిద్యాలతో ఆదివాసి సాంప్రదాయాల ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు గోవిందరాజు వనదేవతలకు ఇష్టమైన పసువు, కుంకుమ, చీరే, సారే సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. అనంతరం పూజార్లు ఎండోమెంట్ అధికారులు శాలువాలు కప్పి అమ్మవారి ప్రసాదం ప్రసాదించి, ఘనంగా సన్మానించారు. వారి వెంట, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - కాటారం

కాటారం మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన గౌరోజ్ శంకరయ్య కుటుంబాన్ని బీఆర్ఎస్ జిల్లా నాయకులు జక్కు రాకేష్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జక్కు రాకేష్ వెంట మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు రామీళ్ల కిరణ్, సోషల్ మీడియా ఇంఛార్జి వంగల రాజేంద్ర చారి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండగొర్ల వెంకట స్వామి, సీనియర్ నాయకులు మందల లక్ష్మారెడ్డి, చీమల వంశీ, చకినాల రాజయ్య, నాయకులు దుర్కి కుమార్ తిరుపతి, మానెం రాజ బాపు కొర్రాల శ్రీనివాస్ మరియు తదితురులు పాల్గొన్నారు.

భూముల వివరాలు తెలపాలి

నవతెలంగాణ - మహాదేవపూర్

మండలంలోని చంద్రుపల్లి గ్రామ పంచాయతీ (ఎస్సీ కమ్యూనిటీ) రైతులు ప్రధాన మంత్రి అనుచూచిత్ అభ్యుదయ్ యోజన పథకంలో ఎంపిక కాబడిన విషయం విధితమే. కాగా గ్రామ పంచాయతీ లో బోరుబావులకు ఆర్జీ పెట్టుకొన్న రైతులు నేడు ఉదయం 10 గంటలకు కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు మోకా పరిశీలనకు వస్తున్నారని భూముల వివరాలు తెలపాలని సర్పంచ్ సురేందర్ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - ములుగు

మతుడి కుటుంబాన్ని ములుగు,భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సోమవారం పరామర్శించారు. ములుగు మండలం రాయినిగూడెం గ్రామానికి చెందిన యాట కుమారస్వామి ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న తస్లీమా సోమవారం వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్ర పటానికి పూలతో నివాళులర్పించారు. ఆయన మరణం బాధాకరమని, మతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను తస్లీమా ఓదార్చారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందించి సహదయాన్ని చాటుకున్నారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు,ప్రజా సంఘాల నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.

దొరల పాలన కోసం సీఎం తాపత్రయం : బీజేపీ

నవతెలంగాణ - ములుగు

దేశ ప్రజల సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోడీ పని చేస్తున్నారని, నిజాం వారసత్వం దొరల పాలన కోసం సీఎం కేసీఆర్ తాపత్రయపడుతున్నారని బిజెపి రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పాలంపేట గ్రామంలో ఉన్న రామప్ప దేవాలయం సమీపంలోని హెలీ ప్యాడ్ వద్ద భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకుడు,మాజీ శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరై మాట్లాడారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను పక్కదారి పట్టించి అభివద్ధికి అడ్డుపడుతున్నారని,కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. పార్టీ జిల్లా ఇంచార్జ్ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీరా కష్ణవేణి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, గాజుల కష్ణ, నియోజకవర్గ నాయకులు తాటి కష్ణ, భూక్య రాజునాయక్,జిల్లా పదాధికారులు అడప బిక్షపతి, విజయ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

' కుమార్' మృతి తీరని లోటు : ప్రజా సంఘాలు

నవతెలంగాణ - ములుగు



యాట కుమారస్వామి మృతి సమాజానికి తీరని లోటు అని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. సోమవారం రాయినిగూడెం గ్రామంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో యాట కుమారస్వామి సంతాప సభ ప్రజా సంఘాల నాయకులు గుండెబొయిన రవి గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ప్రజా సంఘాల జేఏసీ నాయకులు ముంజల బిక్షపతి గౌడ్, రైతు సంఘం నాయకులు గఫర్ పాషా, సీపీఐ(ఎం) నాయకులు ఎండి అమ్జద్ పాషా హాజరై మాట్లాడుతూ యాట కుమారస్వామి గత 40 సంవత్సరాల నుండి ఆదివాసి హక్కుల కోసం అన్ని వర్గాల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు నడిపారని ఎన్నో జైలు జీవితం అనుభవించారని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం అందరం కషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బొమ్మెడ సాంబయ్య, లక్నవరం సొసైటీ అధ్యక్షులు పులిగుజ్జు వెంకన్న, మాజీ ఎంపిటిసి లింగంపల్లి సంపత్ రావు, సత్యనారాయణ రావు, పెగడపల్లి, కొత్తూరు, సర్పంచ్లు బద్దుల లక్ష్మి, మాలోత్ రవీందర్, పారిజాతం తదితరులు మూడు వందల మంది పాల్గొన్నారు.